14 . 12. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 194 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



హైదరాబాద్ పర్యటకు వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి కండువా కప్పి స్వాగతం పలుకుతున్న రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. చిత్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 13:

## నేడు రెండో విడత పంచాయితీ పోరు



- 3,911 సర్పంచులు, 29,903 వార్డు సభ్యులకు ఎన్నిక
- దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీ
- ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

**హైదరాబాద్,డిసెంబర్13 వెలుతురు:** తెలంగాణలో రెండో దశ పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రిని అధికారులు పరిశీలించుకున్నారు. అలానే ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పట్టణాల్లో ఉంటున్న ప్రజలు తమ స్వగ్రామాలకు బయలుదేరారు. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ నెలకొంది. ఏకగ్రీవాలు కాకుండా రెండో దశలో 3,911 పంచాయతీలకు సర్పంచులు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది. తెలంగాణ రాష్ట్రంలో రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగియడంతో, అధికారులు పోలింగ్‌కు సన్నద్ధమయ్యారు. మొత్తం 4,332 గ్రామ పంచాయతీలు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు రెండో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ విడతలో ఇప్పటికే 415 సర్పంచ్ స్థానాలు, 8,304 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,911 సర్పంచ్ స్థానాలకు 14న ఆదివారం పోలింగ్ జరగనుంది. ఈ స్థానాలకు దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి

## రబీకి సరిపడా యూరియా సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు

యూరియా నిల్వలను త్వరితగతిన తరలించేందుకు కేంద్ర రైల్వే, పోర్టుల మంత్రులకు లేఖలు రాసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

పోర్టుల వద్ద యూరియా హ్యాండ్లింగ్‌కు అత్యవసర ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి.



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 13:** రబీ సాగు సీజన్‌లో తెలంగాణ రాష్ట్రంలో జనవరి మరియు ఫిబ్రవరి నెలల్లో యూరియా వినియోగం అత్యధికంగా ఉండే అవకాశం ఉన్నందున, ఆ సమయంలో రైతులకు సరిపడా ఎరువుల సరఫరా చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ అవసరాన్ని ద ృష్టిలో ఉంచుకుని, డిమాండ్‌ను తట్టుకునేలా బఫర్ నిల్వలను అందుబాటులో ఉంచడానికి, కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ఎరువులలో అక్టోబర్ నుండి డిసెంబర్ నెల వరకు నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల

## ఉప్పల్‌లో ఆద్యంతం ఆనంద క్షణాలు

మెస్సీతో కలసి ఫుట్ బాల్ ఆడిన రేవంత్

అపర్ణ మెస్సీపై సింగరేణి టీమ్ విజయం

మనవడిని మెస్సీకి పరిచయం చేసిన సిఎం రేవంత్

మెస్సీని కలుసుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్



**హైదరాబాద్,డిసెంబర్13 వెలుతురు:** ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచులో అపర్ణ మెస్సీ టీమ్‌పై సీఎం రేవంత్ నేతృత్వంలోని సింగరేణి టీమ్ విజయం సాధించింది. మెస్సీ అపర్ణ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ విన్నర్, రన్నరప్ జట్లకు కప్‌లు అందించారు. కాగా, గోట్ ఇండియా టూర్ 2025లో భాగంగా శనివారం మెస్సీ హైదరాబాద్‌కు వచ్చారు. కోల్‌కతా నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న మెస్సీ భారీ బందోబస్తు నడుమ విమానాశ్రయం నుంచి నేరుగా ఫలక్ నుమా ప్యాలెస్‌కు వెళ్లారు. ఫలక్ నుమా ప్యాలెస్?లో మెస్సీకి సీఎం రేవంత్ రెడ్డి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. ఆ తర్వాత ఫలక్ నుమా ప్యాలెస్‌లో నిర్వహించిన ప్రత్యేక మీట్-అండ్-గ్రీట్ కార్యక్రమంలో మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. మెస్సీ మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా మీట్ అండ్ గ్రీట్‌లో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మెస్సీని కలిశారు. ఈ కార్యక్రమం తర్వాత మెస్సీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి నేరుగా ఉప్పల్ స్టేడియానికి వెళ్లారు. మెస్సీ అపర్ణ, రేవంత్ సింగరేణి జట్ల మధ్య జరిగిన ఫ్రెండ్లీ మ్యాచును తిలకించారు. మ్యాచ్ 18వ నిమిషంలో గ్రౌండ్‌లోకి దిగిన సీఎం రేవంత్ రెడ్డి వచ్చి రాగానే గోల్ కొట్టి అలరించారు. మ్యాచ్ అనంతరం నిర్వహించిన పెనాల్టీ షూటౌట్‌లో కూడా గోల్ కొట్టారు. పెనాల్టీ షూటౌట్‌లో మెస్సీ కూడా రెండు గోల్స్ కొట్టి అలరించారు. మ్యాచ్ ముగిశాక గ్రౌండ్ లోకి దిగిన మెస్సీ సీఎం రేవంత్ తో పాటు ఆటగాళ్లతో సరదాగా కాసేపు ఆట ఆడారు. సీఎం రేవంత్ తన మనువడిని గ్రౌండ్‌లోకి తీసుకొచ్చి మెస్సీకి పరిచయం చేశారు. రేవంత్




## తిరువనంతపురంలో కాషాయ జెండా

- కార్పోరేషన్ ఎన్నికల్లో లెఫ్ట్ పాలనకు చరమగీతం
- 101 స్థానాలకు 50 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఏ
- కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపు అన్న ప్రధాని
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతామని ప్రకటన
- పనిచేసిన కార్యకర్తలను అభినందించిన మోడీ



**తిరువనంతపురం, డిసెంబర్13 వెలుతురు:** తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. ఈ గెలుపుతో 45 ఏళ్లుగా ఆ స్థానంలో అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ముగింపు పలికింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డుల్లో భాజపా 50, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు. ఇది ఓ రకంగా చరిత్ర సృష్టించిన విజయంగా భావించాలి. 2020లో జరిగిన ఇదే ఎన్నికల్లో.. ఎల్‌డీఎఫ్ 52 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే33 స్థానాల్లో, యూడీఎఫ్ 10 చోట్ల గెలుపొందాయి. అయితే.. 2026లో కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తాజాగా జరిగిన



## మ్యాచ్ అడకుండానే వెనుదిరిగిన మెస్సీ

- కోల్‌కతాలో అభిమానుల ఆగ్రహం
- కుర్చీలు విరగ్గొట్టి హంగామా
- క్షమాపణలు చెప్పిన సిఎం మమతా బెనర్జీ

## హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

- కలుషితాహారం కేసులు కనిపించడం లేదా,
- మెస్సీతో ఫుట్‌బాల్ మీదున్న ధ్యాస పిల్లల మీద ఉండదా?,
- సిఎం రేవంత్‌పై హరీష్ రావు ఆగ్రహం

**హైదరాబాద్,డిసెంబరు13 వెలుతురు:** రేవంత్ రెడ్డి పిల్లల పాలిట 'పాయిజన్ 2047'గా మారాడని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. పేద పిల్లల మీద ముఖ్యమంత్రి పగబట్టాడు. రెండేండ్లలో 116 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నాడని చెప్పారు. ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నా రేవంత్ రెడ్డికి కనీసం చీమకుట్టినట్లయినా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రెండేండ్ల పాలనలో స్కూలు విద్యార్థులకు కనీసం పట్టెడన్నం పెట్టలేక పోతున్నావని మండిపడ్డారు. విద్యాశాఖమంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ అట్టర్ ఫ్లాప్ అయ్యాడని దుయ్యబట్టారు. ఫుడ్ పాయిజన్ బారిన పడి హైదరాబాద్ కింగ్ కోఠి దవాఖానలో చికిత్స



పొందుతున్న బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్ కలిసి హరీశ్ రావు

## ఈవెంట్ మేనేజేర్‌లా రేవంత్ వ్యవహారం

- సమస్యలు పక్కన పెట్టి మెస్సీతో ఆటలా?
- కవిత ఆరోపణలపై విచారణ జరిపించాలి
- బండి పిఆర్‌వో పోస్టుపై ఈటెల ఆగ్రహం



## అంధ క్రికెటర్ దీపిక వినతి

స్వగ్రామానికి రోడ్డు మంజూరు

వెంటనే ఆదేశాలు ఇచ్చిన డిప్యూటీ సిఎం



**అమరావతి,డిసెంబర్13 వెలుతురు:** అంధ క్రికెటర్ దీపిక కోరిందే తడవు ఆ గ్రామానికి రోడ్డు

## హిట్ అండ్ రన్ కేసులో బెయిల్ నిరాకరణ

- ఇలాంటి వారికి గుణపాఠం నేర్పాల్సిందే
- ముంబై కేసులో సుప్రీం తీవ్ర వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,డిసెంబరు13 వెలుతురు :** ముంబయిలో గతేడాది చోటుచేసుకున్న హిట్-అండ్-రన్ కేసు లో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరుతూ.. నిందితుడు మిహిర్ షా వేసిన

## సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

వెల్లడించిన దక్షిణమధ్య రైల్వే

**హైదరాబాద్,డిసెంబర్13 వెలుతురు:** సంక్రాంతి పండగ సందర్భంగా ప్రయాణికుల డిమాండ్ మేరకు పలు ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 4, 11, 18 తేదీల్లో సికింద్రాబాద్-అనకాపల్లె(07041), జనవరి 5, 12, 19



# అంధ క్రికెటర్ దీపిక వినతి

మంజూరయ్యింది. డిప్యూటి సిఎంను అడిగిందే తడవుగా ఆమన వెంటనే రోడ్డును మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టును డిసెంబర్ 12వ తేదీ ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా అమరాపురం మండలంలోని మారుమూల గ్రామం తంబాళహట్టికి చెందిన జట్టు కెప్టెన్ దీపిక తన గ్రామం రోడ్ల పరిస్థితి వివరించి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పవన్ కళ్యాణ్‌కు తెలిపారు. గ్రామానికి రోడ్డు వేయాలని వినతి చేశారు. అయితే, తాను వెంటనే చర్యలు తీసుకుంటానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. దీపిక విజ్ఞప్తిని స్వీకరించిన పవన్ కళ్యాణ్ ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. గ్రామానికి నాణ్యమైన రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయం విజ్ఞప్తి చేయగా.. ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇచ్చేలా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవడంతో దీపికతో పాటు ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో డిసెంబర్ 12వ తేదిన క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించారు. ఒక్కో క్రికెటర్‌కు రూ. 5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. అంతేకాకుండా, ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను కూడా అందించి వారిని ప్రత్యేకంగా సత్కరించారు.

## సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

తేదీల్లోఅనకాప్లలె- సికింద్రాబాద్ (07042) రైలును నడుపనున్నారు. జనవరి 9,16,23 తేదీల్లో (శుక్ర) హైదరాబాద్–గోరక్‌పూర్ (07075), జనవరి 11, 18, 25 తేదీల్లో (ఆది) గోరక్‌పూర్–హైదరాబాద్ (07076) మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈనెల 21న మచిలీపట్నం- అజ్మీర్ (07274), 28న అజ్మీర్–మచిలీపట్నం(07275) మధ్య ప్రత్యేక రైలును నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం జనవరి నెలలో నాలుగు ప్రత్యేకరైళ్లను నడపనున్నట్లు దక్షిణమధ్యరైల్వే ప్రకటించింది. చర్లపల్లి–కొల్లాం మార్గంలో నడిచే 07135/07136 ప్రత్యేకరైళ్లకు కాచిగూడ, కర్నూలు, డోన్, గుత్తి, కడప, తిరుపతి, కాట్పాడి, ఈరోడ్, త్రిచూర్, ఎర్నాకుళం స్టేషన్లలో హాల్ట్ సౌకర్యం కల్పించారు. 07135 ప్రత్యేకరైలు జనవరి 14, 21తేదీల్లో చర్లపల్లి నుంచి కొల్లాంకు బయల్దేరనుండగా, తిరుగు ప్రయాణంలో 07136 ప్రత్యేకరైలు కొల్లాం నుంచి చర్లపల్లికి బయల్దేరనుందని రైల్వే అధికారులు వెల్లడించారు.

## మ్యాచ్ అడకుండానే వెనుదిరిగిన మెస్సీ

**కోల్‌కతా,డిసెంబర్13 వెలుతురు:**

ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి భారత పర్యటన మొదలయ్యింది. మూడు రోజుల పాటు ఆయన ఇండియాలో పర్యటించనున్నారు. శనివారం కోల్‌కతాతో పాటు హైదరాబాద్‌లో ఆయన పర్యటించారు. ఈ ఉదయం కోల్‌కతాలో ఏర్పాటు చేసిన తన విగ్రహాన్ని వర్చువల్‌గా ఆవిష్కరించారు. అనంతరం సాల్ట్ లేక్ స్టేడియానికి ఆయన వెళ్లారు. కేవలం 10 నిమిషాలు మాత్రమే ఆయన అక్కడ ఉన్నారు. ఆ వెంటనే అక్కడినుంచి వెళ్లిపోయారు. ఆయనను చూడ్డానికి వచ్చిన ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. మ్యాచ్ ఆడతానని చెప్పి ఆడకుండా వెళ్లిపోయాడని ఫ్యాన్స్ తీవ్ర స్థాయిలో రెచ్చిపోయారు. ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్టేడియంలో కుర్చీలు విరగ్గగొట్టారు. విరగ్గొట్టిన కుర్చీలను సాల్ట్ లేక్ స్టేడియంలోని ట్రాక్‌పై పడేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక, ఈ సంఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. మెస్సికి క్షమాపణ చెప్పారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'సాల్ట్ లేక్ స్టేడియంలో నిర్వాహణ లోపం గురించి తెలిసి షాక్‌కు గురయ్యాను. బాధ కూడా వేసింది. నేను స్టేడియానికి వస్తూ ఉన్నాను. లియోనల్ మెస్సి, స్పోర్ట్స్ లవర్స్, మెస్సి ఫ్యాన్స్‌కు క్షమాపణ చెబుతున్నాను. సంఘటనపై నేను ఎంక్వైరీ కమిటీ వేస్తున్నాను. కమిటీ ఈ సంఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటాము. మరో సారి స్పోర్ట్స్ లవర్స్‌కు నా హృదయ పూర్వక క్షమాపణలు చేబుతున్నాను' అని ఆమె అన్నారు. కాగా, మరికాసేపట్లో మెస్సి హైదరాబాద్ బయలుదేరుతారు. రాత్రి ఏడు గంటల సమయంలో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో పాల్గొంటారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మెస్సితో ఫుల్‌బాల్ ఆడనున్నారు.

## హిట్ అండ్ రన్ కేసులో బెయిల్ నిరాకరణ

పిటిషన్‌పై దర్యాప్తునకు నిరాకరించింది. ఇలాంటి అబ్బాయిలకు తగిన గుణపాఠం నేర్పించాల్సిందేనని వ్యాఖ్యానించింది. హిట్–అండ్–రన్ కేసులో బైక్‌పై వస్తోన్న వారిని అతివేగంగా తన కారుతో ఢీకొట్టడమే కాకుండా నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. చేసిన నేరానికి గానూ అతడు కొద్ది రోజుల పాటు జైల్లోనే ఉండాలని ఆదేశించింది. గతేడాది ముంబయిలోని వర్లీ ప్రాంతంలో శివసేన నేత రాజేశ్ షా కుమారుడు మిహిర్ షా మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. దీంతో స్కూటీపై ఉన్న దంపతులు ఎగిరిపడ్డారు. వేగంగా వెళ్తున్న కారు మహిళపై నుంచి దూసుకెళ్లడంతో కావేరి నక్వా (45) అక్కడికక్కడే మరణించగా.. ఆమె భర్త గాయపడ్డారు. అయితే, ప్రమాదం తర్వాత మిహిర్ ఘటనకు కొద్ది దూరంలో తన కారును వదిలేసి ఆటోలో అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఈ కేసులో బెయిల్ ఇవ్వాలని మిహిర్ ముంబయి హైకోర్టులో పిటిషన్ వేయగా న్యాయస్థానం నిరాకరించింది. దీంతో అతడు సుప్రీంను ఆశ్రయించాడు.

## ఈవెంట్ మేనేజేర్‌లా రేవంత్ వ్యవహారం

**హనుమకొండ,డిసెంబరు13 వెలుతురు:**



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ప్రజా సమస్యలు పక్కన పెట్టి మెస్సితో ఫుట్‌బాల్ ఆడుతున్నారని మండిపడ్డారు. సింగరేణిలో క్వార్టర్లు బాగు చేయడానికి, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు. కానీ సింగరేణి డబ్బులు రూ.100 కోట్లు పెట్టి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతున్నారు. పేదల ఇళ్లను కూలుస్తున్న హైడ్రా.. పెద్దల కబ్జాను పట్టించుకోవడం లేదు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవు. ఈ ఎన్నికలంటేనే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ 50 శాతం కూడా గెలవలేదు. గెలిచిన వారిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోంది. ప్రజలకు ఆ పార్టీ పట్ల ఎంత విముఖత ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవాలని ఈటల రాజేందర్ అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పీఆర్వో సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుపై ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను బీజేపీ ఎంపీనని... తాను కూడా కొన్ని పోస్టులను చూశానని ప్రస్తావించారు. అవగాహన లేకుండా కొంతమంది తనపై కుట్ర పూరితంగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. అయితే వాటిని తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. అవగాహన ఉన్నవారు అలా పోస్టులు పెడతారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తాను ఏ పార్టీలో ఉండాలో ప్రజలు తేల్చుకుంటారని చెప్పుకొచ్చారు. ఈ అంశాలను బీజేపీ హై కమాండ్ తేలుస్తుందని.. సమయమే ఇది డిసైడ్ చేస్తుందని వ్యాఖ్యానించారు. తనపై ఎవరు ఏమి చేస్తున్నారు.. ఎవరేం చెబుతున్నారో ప్రజలకు అర్థమవుతోందని తెలిపారు. సందర్భం వచ్చినప్పుడు అన్ని విషయాలు చెబుతానని అన్నారు. రెండు, మూడో విడత పంచాయతీ ఎన్నికలు పూర్తి అయ్యాక ఇటీవల జరిగిన పరిణామాలన్నీ తాను చెబుతానని ఈటల రాజేందర్ పేర్కొన్నారు .

# తిరువనంతపురంలో కాషాయ జెండా

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం సాధించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సుమారు నాలుగు దశాబ్దాల అనంతరం.. కమ్యూనిస్టు కంచుకోటలో కాషాయ జెండా ఎగరడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపుగా అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి వల్లే దాదాపు 45 ఏళ్లుగా ఈ స్థానంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌ను ఓడించ గలిగినట్లు పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన భాజపా కార్యకర్తలను అభినందించారు. కేరళ అభివృద్ధి భాజపాతో మాత్రమే సాధ్యమని ప్రజలు నమ్మడం వల్లే తమ పార్టీ విజయం సాధించిందన్నారు. తిరువనంతపురం అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి భాజపా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇది తొలి అడుగు మాత్రమేనని కూడా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి ప్రజలకు ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు అని ఆయన అభిప్రాయపడ్డారు. తిరువనంతపురం ప్రజలకు ధన్యవాదాలు! నగర కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ–ఎన్డీఏకు ఆధిక్యం లభించడం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు. రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షలను మా పార్టీ మాత్రమే తీర్చగలదని ప్రజలు భావిస్తున్నారు. ఈ శక్తిమంతమైన నగరాభివృద్ధికి, ప్రజలకు జీవన సౌలభ్యాన్ని పెంపొందించేందుకు మా పార్టీ కృషి చేస్తుంది. ఈ ఎన్నికల్లో అద్భుత ఫలితాలను సాధించడంలో శ్రమించిన బీజేపీ కార్యకర్తలందరికీ నా కృతజ్ఞతలు. అట్టడుగు స్థాయి నుంచి పనిచేయడంలో కార్యకర్తల దీర్ఘకాల కృషి, పోరాటాలను నేడు మనం గుర్తుచేసుకోవాలి. మన కార్యకర్తలే మనకు బలం' అని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు. 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ చేస్తున్న అక్రమాలను చాలాసార్లు ప్రశ్నించానని..వారి పాలన నుంచి బయటపడాలని ప్రజలు కూడా కోరుకుంటున్నట్లు ఈ ఫలితాలతో తేలిందన్నారు.

# నేడు రెండో విడత పంచాయితీ పోరు

**(మొదటి పేజీ తరువాయి..)**

మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగనుంది. అనంతరం 2 గంటల నుంచి కౌంట్ పక్రియ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా, ఇటీవల ముగిసిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. మొత్తం 3,834 సర్పంచ్, 27,600కు పైగా వార్డులకు జరిగిన తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమైన కౌంటింగ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు అద్భుతమైన సత్తా చాటారు. తొలి విడతలో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు ఏకంగా 2,872 స్థానాల్లో విజయం సాధించారు. పల్లెపోరును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ప్రకటించినా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మద్దతుదారులు కేవలం 1,160 స్థానాల్లో మాత్రమే గెలుపొందారు. బీజేపీ మద్దతుదారులు దారుణంగా కేవలం 195 స్థానాలకే పరిమితమయ్యారు. 460 మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా విజయం సాధించారు. తొలి విడత ఎన్నికల సందర్భంగా, కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి ఇవ్వలేదు. ఇప్పుడు, తొలి విడత ఫలితాల జోరుతో రెండో విడత పోలింగ్‌కు అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు సన్నద్ధమయ్యారు. ఇక మూడో విడత ఎన్నికలకు పోలింగ్ ఈనెల 17న జరుగనుంది. వికారాబాద్ జిల్లాలో రెండో విడత సర్పంచ్ ఎన్నికలు సాఫీగా జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ప్రతీక్? జైన్ సూచించారు. ఈ నెల 14న 7 మండలాల్లో పోలింగ్ ఉందన్నారు. 13 ఉదయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, సాయంత్రం పోలింగ్ మెటీరియల్ ను తీసుకొని బూత్‌లకు వెళ్లిపోయేలా ఆదేశ్వాలు ఇచ్చారు. గుర్తింపు లేని వ్యక్తులను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించవద్దన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

**(మొదటి పేజీ తరువాయి..)**

పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని హాస్పిటల్ పాలవుతున్నారు. మొన్న షామీర్‌పేట బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారు. నిన్న మాదాపూర్‌లోని చందునాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు దవాఖానలో చేరారు. ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గంలో బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకులంలో కలుషిత ఆహారం తిని 90 మంది ఆసుపత్రి పాలయ్యారు. రేవంత్ రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నాడు. ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047గా మారింది. రేవంత్ రెడ్డి పిల్లల పాలిట పాయిజన్ 2047గా మారిండు. నీకు నిజాయితీ ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి మళ్లీ హాస్టల్‌కి వెళ్ళము అని భయపడి చెబుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో మంచి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేది. ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారు, అన్నం ఉడకడం లేదు, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుట్‌బాల్ ఆడడంలో ముఖ్యమంత్రి బిజీగా ఉంటాడు. మెస్సితో ఫుట్‌బాల్ ఆడటానికి మేస్త్రి కోట్లు ఖర్చు చేస్తున్నాడు. ఈరోజు రాష్ట్రంలో దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే రాహుల్ గాంధీ రాడు. 160 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే రాడు. 116 మంది విద్యార్థులు చనిపోతే రాడు. 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీలు పోరాటం చేస్తున్నా రాడు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉన్నా ముఖం చాటేసి, ఈరోజు ఫుట్‌బాల్ మ్యాచ్ చూడటానికి వస్తున్నాడు. రాహుల్ గాంధీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు వచ్చి రేవంత్ రెడ్డి ఆడే ఫుట్‌బాల్ మ్యాచ్ చూసి పరవశిస్తాడంట. కలుషిత ఆహారంతో కడుపునొప్పి భరించలేక ఏడుస్తున్న విద్యార్థుల కన్నీళ్లు చూడు రాహుల్ గాంధీ అని హరీష్ ఎద్దేవా చేశారు. విద్యార్థులకు పాడైన భోజనం పెట్టి వారి ప్రాణాలతో చెలగాటమాడుతారా? అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మండిపడ్డారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆయన స్పందిస్తూ విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో నిర్లక్ష్యం తగదని సూచించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి సకల వసతులు కల్పించిందని గుర్తుచేశారు. 2016లో బాగ్‌లింగంపల్లి మైనార్టీ గురుకులాన్ని ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోలేదని పేర్కొన్నారు. నాడు విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి ఆహారం అందించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను, విద్యార్థులను పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు నిత్యం జరుగుతున్నాయని మండిపడ్డారు.

# ఉప్పల్ స్టేడియంలో అరుదైన ఘట్టం

**- మెస్సీకోసం అభిమానుల రాకతో సందడి**

**- స్టేడియం చేరుకున్న రాహుల్, రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,డిసెంబర్13 వెలుతురు :**

హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ అభిమానులకు మరుపురాని దృశ్యం ఆవిష్కృతమైంది. అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ తొలిసారి నగరానికి రాగా, ఆయన రాకతో ఉప్పల్ స్టేడియం సందడిగా మారింది. మెస్సీతో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా స్టేడియంకు చేరుకోవడంతో ఉప్పల్ ప్రాంతంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. మెస్సీ గౌరవార్థం, క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఉప్పల్ స్టేడియంలో ఒక ప్రత్యేకమైన ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్‌ను ఏర్పాటు చేశారు. ఈ మ్యాచ్‌లో రెండు జట్లు తలపడుతున్నాయి అవే సింగరేణి ఆర్‌ఆర్ టీమ్, అపర్ణ మెస్సీ టీమ్. సింగరేణి ఆర్‌ఆర్ టీమ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తుండగా, అపర్ణ టీమ్‌లో ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ భాగమయ్యారు.

ప్రస్తుతం జరుగుతున్న ఈ మ్యాచ్‌ను తిలకించడానికి అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అయితే, మ్యాచ్‌లోని అత్యంత ఆసక్తికర ఘట్టం ఏమిటంటే ఇప్పటికే గ్రౌండ్ లోకి సీఎం రేవంత్ రెడ్డి రాగ, మెస్సీ మ్యాచ్ చివరి ఐదు నిమిషాల్లో గ్రౌండ్‌లోకి దిగి తన జట్టు తరపున ఆడనున్నారు. ఈ అరుదైన దృశ్యాన్ని చూసేందుకు అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తూ కూర్చున్నారు. రాజకీయ ప్రముఖులు, ప్రపంచ స్థాయి క్రీడాకారుడు ఒకే వేదికపై ఫుట్‌బాల్ ఆడటం నగర చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచిపోనుంది.

## తిరువనంతపురం తీర్పును గౌరవించాల్సిందే

**- విజేత బిజెపిని అభినందించిన ఎంపి శశిథరూర్**

**న్యూఢిల్లీ,డిసెంబర్13 వెలుతురు:**



తిరువనంతపురం స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీని కాంగ్రెస్ పార్టీ తిరువనంతపురం ఎంపీ శశథరూర్ అభినందించారు. ప్రజాతీర్పును తప్పనిసరిగా గౌరవించాల్సిందేనని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన పేర్కొన్నారు. తన సుదీర్ఘ పోస్ట్‌లో కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ను సైతం ఆయన ప్రశంసించారు. కేరళ అభివృద్ధికి యూడీఎఫ్ కట్టుబడి ఉందని అన్నారు. 'కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన ఫలితాలు వచ్చిన రోజు ఇది. తీర్పు చాలా స్పష్టంగా ఉంది. ప్రజాస్వామ్య స్ఫూర్తి తొణికిసలాడుతోందని శశిథరూర్ సంతోషం వ్యక్తం చేశారు. తిరువనంతపురంలో చారిత్రక పనితీరును బీజేపీ ప్రదర్శించిందని, సిటీ కార్పొరేషన్‌ను గెలుచుకున్నందుకు హృదయాపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. 45 ఏళ్ల లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ అవకతవకల పాలనకు వ్యతిరేకంగా మార్పు కోరుతూ తాను ప్రచారం సాగించానని, అయితే ఇదే తరహాలో మార్పు కోరుతున్న మరో పార్టీకి అంతిమంగా ఓటర్లు తీర్పునిచ్చారని చెప్పారు. స్థానిక సంస్థలకు రెండు దశల్లో జరిగిన ఎన్నికల్లో ఎక్కువ వార్డులను కైవసం చేసుకున్న యూడీఎఫ్‌ను సైతం ఆయన అభినందించారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో తాజా ఫలితాల ద్వారా ప్రజలు శక్తివంతమైన సంకేతాలనిచ్చారని అభివర్ణించారు. కష్టపడి పనిచేయడం, స్పష్టమైన ప్రభుత్వ వ్యతిరేకత కారణంగా 2020 కంటే మంచి ఫలితాలను సాధించామన్నారు. కేరళ అభివృద్ధికి పునరకింతమై పనిచేస్తామని, సుపరిపాలనకు కట్టుబడి మునుముందుకు దూసుకు వెళ్తామని అన్నారు. కాగా, కేరళ రాష్ట్ర ఎన్నికల కమిషన్ శనివారం సాయంత్రం వరకూ వెలువరించిన ఫలితాల ప్రకారం, ఎల్డీఎఫ్ అధీనంలోని కొల్లాం, త్రిసూరి, కొచ్చిలో యూడీఎఫ్ గెలుపు ఖాయమైంది. అయితే తిరువనంతపురంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే చారిత్రక విజయాన్ని సాధించింది. 101 వార్డుల్లో 50 వార్డులు సొంతం చేసుకుంది. అధికార ఎల్‌డీఎఫ్ 29 వార్డులు, యూడీఎఫ్ 19 వార్డులు గెలుచుకోగా, రెండు వార్డులను ఇండిపెండెంట్లు గెలుచుకున్నారు. 45 ఏళ్ల తర్వాత కామ్రేడ్ల కంచుకోటను బీజేపీ కైవసం చేసుకోవడంపై ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకొంటున్నాయి.

## ఉప్పల్‌లో ఆద్యంతం ఆనంద క్షణాలు




మనువడితో మెస్సీ కాసేపు ఫుట్‌బాల్ ఆడారు. అనంతరం తన మనువడితో కలిసి సీఎం రేవంత్ మెస్సీతో ఫొటో దిగారు. మెస్సీ మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. మ్యాచ్ అనంతరం అతడితో కలిసి ఫొటో దిగారు. ఇక, తన కోసం వచ్చిన ప్రేక్షకులకు స్టేడియం చుట్టూ తిరుగుతూ మెస్సీ అభివాదం చేశారు. దీంతో ఉప్పల్ స్టేడియం మొత్తం మెస్సీ నామస్మరణతో మోరుమోగిపోయింది. మొత్తానికి మెస్సీ హైదరాబాద్ పర్యటన విజయవంతంగా ముగిసింది.


## ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు మెస్సీ

**- ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రత్యేక అతిథులతో భేటీ**



**హైదరాబాద్,డిసెంబర్13 వెలుతురు:**

గోట్ ఇండియా టూర్ 2025'లో భాగంగా ప్రపంచ ఫుట్‌బాల్ లెజెండ్ లియోనల్ మెస్సీ శనివారం హైదరాబాద్‌కి చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయిన మెస్సీకి అభిమానులు, అధికారులు అపూర్వ స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా చారిత్రక ఫలక్‌నుమా ప్యాలెస్‌కు చేరుకున్న మెస్సీ, అగ్రశ్రేణి అతిథులతో ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో మెస్సీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఫొటో సెషన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సినీ, రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని మెస్సీతో ముచ్చటించారు. ఇటువంటి చారిత్రక రాజప్రాసాదంలో ప్రపంచ క్రీడా దిగ్గజం అడుగుపెట్టడంతో నగరంలో సరికొత్త సందడి నెలకొంది. ప్యాలెస్ కార్యక్రమం అనంతరం, మెస్సీ నేరుగా ఉప్పల్ స్టేడియంకు చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన హై–వోల్టేజ్ ఫ్రెండ్లీ మ్యాచ్‌లో ఆయన పాల్గొన్నారు. మెస్సీని చూడటానికి అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావడంతో స్టేడియం కిక్కిరిసిపోయింది. ముఖ్యంగా, 'జెర్సీ నంబర్ 10' ధరించిన అభిమానులు ఉప్పల్ స్టేడియాన్ని నీలి–తెలుపు రంగుల సంద్రంగా మార్చేశారు. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కూడా పాల్గొని ఆటగాళ్లను, అభిమానులను ఉత్సాహరిచారు.



## కాంగ్రెస్, బీఆర్ఎస్ సర్పంచులు "నామోషీ" అయ్యేలా..

# బీజేపీ సర్పంచులు గెలిచిన గ్రామాలను అభివృద్ధి చేస్తా

- ఇతర పార్టీల నుండి గెలిపించిన సర్పంచ్ లు 18లోపు వస్తే బీజేపీలో చేర్చుకుంటాం
- ఆ తరువాత వారిని పట్టించుకునే ప్రసక్తే లేదు
- త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలొచ్చే అవకాశముంది
- లేటైతే ప్రజలు తిరగబడతారని కాంగ్రెస్ భావిస్తోంది
- బీజేపీ నుండి ఎన్నికైన తొలిదశ సర్పంచుల, ఉప సర్పంచుల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు
- గెలిచిన ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించిన కేంద్ర మంత్రి బండి సంజయ్









**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 13:**
కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుండి గెలిచిన సర్పంచ్ లు అసూయ పడేలా బీజేపీ సర్పంచులున్న గ్రామాలను అభివృద్ధి చేస్తానని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని, ఖర్చు చేస్తున్న నిధులను చూసి కాంగ్రెస్, బీఆర్ఎస్ లో ఎందుకు ఉన్నామా? అని ఆయా పార్టీల సర్పంచులు నామోషి అయ్యేలా చేస్తానని చెప్పారు. గ్రామ పంచాయతీ తొలి దశ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ బలపర్చిన సర్పంచ్, ఉప సర్పంచ్ లతో కేంద్ర మంత్రి బండి సంజయ్ శనివారం రోజున కరీంనగర్ కరీంనగర్ లోని రాజశ్రీ గార్డెన్ లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులను బండి సంజయ్ ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి లేనప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు గట్టి పోటీనిచ్చి గెలిచిన బీజేపీ సర్పంచులను ఈ సందరరేగా బండి సంజయ్ "హీరో"లుగా అభివరి?ంచారు. ఈ సందరరేగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ "రాబోయే రోజుల్లో సర్పంచులపై తీవ్ర మైన ఒత్తిళ్లు వచ్చే అవకాశముంది. ఎందుకంటే గ్రామాల్లో అభివృద్ధి పనులన్నీ కుంటుపడ్డాయి. తట్టెడు మట్టి ఎత్తి పోయడానికి కూడా పైసల్లేవు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నయాపైసా ఇచ్చే పరిస్థితి లేదు." అని చెప్పారు. అయినా బీజేపీ నుండి గెలిచిన సర్పంచ్ లు ఎవరూ బాధపడొద్దని, వారికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎంపీ లాడ్స్, సీఎస్సార్ ఫండ్స్ తోపాటు కేంద్రం నుండి వచ్చే నిధులను ఆయా గ్రామాల అభివృద్ధికి వెచ్చిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నుండి గెలిచిన సర్పంచ్ లు, ఉప సర్పంచులకు బీజేపీలోకి వస్తే ఆయా గ్రామాలను కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు సహకరిస్తానని చెప్పారు. అయితే ఈనెటల 18లోపు మాత్రమే ఆయా పార్టీల సర్పంచులు బీజేపీలో చేరడానికి డెడ్ లైన్ విధిస్తున్నట్లు చెప్పారు. ఆ తరువాత వస్తానని చెప్పినా ఎవరినీ బీజ్టేపీలో చేర్చుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, అది తీవ్రస్థాయికి చేరకముందే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోందన్నారు. అతి త్వరలోనే ఆయా ఎన్నికలు కూడా జరిగే అవకాశముందన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలతోపాటు కొత్తగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులంతా ఆయా గ్రామాల్లో బీజేపీ గెలుపు కోసం ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. దీంతోపాటు రెండో, మూడో దశ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక సర్పంచ్ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల బీజేపీ అధ్యక్షులు గంగాడి క్రిషా?రెడ్డి, రెడ్డబోయిని గోపి, బీజేపీ నాయకులు చెన్నమనేని వికాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రబీకి సరిపడా యూరియా సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు

చొప్పున యూరియాను అందించాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్టు మంత్రి గారు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2.48 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని, ఈ నిల్వలును డిసెంబర్ ఆఖరికి ఇంకా యెక్కువ మొత్తం చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించారు. కేంద్ర ఎరువుల శాఖ ద్వారా డిసెంబర్ నెలకు తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన యూరియాలో 86000 మెట్రిక్ టన్నుల ఇప్పటికే కాకినాడ, క ృష?పట్నం, విశాఖపట్నం, తుత్తుకుడి, గంగవరం, కారైకాల్, జైగఢ్ వంటి వివిధ పోర్టులకు చేరిందని మంత్రి వెల్లడించారు. ఈ నిల్వలను త్వరితగతిన రాష్ట్రానికి తరలించడం అత్యవసరం కాబట్టి, యూరియా రవాణా ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష?వ్ కి, అలాగే కేంద్ర పోర్టులు, షిప్పింగ్ , వాటర్‌వేస్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా లేఖల ద్వారా అభ్యర్థించారు. యూరియా రవాణాకు అవసరమైన ఖాళీ రైల్వే రేకులను తక్షణమే కేటాయించడం, పోర్టుల వద్ద క్లియరెన్స్ మరియు హ్యాండ్లింగ్ ప్రక్రియలను వేగవంతం చేయడం, యూరియా రవాణాకు ఇతర సరుకుల కంటే మొదటి ప్రాధాన్యం ఇవ్వడం, అలాగే పోర్టు అధికారులు, షిప్పింగ్ లైన్లు, హ్యాండ్లింగ్ ఏజెన్సీలు, రైల్వే అధికారుల మధ్య సమన్వయం పెంచి రవాణాలో ఆలస్యాలను నివారించడం వంటి అంశాలను లేఖల ద్వారా కేంద్ర మంత్రులను కోరినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ రవాణా ప్రక్రియను పర్యవేక్షించేందుకు, రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులను కూడా పోర్టులకు పంపి, సంబంధిత అధికారులతో సంప్రదించాలని ఆదేశించినట్టు మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో అందించేలా చూస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని స్థాయిల్లో చర్యలు తీసుకుంటున్నదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సందరరేగా స్పష్టం చేశారు.

## మెస్సీతో మ్యాచ్‌లో గోల్ కొట్టిన సిఎం రేవంత్

**- స్టేడియంలో రాహుల్, ప్రియాంక కూతురు, కొడుకు**



**హైదరాబాద్,డిసెంబర్13( వెలుతురు):**
అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' కొనసాగుతోంది. గోట్ కప్ పేరుతో ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా మెస్సి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జట్ల మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. సింగరేణి ఆర్ఆర్ టీమ్ తరఫున మైదానంలో దిగిన సీఎం రేవంత్‌రెడ్డి గోల్ కొట్టారు. మెస్సి రెండో గోల్స్ రాబట్టారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇరు జట్లతో కలిసి మెస్సి, రేవంత్ ఫోటోలు దిగారు. గ్యాలరీలో ఉన్న అభిమానులకు మెస్సి.. ఫుట్‌బాల్ కిక్ చేసి గిఫ్ట్‌గా ఇచ్చారు. రాహుల్ గాంధీతో పాటు ప్రియాంకగాంధీ కుమారుడు, కుమార్తె ఫుట్‌బాల్ మ్యాచ్‌ను వీక్షించారు.

# సోదరులారా! భారత భూమిలో జనులు హిందూ ధర్మం, సంప్రదాయం, సంస్కృతి పాటించడం అన్నది ఉగ్రవాదుల చేత నిషేదింప బడిందా ?



**గోసాల శ్రీనివాస్**
అడ్వకేట్, 70322 68837

ఇంక విషయం లోకి వెల్దాము తమిళ్ నాడులో ప్రసిద్ధ సుబ్రహ్మణ్య దైవ ఆరాధన చేస్తూ జ్యోతి ప్రజ్వలన కోసం ఎప్పటిలాగే భక్తులు సన్నద్ధం అవుతుంటే జాతీయ భావాలను వ్యతిరేకించే తమిళ నాడు రాష్ట్ర ప్రభుత్వం స్వామివారి తీర్థ క్షేత్ర ఆవరణలో ఎటువంటి ఆరాధనలు చేపట్టారాదని నిషేధ ఉత్తర్వులు జారీ చెసింది. సదరు ఉత్తర్వులను సవాల్ చేస్తూ శుబ్రహ్మణ్య స్వామి భక్తులు రాష్ట్ర హైకోర్టు ని ఆశ్రయించారు. వాదనలు విన్న సదరు న్యాయస్థానం రాజ్యాంగం కలిపించిన ప్రాధమిక హక్కుల ను ద ృష్టిలో పెట్టుకోని జ్యోతి ప్రజ్వలనం గావించుకోవడానికి ఎవ్వరికి ఎటువంటి అభ్యంతరం ఉండనవసరం లేదు అని తీర్పు చెబుతూ జ్యోతి ప్రజ్వలనానికి భక్తులకి అనుమతిని ఇచ్చింది. దౌరాగ్యే పరిస్థి చూడండి సదరు %ఎశీబతీ% తీర్పు ఇచ్చిన న్యాయమూర్తిని అభిశం శించాలని లోక్ సభలో ప్రతి పక్ష 'ఇండి కూటమి' లో 100 మంది సభ్యులు స్పీకర్ కి నోటీసు ఇచ్చారు .. సోదరులారా పరిస్థితిని తీక్షణం గా పరిశీలిస్తుంటే ఒక్క ప్రమాదకర స్థితి స్పష్టంగా కనిపిస్తోంది, అర్ధమౌతోంది కూడా. ఈ దేశంలో జాతీయత అనే కల్పన లేని కొందరు వారికీ రాజ్యాంగం అంటే గౌరవం లేదు, న్యాయ వ్యవస్థ యందు గౌరవం లేదు, ఇంకొకరికి ఉంటె ఒప్పుకోరు. ఇంకెవ్వరికి కూడా వాటియందు భక్తి, గౌరవం, ఉండకూడదు అంతే కాదు భారతీయ సనాతన జీవన మూలాలనుండి యుగ యుగాలు జీవన ధార గా ప్రవహిస్తున్న ధర్మానికి బధ్రత ఉండకూడదు, ధర్మాన్ని ఆచరిస్తున్న ములవాసుల కి భద్రత అసలు ఉండకూడదు , అన్నిటికి మించి న్యాయ స్థానం చెప్పిన తీర్పు కొందరికి వారి రాజకీయ కోణంలో నచ్చకపోతే అటువంటి తీర్పు ఇచ్చిన న్యాయ వ్యవస్థకి బధ్రత కూడా ఉండకూడదు.. దేశ జనులకి అందరికి భద్ర కలిపిస్తున్న రాజ్యాంగానికి కూడా బధ్రత ఉండకూడదు. .ఆఖరిగా సదరు రాజకీయ కూటమి ఏ రాజ్యాంగ సభలో నైతే సదరు తీర్పు చెప్పిన న్యాయ మూర్తిని, న్యాయ వ్యవస్థని అభిశంశించ మని గట్టిగ డిమాండ్ చేస్తున్నారో ఆ లోక్ సభ కి కూడా భద్రత ఉండకూడదు అది వారి లక్ష్యం . గతం లో భారత లోక్ సభ భవన సముదాయం ప్రసంగణం మీద మారణాయుదాలతో దాడికి పాల్ పడ్డ ఉగ్రముతా నాయకుడు ఆఫజల్ గురుని న్యాయస్థానం ఉరిశిక్ష వేసి ఉరితీ స్తున్నప్పుడుడు ప్లేకార్డ్స్ పట్టుకొని నినదించిన శక్తుల నినాదాలు గుర్తు చేసుకుందాము ఒక్కసారి. "షహీద్ అఫ్జల్ గురు నీవు ఉరికంబానికి వేలాడుతూ చనిపోయేటప్పుడు నీదేహం నుంచి చిమ్మిన ప్రతి రక్తబొట్టు 100 మంది ఆఫ్జల్ గురులకు జన్మనిస్తుంది అని" కీర్తించారు .. చూసారా దేశం లో ఈ రోజు ప్రతిపక్ష ఇండియా కూటమి పార్లమెంట్ సభ్యుల రూపం లో భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థమీద ప్రత్యక్షం గా దాడికి పాలపడుతున్న 100 మంది ఆఫ్జల్ గురు నెత్తుటి బొట్టు నుండి పుట్టుకొచ్చిన ఉగ్రవాద బీజ వారసులు చేస్తున్న మరో ఉగ్ర దాడి.

# రాష్ట్రంలో బిజెపికి అంత సీన్ లేదు

- **సర్పంచ్ ఎన్నికల్లో బిజెపికన్నా ఇండిపెండెంట్‌లే ఎక్కువ**
- **జూబ్లీహిల్స్‌లో అయితే డిపాజిటే రాలేదు**
- **మాజీ ఎంపీ వి.హనుమంత రావు కీలక వ్యాఖ్యలు**



**హైదరాబాద్,డిసెంబర్13 వెలుతురు:**
రాష్ట్రంలో బీజేపికి అంత సీన్ లేదని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంత రావు కీలక వ్యాఖ్యలు చేసారు. ప్రధానమంత్రే ఇటీవల వారిని మందలించారని అన్నారు. ఇక.. సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ కంటే ఇండిపెండెంట్ అభ్యర్థులే ఎక్కువ చోట్ల విజయం సాధిస్తున్నారని కాంగ్రెస్ నేత విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆ పార్టీ డిపాజిట్ కోల్పోయిందన్నారు. బీసీ రిజర్వేషన్లపై మాట్లాడుతూ... బీజేపీ ఎంపీలంతా తమను తీసుకెళ్లాలని, న్యాయం చేయాలని కోరారు. విషయమై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తమను ప్రధానమంత్రి దగ్గరకు తీసుకెళ్తే అంతా కలిసి వస్తామని ఈ సందర్భంగా హనుమంత రావు అన్నారు.తాను గతంలోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిసి జనగణనలో కులగణన చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేయాలని అభ్యర్థించినట్లు కూడా హనుమంత రావు చెప్పారు. ఈ విషయమై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. పాదయాత్రలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బీసీల సమస్యలు తెలుసుకున్నారన్నారు. 'జనగణనలో కులాల వారిగా లెక్కలు తెలుస్తామని రాహుల్ గాంధీ పాదయాత్ర సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. బాపూజీ రోజ్ గార్ యోజనను ప్రధాని మోదీ.. మనరేగా అని పేరు మార్చారు. వెనుకబడిన కులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. అప్పుడు ఓబీసీలం ఏమీ మాట్లాడలేదు. జనగణన కోసం ప్రభుత్వం రూ.11,700 కోట్లు కేటాయించింది. జనాభాలో 56 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు ఉన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఓబీసీలకు అన్యాయం జరుగుతూనే ఉంది. ఓబీసీలలో ఎంతో మంది బీజేపీ ఎంపీలు ఉన్నారు.. వారెందుకు మాట్లాడ్డం లేదు? తెలంగాణ బీజేపీ నేతలు గెలిచి కూడా ఏమీ చేయడంలేదని మోదీ ఇటీవల అన్నారు. 9వ షెడ్యూల్‌లో అయినా ఓబీసీలకు రిజర్వేషన్లు పెంచాలి' అని హనుమంత రావు చెప్పారు.

## ఇది కేవలం ఫ్రెండ్లీ మ్యాచ్

**- రేవంత్ ఫుట్‌బాట్‌పై శివసేనారెడ్డి**

**హైదరాబాద్,డిసెంబర్13( వెలుతురు):**
స్టార్ ఫుట్‌బాలర్ లియోనెల్ మెస్సీ శనివారం సాయంత్రం భాగ్య నగరానికి చేరుకున్నారు. ఉప్పల్ స్టేడియంలో మెస్సీ జట్టుతో సీఎం రేవంత్ రెడ్డి టీమ్.. ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడనుంది. అయితే.. ఈ మ్యాచ్ పూర్తిగా స్నేహపూర్వకంగా మాత్రమే జరగనుందని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఛైర్మన్ శివసేనా రెడ్డి తెలిపారు.జరగబోయేది పూర్తిగా ఫ్రెండ్లీ మ్యాచ్.. పూర్తి స్థాయి మ్యాచ్ కాదు. కేవలం క్రీడలను ప్రోత్సహించడానికి మాత్రమే దీన్ని నిర్వహిస్తున్నాం.

కోల్‌కతా లాంటి సంఘటనలు హైదరాబాద్ లో జరగవు' అని శివసేనా రెడ్డి చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయంతో విద్యార్థులు క్రీడలవైపు ఆలోచిస్తారని ఆయన అన్నారు. రాజకీయాల్లో అయినా, క్రీడల్లో అయినా.. రేవంత్‌దే పైచేయి అని కొనియాడారు. అంతకుముందు.. కోల్‌కతాలో గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో మెస్సీ ఎక్కువ సేపు స్టేడియంలో సమయం కేటాయించలేకపోయాడు. మెస్సీని చూసేందుకు జనం భారీఎత్తున తరలిరావడంతో.. భద్రతా కారణాల దృష్ట్యా కేవలం 10 నిమిషాల్లోనే అతణ్ని స్టేడియం నుంచి తీసుకెళ్లిపోయారు నిర్వాహకులు. దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కొందరు ఆగ్రహానికి లోనై స్టేడియంలోని కుర్చీలు విరగ్గొట్టినట్టు సమాచారం.

# సంపాదకీయం.. భారతీయ ఆత్మను ఆవిష్కరించాలి !



పథకాలు, ఊళ్లు, పట్టణాలు, వీధుల పేర్లు అవసరాన్ని బట్టి మార్చడంలో తప్పులేదు. కొన్ని సందర్భాల్లో అవసరం కూడా. అయితే అవసరంలేని చోట కూడా మార్చడం సరికాదు. ఉపాధిహామీ పథకం పేరు ఇప్పుడు మారింది. దానిని పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చారు. దీనితో ఒరిగేదేమీ లేదు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉండగా దానిని మార్చడంలో ఔచిత్యం కనిపించడం లేదు. దేవ విభజన, స్వాతంత్ర్యానాంతరం అనేక పథకాలు, కట్టడాలు, కాలేజీలు, ఎయిర్‌పోర్టులకు రెహ్రు, ఇందిర, రాజీవ్ పేర్లే ఉన్నాయి. ముందుగా వీటిని మార్చాలి. దేశానికి ఈ ముగ్గురే ముఖ్యం కాదు. స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణత్యాగం చేశారు. వారి పేర్లు ప్రతిబింబించేలా చూడాలి. అలాగే వక్రీకరించిన చరిత్రను సక్రమంగా మార్చుకోవాలి. ఔరంగాబాద్‌ను శంభాజీనగర్‌గా మార్చడంలో ఔచిత్యం ఉంది. దేశానికి అవసరమైన పేర్లు మార్చాలే తప్ప ఇలా మార్చడంలో ఉన్న లాభమేంటో కేంద్రం వివరించాలి. ఇకపోతే ఇటీవల ఢిల్లీలో ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరును మార్చారు. ఇది కొంతవరకు ఫర్వాలేదు. ప్రధాని నివాసం కర్తవ్య పథ్ అన్నది నేటివిటీకి తగ్గట్లుగా ఉంటుంది. వలసవాద మనస్తత్వం నుంచి మనం విముక్తి పొందాల్సిందే. ఇందులో ఎలాంటి అనుమానం అవసరం లేదు. 'వలసవాద మనస్తత్వం' నుండి విముక్తి పొందే చర్యల్లో భాగంగా మొఘల్స్ నుంచి బ్రిటిషర్ల వరకు మన ఉనికిని దెబ్బతీసేలా అనేక పథకాలు, పేర్లు పెట్టారు. చరిత్రను మార్చారు. వాటిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చరిత్రను మార్చకుండా మన తరానికి, భావి తరానికి భారత ఔన్నత్యాన్ని తెలియచేయలేము. తెలంగాణలో కూడా కొన్ని పేర్లు మార్చుకున్నాం. తెలంగాణకు అనుగుణంగా మార్చుకున్నాం. ఎనిమిది శతాబ్దాల ఇస్లామిక్ పాలన చిహ్నాలను, పేర్లను, చారిత్రక కట్టడాలను మార్చడం ద్వారా భారతదేశ ప్రాచీన సాంస్కృతిక గుర్తింపును పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్న తీరు స్వాగతించాల్సిందే. కుహనా లౌకిక వాదులు చరిత్రకు వక్రభాష్యాలు చెబుతున్నారు. చరిత్రను మసకబార్చే ప్రయత్నాలు సాగాయి. వలసవాద పాలకులను ఘనంగా కీర్తిస్తూ సాగరు. చిరిత్ర అంతా వారిచుట్టే సాగేలా చేశారు. మొఘల్స్, బ్రిటిషర్లు తప్ప మన చరిత్ర అంటూ లేకుండా చేసారు. ఇదంతా ఓ పథకం ప్రకారం సాగింది. ఇలాంటి వారి చరిత్రను మార్చాలి. దేశ సంస్కృతిని దెబ్బతీసిన దుర్మార్గుల చరిత్రలను ముందు మార్చాలి. భారతదేశ అసలు చరిత్రను ఆవిష్కరించుకోవాలి. ఇకపోతే 2016లో ప్రధానమంత్రి అధికారిక నివాసం పేరును 'లోక్ కళ్యాణ్ మార్గ్'గా మార్చారు. అదేవిధంగా, రాజ్‌పథ్ పేరును 'కర్తవ్య పథ్'గా మార్చారు. తాజాగా రాష్ట్ర గవర్నర్ల అధికారిక నివాసాలైన రాజ్ భవన్‌ల పేరును 'లోక్ భవన్'గా మార్చారు. అన్ని రాష్ట్రాల్లో పేర్లు మారి పోయాయి. ఇప్పుడు ప్రధాని కార్యాలయానికి 'సేవాతీర్థ్' అని నామకరణం చేశారు. నగరాలు,వీధుల పేర్లు మార్చడంతో పాటు పాఠ్యపుస్తకాలలో చరిత్రను తిరగరాయాలి. శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా మన చిత్రకు ముందు ప్రాధాన్యం ఇవ్వాలి. మన చరిత్రను మకిలి చేసిన చరిత్ర పాఠ్యాలను తొలగించాలి. రాజ్‌భవన్ అంటే.. గవర్నర్ నివాసం అనుకుంటున్నారు కానీ, దాని వెనుక వలసవాద బానిసత్వం వుందని ఇప్పటి తరానికి అసలే తెలియదు. ఈ అర్థం ప్రజాస్వామ్యంలో ఎవరూ పాటించరు. కానీ, గవర్నర్‌లు గీత దాటి పోతున్నారు. రాజ్యాంగాన్ని ధిక్కరిస్తున్నారు. రాజకీయాలు చేస్తున్నారు. గవర్నర్ పేరు మీద ప్రభుత్వం నడిచినా, ఆయనకు ఎలాంటి అధికారాలు వుండవని రాజ్యాంగం స్పష్టం చేస్తున్నది. కానీ గవర్నర్ల వ్యవస్థనే తొలగిస్తే అందరూ హర్షిస్తారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కంటిలో నలుసుగా, కేంద్రానికి తాబేదార్లుగా మారుతున్నారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో గవర్నర్లు వ్యవహరించే తీరే దీనికి తాజా ఉదాహరణ. వీరి రాజకీయాలన్నీ రాజ్‌భవన్ వేదికగానే నడుస్తున్నాయి. గవర్నర్ల వ్యవస్థను మారిస్తే మంచిది. దేశ రాజ్యాంగం, సమాఖ్య వ్యవస్థను, సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘంతో సహా అన్ని రాజ్యాంగ వ్యవస్థలను మరింతగా బలోపేతం చేయాల్సి ఉంది. ఒకేదేశం ఒకే ప్రజ, ఒకే చట్టంతోనే ఇది సాధ్యం అవుతుంది. రాజ్‌భవన్ అయినా, లోక్‌భవన్ అయినా గవర్నర్ల పాత్రలో మార్పేమీ వుండదు. సేవాతీర్థం, లోక్ కళ్యాణ్ మార్గ్, కర్తవ్యపథ్, లోక్‌భవన్ వంటి పేర్లు నేటివిటీకి తగినట్లుగా ఉన్నా..ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు గోచరించదు.

రైతుకి మద్దతు ధరలు కల్పించడం కార్మికుడికి భరోసా ఇవ్వడం యువతకు ఉద్యోగం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా గుర్తించి అందుకు అనగుణంగా తీసుకునే చర్యలు మాత్రం ప్రభావితం చూపుతాయి. ముందుగా మన భారత చరిత్రను ప్రముఖంగా ప్రజలకు తెలియచేయాలి. వలసవాద ప్రచారాలను తిప్పికొట్టాలి. మన దేశీయ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి. విదేశీ విద్యా ప్రభావాన్ని తగ్గించాలి. మన సంస్కృతానికి ప్రాధాన్యం ఇవ్వాలి. దేశంలో ప్రతి ఒక్కరూ తలెత్తుకుని తిరిగేలా చేయగలగాలి. కులమతాలు, ప్రాంతీయ భేదాలు, మతభేదాలు లేని సమగ్ర భారత్ నిర్మాణం కోసం కృషి జరగాలి. మతప్రాతిపదికన దేశాన్ని విభజించిన తరవాత కూడా ఇంకా మైనార్టీలు అంటూ దువ్వే ప్రయత్నాలు సరికాదు. హిందువులను అణచివేసిన దురగాతాల నుంచి బయటపడాలి. ప్రజలంతా సమానమన్న భావనను వ్యాప్తి చేయాలి. అందుకు అవసరమైన పాలనా సంస్కరణలు రావాలి. అప్పుడు ఎన్నిపేర్లు మార్చినా అభ్యంతరం ఉండదు. అయితే వలసవాదానికి ప్రతీకగా ఉన్న అనేక పేర్లను మార్చాల్సిందే. ఇందులో అభ్యంతరం కూడా ఉండరాదు. అది ప్రజలకు తక్షణ ఉపయోగమా కాదా అన్నదే ముఖ్యం. అందుకే చరిత్రతో సహా భారత్ ఆవిష్కరణ జరగాలి.

## ఎపికి పెట్టుబడులపై వైసిపి ఫేక్ ప్రచారం


**- ఎపి టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**

**విశాఖపట్నం,డిసెంబరు13 ( వెలుతురు):**

ఏపీకి వచ్చే పెట్టుబడులపై వైసీపీ నాయకులు ఫేక్ ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో ప్రో యాక్టివ్‌గా ఉందని వ్యాఖ్యానించారు. ఏపీ స్వర్ణాంధ్ర వైపు పయనిస్తోందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాసరావు పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు పల్లా శ్రీనివాసరావు. ఎకనామిక్ రీజన్ డెవలప్‌మెంట్ సమావేశంలో 2032 టార్గెటెను పెట్టుకున్నామని వివరించారు. 38 వేల స్క్వేర్ కిలోమీటర్లు అభివృద్ధి చేయాలని తాము అనుకుంటున్నామని తెలిపారు. కేంద్ర సహకారంతో తాము ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు పల్లా శ్రీనివాసరావు. స్టీల్ ప్లాంట్‌పై పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ప్లాంట్‌లో జరుగుతున్న ఘటనలపై విచారణ జరుగుతోందని తెలిపారు. కొంతమంది వారి మనుగడ కోసం ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారేమోనని అనుమానంగా ఉందని చెప్పుకొచ్చారు. ఈ ఘటనలపై విచారణ చేయాలని కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులను కోరారని అన్నారు. కార్మికుల పక్షానా యాజమాన్యం బాధ్యతగా ఉండి స్టీల్ ప్లాంట్‌ని ముందుకు తీసుకువెళ్లాలని పల్లా శ్రీనివాసరావు కోరారు.

## చంద్రబాబు తదితరుకు భారీ ఊరట

**- ఫైబర్ నెట్ కేసు కొట్టివేసిన ఎసిబి కోర్టు**




**అమరావతి,డిసెంబర్13( వెలుతురు):**

వైసీపీ అధికారంలో ఉండగా ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో అవినీతి జరిగిందంటూ అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుపై నమోదు చేసిన సీఐడీ కేసును విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో ఆయనతోపాటు మిగిలిన వారందరికి క్లీన్‌చిట్ ఇచ్చింది. 2014-19 నడుమ ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో నిబంధనలను ఉల్లంఘించి వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు టెండర్లను కట్టబెట్టారని, దానివల్ల కార్పొరేషన్‌కు రూ.114 కోట్ల వరకు ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిందని అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి ఫిర్యాదుతో సీఐడీ కేసు నమోదు చేసింది. నాటి ఫైబనెట్ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి హరికృష్ణ, ఎండీ కె.సాంబశివరావు, టెర్రాసాఫ్ట్ డైరెక్టర్ తుమ్మల గోపాలకృష్ణ, చంద్రబాబు (ఏ-25), ముంబై, ఢిల్లీకి చెందిన సాఫ్ట్‌వేర్ కంపెనీలు, వాటి ఉన్నతాధికారులను నిందితుల జాబితాలో చేర్చారు. మొత్తం 99 మందిని సాక్షులుగా పేర్కొన్నారు. కేసులో దర్యాప్తు పూర్తయినట్లు కొద్దిరోజుల క్రితం సీఐడీ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టుకు నివేదిక ఇచ్చారు. అయితే ఖజానాకు ఎలాంటి నష్టమూ వాటిల్లలేదని.. కేసును ఉపసంహరించుకుంటున్నట్లు అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి గత నెల 24న కోర్టులో అఫిడవిట్ దాఖలుచేశారు. ఇందుకు అభ్యంతరం లేదని ప్రస్తుత ఎండీ గీతాంజలి శర్మ కూడా అఫిడవిట్ ఇచ్చారు. కోర్టు తీర్పు వెలువడుతుందనే సమయానికి ఆ కార్పొరేషన్ మాజీ చైర్మన్, వైసీపీ నేత గౌతంరెడ్డి రంగప్రవేశం చేశారు. తీర్పు ఇచ్చే ముందు తన వాదనలను వినాలని ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనికి విచారణార్హత లేదంటూ న్యాయాధికారి పి.భాస్కరరావు పిటిషన్‌ను గురువారం కొట్టివేశారు. ఆ క్రమంలోనే ÷బైర్ నెట్ కేసును కూడా కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు. రాజకీయ కుట్రతోనే.. ఫైబనెట్ కేసులో చంద్రబాబుపై దర్యాప్తు చేపట్టిన సీఐడి అభియోగాలను నిరూపించలేక పోయింది. అక్రమాలు జరిగలేదని స్పష్టం చేసింది. ఆయనపై అవినీతి ముద్ర వేసి గత ఎన్నికల్లో లబ్ది పొందాలన్న రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని తేలిపోయింది. దీంతో సాక్ష్యాధారాలు లేక కేసును కొట్టివేసింది.

# ఓడిన అభ్యర్థుల ఆందోళన

**- లక్షలు ఖర్చు చేసినా ఓట్లేయలేదని నిలదీత**

**- తమ డబ్బులు వాపస్ ఇవ్వాలంటూ ఒత్తడి**




**నల్లగొండ,డిసెంబర్13( వెలుతురు):**

తెలంగాణలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. రెండోవిడత ఆదివారం జరుగబోతున్నాయి. తొలివిడతో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. ఈ ఎన్నికల కోసం బరిలోకి దిగిన అభ్యర్థులు ఎంతో ఖర్చు పెట్టారు. తమను గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ఓటర్లను కోరారు. అంతేకాకుండా ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు భారీగా డబ్బులు ఖర్చుపెట్టారు. అయితే ఈనెల 11న మొదటి విడత ఎన్నికలు జరుగగా.. అదే రోజు ఫలితాలు వచ్చేశాయి. ఎన్నికల్లో గెలుస్తామనే ఆశతో.. పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు పెట్టినప్పటికీ కొందరు అభ్యర్థులు మాత్రం ఎన్నికల్లో ఓటమిని చవిచూశారు. దీంతో ఓటమిపాలైన అభ్యర్థులు కన్నీరు పెట్టుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. చివరకు ఎన్నికల్లో ఖర్చు పెట్టిన డబ్బులను తమకు తిరిగి ఇచ్చేయాలంటూ ప్రాధేయపడుతున్నారు. నల్లగొండ జిల్లాలో ఓ సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల్లో ఓడిపోయాడు. దేవుడి ఫోటోతో ఇంటింటికీ తిరుగుతూ తన డబ్బులు ఇవ్వాలని కోరుతున్నాడు. జిల్లాలోని నార్కట్ పల్లి మండలం ఔరవాణి గ్రామంలో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి ఇంటింటికీ తిరుగుతూ.. ఎన్నికల్లో ఓడిపోయానని ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని గ్రామస్తులను కోరుతున్నాడు. అయితే ప్రజలు మాత్రం అతడికే ఓటు వేసినట్లు చెబుతున్నారు. దీంతో ఓట్లు వేశామని చెబుతున్న ఓటర్లను దేవుడిపై ప్రమాణం చేయించుకుంటున్నాడు సదరు సర్పంచ్ అభ్యర్థి. అందరూ తనకే ఓట్లు వేస్తే ఎలా ఓడిపోయానంటూ ఓటర్లను నిలదీస్తూ కన్నీరు పెట్టుకుంటున్నాడు. ఈ ఎన్నికల కోసం రూ. 10 లక్షలకు పైగా ఖర్చు చేశానని బాధితుడు వాపోతున్నాడు. మరికొన్ని గ్రామాల్లో కూడా ఓడిపోయిన అభ్యర్థులు ఇలానే తమ డబ్బులు తమకు ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నట్లు తెలుస్తోంది. డబ్బులు ఇవ్వకపోతే చచ్చిపోతామంటూ ఓడిపోయిన అభ్యర్థులు బెదిరిస్తున్నట్లు సమాచారం. ఇలా మెదక్, వరంగల్ జిల్లాల్లో కూడా కొందరు అభ్యర్థులు రోడ్డున పడ్డారు. డబ్బులు తీసుకుని తమకు ఓటేయలేదని వాపోతున్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత పూర్తయ్యింది. రెండో విడతలో ప్రచారం పూర్తి కావడంతో నేడు ఓటింగ్ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా రెండు, మూడో విడతల్లో కొన్ని పంచాయతీలు ఎకగ్రీవాలయ్యాయి. పోటీ ఉన్న చోట సర్పంచ్, వార్డు అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అంతులేని హామీలతో పాటు, సాయంత్రం మందు, విందులతో పాటు, మహిళలకు చీర, సారెలను అందజేస్తున్నారు. అంతేకాక ఓటుకు, రూ.2 వేలు ఇస్తామని హామీ ఇస్తుండటంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఇప్పటికే వరి కోతలు పూర్తికావటంతో అందరూ ఎన్నికలపై దృష్టి పెట్టారు. గ్రామాల్లో ఎన్నికల సంబురాలు కనిపిస్తున్నాయి. మరో పక్క పోటీలో ఉన్న గ్రామాల్లో కొందరు యువత విజయంపై బెట్టింగ్‌లు వేస్తున్నారు. ఏకగ్రీవం అయిన పంచాయతీల్లో ఎన్నికల వాతావరణం కనిపించటం లేదు. దీంతో ఆయా గ్రామాల్లోని ఓటర్లలో నిరుత్సాహం కనిపిస్తోంది. మందు, విందు, డబ్బులు అందలేదని ఓటర్లలో ఆనందం కానరావడంలేదు. ఓడిన వారు ఏడిస్తే, గెలిచిన వారు ఇంటికి వచ్చి ఏడ్చిన మాదిరి తమ పరిస్థితి ఉందని ఏకగ్రీవాల్లో సర్పంచ్లుగా ఎన్నికైన అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏకగ్రీవం చేస్తాం గ్రామాభివృద్ధికి కొంత మొత్తం ఇవ్వాలని పెద్ద మనుషులు సూచించటంతో తాము అనుకున్న ప్రకారం నగదు ఇచ్చామని, ఎన్నికయ్యాక ఓటర్లు నగదు, మందు, విందులు చేయాలని అంటుండటంతో ఏంచేయాలో దిక్కుతోచని స్థితి ఉందంటున్నారు.

## ట్రంప్ దూకుడుపై చట్టసభల్లో ఆందోళన

**- భారత్‌పై 50శాతం సుంకాలపై ఆగ్రహం**

**వాషింగ్టన్,డిసెంబర్13( వెలుతురు):**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడుకు బ్రేక్ వేసేందుకు చట్టసభ ప్రతినిధులు ప్రయత్నిస్తున్నారు. ఇండియాపై అదనంగా 50 సుంకాలను విధిస్తూ ఇటీవల ట్రంప్ ఆదేశాలను జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ ఎత్తుగడను హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు చెందిన ముగ్గురు ప్రతినిధులు వ్యతిరేకించారు. ట్రంప్ నిర్ణయానికి వ్యతిరేకంగా వాళ్లు తీర్మానం చేశారు. ఇండియాపై అదనపు సుంకాన్ని విధించడం అక్రమం అని పేర్కొన్నారు. అమెరికా వర్కర్లు, వినియోగదారులు, ద్వైపాక్షిక సంబంధాలకు ఇది హానికరమైందని ఆ ముగ్గురు చట్టసభ ప్రతినిధులు ఆరోపించారు. డిబోరా రాస్, మార్క్ వీసే, రాజా కృష్ణమూర్తి ఈ తీర్మానం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ తన అత్యవసర అధికారాలను వినియోగించి భారత్‌తో పాటు బ్రెజిల్ దేశాలపై విధించిన అదనపు సుంకాలను ఎత్తవేయాలని చట్టసభ ప్రతినిధులు తమ తీర్మానంలో కోరారు. భారత్‌పై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారని, దాన్ని ఎత్తివేయాలని కోరుతూ చట్టసభప్రతినిధులు తమ తీర్మానంలో డిమాండ్ చేశారు. సాంస్కృతికపరంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారత ముఖ్యమైన భాగస్వామి అని, అక్రమంగా టారీఫ్‌లు విధించడం అంటే నార్త్ టెక్సాస్ ప్రజలపై భారం మోపడమే అని కాంగ్రెస్ నేత మార్క్ వీసే అన్నారు. టారిఫ్‌ల వల్ల సరఫరా క్రమం దెబ్బతింటుందని,అమెరికా వర్కర్లకు హాని కలుగుతుందని, వినియోగదారుల ఖర్చులు పెరుగుతాయని ప్రతినిధి కృష్ణమూర్తి తెలిపారు.



## కోల్‌కతాలో మెస్సీకి 70 అడుగుల విగ్రహం

**కోల్‌కతా,డిసెంబర్13( వెలుతురు):**



అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి గోట్ టూర్ ఆఫ్ ఇండియా ప్రారంభమైంది. కోల్‌కతాలో శనివారం ఉదయం లేక్‌టౌన్‌లో తన 70 అడుగుల విగ్రహాన్ని బాలీవుడ్ నటుడు షారుక్‌ఖాన్‌తో కలిసి మెస్సి వర్చువల్‌గా ఆవిష్కరించాడు. భద్రతా కారణాల రీత్యా అక్కడికి వెళ్లలేదు. తర్వాత సాల్ట్‌లేక్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ గంగూలీ, బంగాల్ సీఎం మమత బెనర్జీలను కలువనున్నాడు. ఆ తర్వాత హైదరాబాద్ బయలుదేరతాడు. తెల్లవారుజామున కోల్‌కతాకు చేరుకున్న మెస్సి వెంట ఇంటర్ మియామీ జట్టు సహచరులు రోడ్రిగో డిపాల్, లూయిస్ సువారెజ్ కూడా ఉన్నారు. 14ఏళ్ల తర్వాత భారత్‌కు వచ్చిన మెస్సిని చూడటానికి అభిమానులు వందల సంఖ్యలో విమానాశ్రయానికి తరలివచ్చారు. అర్జెంటీనా జెండాలను పట్టుకొని మెస్సి, మెస్సి అంటూ నినాదాలు చేస్తూ ఘనస్వాగతం పలికారు.

## జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో మద్యం డబ్బులకు లొంగకుండా ప్రజలు ఓటు వినియోగించుకోవాలి

- ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్

**మంచాల వెలుతురు డిసెంబర్ 13:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో గ్రామంలోని పెద్దలు మేధావులతో కలిసి ప్రజాసంఘాల అధ్యక్షుడు కంబాలపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ఈసందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ఆరుట్ల గ్రామంలో 17 వ తేదీ రోజు జరగబోయే సర్పంచ్ ఎన్నికలో ప్రజలు మద్యానికి డబ్బులకు లొంగ కుండా ఓటర్లు ఓటు వినియోగించు కోవాలని అన్నారు ఆరుట్ల ప్రజలారా ఆలోచించండి ఆరుట్లలో గెలవబోయే సర్పంచ్ మీద 14 వార్డు సభ్యుల మీద అనేక బాధ్యతలు ఉన్నాయి మొదటిది ఆరుట్లలో బెల్ట్ షాపులు లేకుండా చేయాలి రెండవది కోతుల బాధ లేకుండా చూడాలి వీధి లైట్లు వాటర్ సమస్యలు డ్రైనేజ్ సమస్యలు లేకుండా చూడాలి ప్రతి ఒక్కరు చదువుకునే విధంగా చూడ వలసిన బాధ్యత వారిపై ఉన్నది గ్రామ అభివ ృద్ధిలో ఒక భాగం



ప్రజలందరూ ఒక నీతి న్యాయం వైపున నిలబడి ముగ్గురు అభ్యర్థులు నుండి ఏ ఒక్కరి దగ్గర డబ్బులు మద్యం జోలికి పోకుండా నిజాయితీగా ఓటు వేయాల్సిన బాధ్యత ఓటర్ల పైన ఉన్నది అమ్మలు అక్కలు చెల్లెళ్లు పెద్ద లు యువకులు అందరూ కూడా ఆ రుట్ల అభివ ృద్ధి వైపు నడవాలంటే మన నిజాయితీ ముఖ్యం ప్రజలందరూ నిజాయితీగా ఓటేయండి ఎలాంటి ప్రభావాలకు లొంగకుండా ఉండండి మనం నిజాయితీగా ఓటు వేసినప్పుడే ఇప్పుడు మనం గెలిపించిన సర్పంచిని అడగడానికి హక్కు ఉంటుంది కనుక ప్రజలంతా నిజాయితీగా ఓటు వేయండి ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాది మంకు మురళి విద్యావేత్త రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు పాండాల యాదయ్యగౌడ్ తాడూరు రంగారెడ్డి, రావులచంద్రయ్య, ప్రజాగలం దామెర భూపాల్.లొంగరి మారయ్య దంటు మధుసూదన్ రెడ్డి. చింతం శ్రీశైలం మల్లాజీ అనంగళ్ల జంగయ్య చంద్రమౌళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఫుట్ బాల్ ఆడుతున్నారని బీసీ నేతలు ఆరోపించారు

**బషీర్ బాగ్ వెలుతురు 13 డిసెంబర్ :**
ఈనెల 14, 17 తేదీలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో బీసీలను అన్ని స్థానాల్లో నిలబెట్టి రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెపుతామని వారు హెచ్చరించారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మేధావుల ఫోరం చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి చిరంజీవులు, తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్ బాలగొని బాలరాజ్ గౌడ్, కన్వీనర్లు అయిలి వెంకన్నగౌడ్, ఎలికట్టి విజయ్ కుమార్ గౌడ్, అంబాల నారాయణగౌడ్ లు మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతోపాటు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు క ృషి చేయాలన్నారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీలు జనరల్ స్థానాల్లో అధిక సీట్లలో పోటీ చేసి 50 శాతానికి పైగా సర్పంచులు గెలుపొందారని తెలిపారు. శీతకాల పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న కూడా




రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులు బీసీల రిజరేషన్ల బిల్లుపై నోరుమెదవడం లేదని విమర్శించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను పది రోజుల్లో అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లపై నాటకాలు ఆడుతున్నాయని ఆరోపించారు. రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే 42 శాతం రిజర్వేషన్లు అమలుకు క ృషి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలను రాజ్యాధికారంలో రానీయకుండా అడ్డుకుంటు న్నాయని మండిపడ్డారు. బడ్జెట్ లో రాష్ట్ర ప్రభుత్వం కేవలం రెండు వేల కోట్లు కేటాయించి అన్యాయం చేసిందని వారు విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించేంతవరకు తాము ఉద్యమం కొనసాగిస్తూనే ఉంటామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ నేతలు ఎస్. దుర్గయ్యగౌడ్, పిడికిలి రాజు, కె.వి.గౌడ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## మోసం చేసిన పార్టీలకు బుద్ధి చెప్పాలంటే బీసీలు సర్పంచ్ సీట్లను అత్యధికంగా కైవసం చేసుకోవాలి

- పార్టీ పరంగా ఇస్తామన్న పార్టీలు ఇప్పుడు ఎవరు నోరు మెదపడం లేదు
- కాంగ్రెస్, బిజెపిలకు మాట మార్చడంలో మోసం చేయడంలో ఎన్ని అవార్డులు ఇచ్చిన సరిపోవు
- గల్లీ నుండి ఢిల్లీ దాకా బీసీలను మోసగిస్తున్న కాంగ్రెస్
- ఈనెల 15న ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడిస్తాం విక్రమ్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 13:**
బీసీలను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే ప్రస్తుతం జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి బీసీల రాజకీయ చైతన్యన్నీ చాటి చెప్పాలని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్రంలోని బీసీలకు పిలుపునిచ్చారు శనివారం రోజున హైదరాబాదులో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 15,16 వ తేదీలలో చేపట్టబోయే పార్లమెంట్ ముట్టడి కరపత్రం బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్,బీసీ జేఏసీ వర్కింగ్ చేర్మెన్ గుజ్జ క ృష? తో కలిసి ఆవిష్కరించారు సందర్భంగా విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ చట్టబద్ధంగా 42% రిజర్వేషన్లు ఇవ్వలేమని, పార్టీపరంగా 60 శాతం ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ మొన్న గాంధీభవంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో గానీ, మక్తల్, కొత్తగూడెం, హుస్నాబాద్ లలో జరిగిన బహిరంగ సభలో గానీ సీఎం రేవంత్ రెడ్డి గానీ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు ఆ మాటే మాట్లాడడం లేదని, బీసీలను మోసగించడానికి 60 శాతం అంటూ డ్రామాలాడాలని ఆయన మండిపడ్డారు ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న ఢిల్లీ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన సందర్భేలో 42% బీసీ రిజర్వేషన్ల గురించి ప్రధానితో చర్చించకపోవడం బీసీలను నయవంచనకు గురిచేయడం కాద.. అని ఆయన



ప్రశ్నించారు కనీసం తమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ నీ కలిసిన సందర్భేలో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై పార్లమెంటు స్తంభింపజేసి కేంద్రం పై ఒత్తిడి పెంచాలని, నడుస్తున్నందున పార్లమెంట్లో కార్యాచరణ పై ఎందుకు చర్చించలేదు బీసీ సమాజానికి సీఎం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు అడగాల్సిన కాంగ్రెస్ అడగడం లేదని, చేయాల్సిన బిజెపి బీసీ రిజర్వేషన్ల బిల్లు ను తొక్కిపెడుతుందని, బీసీలను నమ్మించి మోసం చేయడంలో బిజెపి కాంగ్రెస్ దొందు దొందేనని, వారి అబద్ధాలకు ఎన్ని అవార్డులు ఇచ్చిన సరిపోవని ఆయన ఎద్దేవ చేశారు 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 5380 సర్పంచ్ స్థానాలు దక్కేవని, బీసీ రిజర్వేషన్లను 17 శాతం కు తగ్గించి మోసం చేశారని, రాజకీయ పార్టీలు బీసీలకు చేసిన మోసానికి బుద్ధి చెప్పాలంటే రాష్ట్రంలోని జనరల్ స్థానాలలో నిలబడిన బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి సర్పంచ్ ఎన్నికలలో బీసీల సత్తాను చాటి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలని ఈనెల 15వ తేదీన ఢిల్లీలో పార్లమెంటును ముట్టడించడానికి తెలంగాణ నుండి పార్టీలకతీతంగా వేలాదిమంది ఢిల్లీకి తరలి రావాలని, 16వ తేదీన ఢిల్లీలో జరిగే అఖిలపక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం యూత్ జనరల్ సెక్రెటరీ సతీష్,భాస్కర్ మేరు, బండి గారి రాజు, మాధవ్ మేరు, భాస్కర్ జాజుల మరియు బీసీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు

## లోయపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొర్ర మోతిరాం నాయక్ ప్రచారం

- లోయపల్లి గ్రామస్తులు నన్ను దీవించి సర్పంచిగా గెలిపించండి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా
- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొర్ర మోతిరాంనాయక్



**మంచాల వెలుతురు డిసెంబర్ 13:**
మంచాల మండలం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల సందర్భేగా లోయపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొర్రమోతిరాంనాయక్ నా ఓటు కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరుతూ ప్రతి గడప దగ్గరికి వెళ్లి ప్రచారంలోదూసుకు పోతున్నాడు ఈ సందర్భేగా మోతీరాం నాయక్ మాట్లాడుతూ నన్ను గ్రామప్రజలు దీవించి సర్పంచిగా గెలిపిస్తే ఎమ్మెల్యే మల్ రంగారెడ్డి గారి సహ కారంతో గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివ ృద్ధి.చేసి ఆదర్శగ్రా మంగా తీర్చి దిద్దుతా అని అన్నారు 17వ తేదీ రోజు జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో నన్ను సర్పంచ్ గానాతో పాటు వార్డు అభ్యర్థుల అందర్నీ భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గరాములు ముదిరాజ్ లోయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ కొర్ర శ్రీనివాస్ నాయక్ మాజీ సర్పంచ్ మిద్దె శ్రీనివాస్ గౌడ్ గ్రామశాఖ అధ్యక్షుడు మాధగోని శివశంక ర్ కారింగ్ జంగయ్య గౌడ్ చెరుకు సత్యనారాయణ గౌడ్ దండేట్ కార్ రామచంద్రయ్య దోసపాటి దాసు గౌడ్ జానయ్య కావలి ధనంజయచెరుకు చిన్న జంగయ్య తాందారు పల్లి నరసింహా గౌడ్ ముదిరాజ్ నూతనగంటి వెంకటేష్ మిద్దె రమేష్ గౌడ్,మిద్దె నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఆరుట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచార రోడ్ షోలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మానిపాటి అనిత వెంకటేష్ వార్డు అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేయించుకోండి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





**మంచాల వెలుతురు డిసెంబర్ 13:**
మంచాల మండలం సర్పంచ్ ఎన్నికల్లో సందర్భేగా ఆరుట్ల గ్రామంలో శుక్రవారంరాత్రి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మానిపాటి అనిత వెంకటేష్ వార్డు అభ్యర్థులకు మద్దతుగా రోడ్ షోలో పాల్గొని ప్రచారం చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజాపాలన చేస్తుంది అన్నారు ఆరుట్ల గ్రామంలో 50 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం రేషన్ కార్డు లేని ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చాం డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నాం అన్నారు గ్రామం మరింత పూర్తిస్థాయిలో అభివ ృద్ధి చెందాలంటే జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మానిపా టి అనిత వెంకటేష్ వార్డు అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మాజీ సర్పంచ్ లు సుంకరి పాండరీ నాథ్ గౌడ్ కొంగర విష?వర్ధన్ రెడ్డి ఆనంగళ్ళ యాదయ్య ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రావులభాష కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు

## టీఎన్జీవోస్ క్రికెట్ పోటీల్లో ఎక్సైజ్ టీం విజయం.



**బషీర్ బాగ్ వెలుతురు 13 డిసెంబర్ :**
టీఎన్జీవోస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగుల మధ్య నిర్వహించినటువంటి పలు రకాల పోటీల్లో క్రికెట్ విభాగంలో తెలంగాణ ఎక్సైజ్ శాఖ క్రికెట్లో విజయం సాధించారు.క్రికెట్ తో పాటు మహిళా కానిస్టేబుల్ కూడా పలు పోటీల్లో పందెంలో నిలిచారు. వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ మధ్యలో 15 ఓవర్ల క్రికెట్ మ్యాచ్ జరిగింది. తొలతగా బ్యాటింగ్ నిర్వహించినటువంటి వాటర్ వర్క్స్ 15 ఓవర్లలో 128 పరుగులు చేశారు. అనంతరం 15 ఓవర్లలో ఎక్సైజ్ క్రికెట్ జట్టు విజయాన్ని సాధించి టీఎన్జీవోస్ కప్పును దక్కించుకున్నారు దక్కించుకున్నారుఈ క్రీడలను పరిశీలించడానికి ఎస్.టి.ఎఫ్ బీ టీం లీడర్ ఎక్సైజ్ ఈ ఎస్ ప్రదీప్ రావు తో పాటు ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది గ్రౌండ్లో క్రీడాకారులను అభినందించారు.

## ఉత్తర్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ గారిని మర్యాదపూర్వకంగా కలసిన యంబి కృష? యాదవ్



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 13:**
ఉత్తర్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ గారు తెలంగాణ హైదరాబాద్ వచ్చిన సందర్భేగా శనివారం రోజున మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.యం బి క ృష? యాదవ్ తెలంగాణ యాదవ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ రాష్ట్ర అధ్యక్షులు మరియు చోళ ఓం ప్రకాష్ యాదవ్ కార్యదర్శి . బ్రహ్మానంద్ యాదవ్. రవి కుమార్ యాదవ్. ఏం గోపాల్ యాదవ్. ఎంబిఎస్ నిరంజన్ యాదవ్. ఎంబి విజయ కుమార్ యాదవ్. తదితరులు కలిసి దేశంలో ఓబీసీలకు మరియు యాదవులకు వారు చేస్తున్న సేవలను కొనియాడారు..




# సర్పంచ్ ఎన్నికల్లో పెద్దపల్లి, గద్వాల జిల్లాను బీసీలు ఆదర్శంగా తీసుకోవాలి

- జనరల్ స్థానాలలో నిలబడిన బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించండి.
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



**మిర్యాలగూడ వెలుతురు డిసెంబర్ 13:**
గ్రామ పంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను రాజకీయ పార్టీలకతీతంగా బీసీలు ఐక్యమత్యంతో బీసీల ఓటు బీసీలకే అనే నినాదంతో బీసీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక స్థానాలలో గెలిపించుకొని బీసీల రాజకీయ చైతన్యన్నీ చాటి చెప్పాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ రాష్ట్రంలోని బీసీలకు పిలుపునిచ్చారు. అగ్రకులాలకు చెందిన రాజకీయ నాయకులు అక్రమంగా కూడబెట్టిన డబ్బుతో బీసీల ఓట్లను తమ నోట్లతో కొనుగోలు చేసి బీసీ అభ్యర్థులని ఓడించాలని కుట్రలు చేస్తున్నారని,అత్యధిక జనాభా ఉండి కూడా అగ్రకులాల అభ్యర్థులు విసిరే ఎంగిలి మెతుకుల కోసం ఆశపడి వజ్రాయుధం లాంటి ఓటును అగ్రకులాలకు వేసి మోసపోవద్దని, బీసీల తలరాతలు మారాలంటే బీసీల ఓటు బీసీలకే వేసుకుని ఓటు మనదే సీటు మనదే అనే సూర్తితో ఎన్నికల్లో బీసీలంతా వ్యవహరించాలని ఆయన కోరారు.పెద్దపెల్లి గద్వాల జిల్లాలో 69 శాతం బీసీలు సర్పంచులు గా గెలిచారని జిల్లాలో ఆ జిల్లాలను ఆదర్శంగా తీసుకొని బీసీలు పెద్ద ఎత్తున సర్పంచులుగా గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య కుమ్మరి కుంట్ల సుధాకర్ దోనేటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నామని జగన్నాథం భీమనపల్లి రామయ్య సర్పంచులను ఘనంగా సన్మానించిన కంచుకట్ల సంపత్



**గట్టుప్పల్ వెలుతురు డిసెంబర్ 13:**
మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ మండల కేంద్రం సర్పంచిగా గెలిచిన నామని జగనాదం అదేవిధంగా నామాపురం గ్రామంలో సర్పంచ్ గా గెలిచిన బీమనపల్లి రామయ్య లను మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్, అదేవిధముగా కంచుకట్ల సుభాష్ రాష్ట్ర కన్వీనర్ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం మాదగాని గోపాల్ బీసీ నాయకులు గట్టుప్పల మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఎండి అబ్బాస్ ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా కంచుకట్ల సంపత్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న అభివ ృద్ధికి ఆకర్షితులై నియోజకవర్గంలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సర్పంచులను గెలిపించి బహుమతిగా ఇచ్చినామన్నారు. భవిష్యత్తులో గ్రామాల అభివ ృద్ధి ద్యేయంగా పెట్టుకొని గెలిచిన సర్పంచులు అహర్నిశలు ప్రజలకు సేవలు చేస్తార ని అన్నారు. ఈ సందర్భంగా గట్టుప్పల మండల హెడ్ క్వార్టర్ సర్పంచ్ నామని జగన్నాథం మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయిన మండలంలో వివిధ విభాగాలకు చెందిన ఆఫీసులను మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో తీసుకొచ్చి ఏర్పాటు చేస్తామని అన్నారు. మాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు మరియు మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో నామని జగన్నాథం సర్పంచ్, కంచుకట్ల సంపత్, మాధగాని, గోపాల్, కంచుకట్ల సుభాష్, భీమనపల్లి రామయ్య నామపురం సర్పంచ్, ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.


## లక్కాకుల కుటుంబానికి గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శ..



**కేసముద్రం వెలుతురు డిసెంబర్ 13:**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ని కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన లక్కాకుల సత్యనారాయణ తండ్రి లక్కాకుల ఐలయ్య 106 సంవత్సరాల వయోవ ృద్ధుడు ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న సమ్మిగౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఐలయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.. ఈకార్యక్రమంలో లక్కాకుల సత్యనారాయణ, వంశీ, అనిల్, అజయ్ తదితరులు పాల్గొన్నారుద

## ఫోటోగ్రాఫర్ కూర్ణ నగేష్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు..

**కేసముద్రం వెలుతురు డిసెంబర్ 13:**



కిష్టాపురం కేసముద్రం మున్సిపాలిటీ కి చెందిన కేసముద్రం మండలం సీనియర్ ఫోటో గ్రాఫర్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు కూర్ణ నగేష్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు..అనంతరం కూర్ణ నగేష్ ఫోటో కి పూలమాల వేసి నివాళి అర్పించి, వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు..

# కోడేరు లో వేడెక్కిన సర్పంచ్ ఎన్నికలు....!?

- కాంగ్రెస్ కాంగ్రెస్ రెబల్ మధ్య పోటీ....!
- ఢీ అంటే ఢీ అంటున్న చలపతి రావు వర్సెస్ మహేశ్వర్ రెడ్డి...!
- కొల్లాపూర్ లోనే కోడేరు ప్రత్యేకం కానుంది...!
- మంత్రి అండతో చలపతి రావ్... ఎంపీ అండతో మహేశ్వర్ రెడ్డి...!
- చలపతి రావ్ పై రామ్మోహన్ రావ్ ప్రభావం ప్లేస్ అయితే గెలుపు మైనస్ అయితే ఓటమి...!
- దొర పెత్తనం ఇంకెన్నేళ్ళు అనేవాళ్ళు మహేశ్వర్ రెడ్డి వైపు...!
- జూపల్లి తో సాన్నిహిత్యం వాళ్లు చలపతి రావు వైపు...!

**కొల్లాపూర్ వెలుతురు డిసెంబర్ 13, 2025:**
ప్రత్యేక కదనం అందిస్తున్న వెలుతురు కొల్లాపూర్ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో రాజకీయం ఒకెత్తు, కోడేరు గ్రామంలో ఒకెత్తు రామ్మోహన్ రావ్ ప్రభావంతో ఎన్నికలు ఢీ అంటే ఢీ అన్నట్టుగా ఉన్నాయి. గ్రామంలో చలపతి రావ్ పై విద్యావంతుడు అనేక మందికి విద్యాబుద్ధులు నేర్పిన గురువు గా ప్రభావం ఉన్నప్పటికీ రామ్మోహన్ రావ్ పై వ్యతిరేఖత చూపితే ఓటమి ఖాయం. ఒకవేళ ప్రజల్లో వ్యతిరేకం లేకుంటే గెలుపు ఖాయం. కొంత జూపల్లి ప్రచారంలో అన్నటువంటి మాటలు సైతం మొదట నిజం అనిపించినా తర్వాత చెడు ప్రచారం



మీ డాక్టర్ మురహరి బుద్ధారం
9441739988

అందుకుందని చర్చలు మొదలయ్యాయి. ఇదిలా ఉంటే మహేశ్వర్ రెడ్డిపై చాలా వరకు ఊరి ప్రభావం రెండు రకాల ధోరణి ఉంది. అది ప్లేస్ అయితే గెలుపు మైనస్ అయితే ఓటమి చవి చూసే ప్రమాదం ఉంది. ఒకవేళ మల్లు రవి ప్రభావం మహేశ్వర్ రెడ్డిపై కొనసాగితే గెలుపు ఖాయం అవ్వచ్చు. అనేది ప్రస్తుతం కొనసాగుతున్న చర్చ. అంటే ఇద్దరికీ గెలుపు చాలా దగ్గరగా ఉందనీ కావున సరియైన రీతిలో ప్రచారం కొనసాగిస్తే ప్రజల నుంచి వచ్చే స్పందన సైతం ఆదేరీతిలో ఉంటుందని కావున జూపల్లి వర్సెస్ మల్లు రవిల అంతర్గత వ్యవహార ప్రభావం ఈ గ్రామ పంచాయతీ ఎన్నిక ద్వారా తారాస్థాయిలో వెలుగుచూసే అవకాశం ఉందని కావున ప్రజలు ఎవరిని ద ృష్టిలో పెట్టుకొని ఓటు వేస్తారో రేపటి ఎన్నిక రసవత్తరంగా మారుతుందని అంచనా.

# గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

- ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..
- మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేయండి
- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుమ్మరి కుంట్ల స్వామి



**గుండాల డిసెంబర్ 13 (వెలుతురు):**
గ్రామాభివ ృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని, ప్రజలు ఆశీర్వదిస్తే అభివ ృద్ధి చేసి చూపించే బాధ్యత తనదేనని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కుమ్మరి కుంట్ల స్వామి అన్నారు. అనంతారం గ్రామంలో విస్త ృతంగా ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు. అనంతారం గ్రామంలో భారీగా అండర్ డ్రైనేజీ సమస్యలు ఉన్నాయి, వాటిని వెంటనే పరిష్కరిస్తానని. గ్రామంలో సోలార్ వీధిదీపాలను ఏర్పాటు చేస్తానని, గ్రామంలో యువతకు లైబ్రరీ భవనం నిర్మాణం చేపడతాను, గ్రామంలో ఉన్న రోడ్లను పూర్తిగా సిసి రోడ్లుగా మారుస్తానని, నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తానని, గ్రామంలో అర్హులైన వారికి పింఛన్ ఇప్పిస్తానని, యువతకు క్రీడా ప్రాంగణం నిర్మిస్తానని, మరియు వ్యాయామశాల, రేషన్ కార్డు లేని లబ్ధిదారులకు రేషన్ కార్డు ఇప్పిస్తానని అన్నారు. గ్రామ ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకుని,వాటి పరిష్కారానికి క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలపై ప్రత్యేక ద ృష్టి పెట్టి పనిచేస్తానన్నారు. మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు, గ్రామ పెద్దలు,యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# సిపిఐ (ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య మాతృ యోగం





**రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 13:**
మండలం కొమ్మాయిగూడెం గ్రామంలో సిపిఐ (ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య కు మాత ృ యోగం ఏర్పడింది. శనివారం ఉదయం పెంటయ్య మాత ృమూర్తి జల్లెల్ల పిచ్చమ్మ (80) వ ృద్ధాప్య అనారోగ్య కారణాలతో మ ృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ ఎం పార్టీ జిల్లా కార్యదర్శి మొహమ్మద్ జహంగీర్, కొమ్మాయిగూడెం గ్రామ సిపిఐ (ఎం) పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మారేపల్లి మల్లారెడ్డి ఆదివారం కొమ్మాయిగూడెం గ్రామంలోని పెంటయ్య నివాసంలో పిచ్చమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పమర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ పిచ్చమ్మ సిపిఐ(ఎం) పార్టీ ఉద్యమంలో కీలకంగా పనిచేశారని, కొడుకు పెంటయ్య చేసే ఉద్యమానికి ఆమె సంపూర? సహకారం అందించారని ఆయన తెలిపారు. ఆమె మరణం పార్టీకి, కుటుంబానికి తీరని లోటని ఆయన అన్నారు. నివాళు లర్పించిన వారిలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం, సిపిఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు మామిడి వెంకటరెడ్డి, నాయకులు గన్నేబోయిన విజయభాస్కర్, కందుల హనుమంతు, భావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు, కల్లూరి నగేష్, మునికుంట్ల లెనిన్, బోళ్ల వెంకన్న, గాద నరేందర్, సత్యం, రాసాల రమేష్, రాము, పులి బిక్షం, ఎర్ర కాటం, వెంకట్ రెడ్డి, అంతటి సత్తయ్య, పొట్లచెరువు నాగయ్య, ఎర్ర మహాలింగం, అంతటి నరసింహ, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన మాదరబోయిన పరమేష్ యాదవ్



**మునుగోడు వెలుతురు డిసెంబర్ 13:**
మండలంలోని కల్వకుంట్ల గ్రామ పరిధి వెంకటేశ్వర్ల గూడెంనకు చెందిన బండారు చంద్రయ్య శనివారం మ ృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఎం, బిఆర్ఎస్ నాయకులు బండారు చంద్రయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం బిఆర్ఎస్ మండల నాయకులు మాదరబోయిన పరమేష్ యాదవ్ తన వంతుగా రూ.5000/ రూపాయల ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట్ల గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సేవకై మీ ముందుకు వస్తున్నా.. ఆశీర్వదించండి

- అంబాలలో జక్కుల రాణమ్మ యాదయ్య ఇంటింటి ప్రచారానికి విపరీత స్పందన



**గుండాల, డిసెంబర్ 13 (వెలుతురు):**
అంబాల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ బలపరిచిన జక్కుల రాణమ్మ యాదయ్య శనివారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలిసి ఆమెకు గ్రామస్తుల నుండి మంచి ఆదరణ లభించింది. రాణమ్మ యాదయ్య మాట్లాడుతూ "అంబాల అభివ ృద్ధే నా లక్ష్యం.. గ్రామ సేవకై మీ ముందుకు వచ్చాను. ఆశీర్వదిస్తే గ్రామాన్ని ప్రగతి మార్గంలో నడిపిస్తాను" అన్నారు. ఆమె మాట్లాడుతూ గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు చేస్తానని యువతకు క్రీడా ప్రాంగణం నిర్మిస్తానని గ్రామంలోని గంగా దేవుని గుడి దగ్గర సీసీ రోడ్డు అభివ ృద్ధి గ్రామస్తుల సహకారంతో రోడ్లు వేయిస్తానని, మంచినీటి సమస్యలకు పూర్తి పరిష్కారం ప్రతి వీధికి అవసరమైన వీధిలైట్లు ఏర్పాటు చేస్తానని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి గ్రామ అభివ ృద్ధి పై ప్రత్యేక ద ృష్టి ప్రభుత్వ నిధులను పూర్తి పారదర్శకతతో వినియోగించడంపై హామీ "మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో నన్ను గెలిపించండి.అంబాల గ్రామ అభివృద్ధి నా బాధ్యత!" అని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు భారీగా పాల్గొని ఊరంతా ఎన్నికల వాతావరణాన్ని వేడెక్కించారు.

# అయ్యా...అమ్మ... మీ ఓటు నాకే

- ప్రచారంలో దూసుకుపోతున్న జేపల్లి సర్పంచ్ అభ్యర్థి కొర్రవత్ కవిత పవన్ నాయక్

వెలుతురు, చారకొండ డిసెంబర్ 13 : స్థానిక సంస్థల ఎన్నికల్లో.. అయ్యా, అమ్మా... నీ ఓటు నాకే అంటూ జేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కొర్రవత్ కవిత పవన్ నాయక్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. శనివారం జేపల్లి గ్రామ పరిధిలోని దొడ్లపల్లిలో వివిధ వార్డు లలో తన మద్దతు దారులతో కలిసి ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు దశాబ్దాల నుండి తమ వారసత్వంగా.. జేపల్లి గ్రామంలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజల సమస్యల్ని తీర్చడమే ప్రధాన కర్తవ్యంగా క ృషి చేస్తున్నానన్నారు. జేపల్లి గ్రామపంచాయతీ ప్రజల నుండి మంచి స్పందన ఉందని గ్రామస్తుల, అన్ని వర్గాల ప్రజల అండదండలు, సహకారం తో అదుతేం విజయం సాధిస్తానని చె ప్పారు. ఆయన వెంట 8మంది వార్డు మెంబర్ అభ్యర్థులు గ్రామస్తులు, యువ త, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## డివిజన్ ప్రజలందరికీ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించిన జీకే బి ఫౌండేషన్ సంస్థ, పుష్పగిరి కంటి ఆసుపత్రి

**- ముఖ్యఅతిథిగా హాజరైన హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 13:**
శనివారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ జీకే బి ఫౌండేషన్ సంస్థ కలిసి మరియు పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో డివిజన్లోని వెంకటేశ్వర కాలనీ కమ్యూనిటీ హాల్ లో డివిజన్ ప్రజలందరికీ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఎవరికైతే కాట్రాక్ట్ సంబంధిత సర్జరీ కూడా ఉచితంగా చేయడానికి మరియు ఉచిత అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాక్ సెరామిక్స్ ప్రారంభం





**సైనికాపురి,డిసెంబర్ 13 వెలుతురు:**
ఈశ్వరిపురి కాలనీ హైటెన్షన్ రోడ్, సైనికాపురి ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాక్ సెరామిక్స్ షోరూమ్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నాణ్యమైన సేవలతో వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించి వ్యాపార రంగంలో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంలో ఇటువంటి వ్యాపార సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, షాప్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 13 :**



సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గోస్కె సురేష్ అన్నారు. గ్రామంలో తాగునీటి మౌలిక సదుపాయాలు, రోడ్లు, నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేస్తానని చెప్పారు. శనివారం గ్రామంలోని వివిధ వార్డులలో తన మద్దతు దారులతో కలిసి కత్తెర గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచార కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ల సహకారంతో గ్రామాన్ని నారాయణఖేడ్ మండలంలోనే అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలుపుతానని చెప్పారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 13 :**
సంగారెడ్డి జిల్లా :- ఆశీర్వదించండి అభివృద్ధి అభివృద్ధి చేసి చూపిస్తానని నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి సౌజన్య సంగయ్య స్వామి అన్నారు. శనివారం ఆయన గ్రామస్తులతో కలిసి ముమ్మరంగా జుక్కల్ గ్రామం జుక్కల్ తండాలో ఎన్నికల ప్రచారం చేశారు. ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనకు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే అన్ని రంగాల అభివృద్ధి చేస్తానని చెప్పారు. ముఖ్యంగా గ్రామంలో రోడ్లు డ్రైనేజీ నీటి సరఫరా పకడ్బందీగా చేస్తానని హామీ ఇచ్చారు. యువకుడునైన తనను గెలిపిస్తే ప్రజలకు ఎల్లవేళలా స్థానికంగా గ్రామంలో అందుబాటులో ఉండి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

# తెలుగు సంప్రదాయ రుచులకు 'సంప్రీతి తెలుగు కిచెన్'

**కాప్రా సర్కిల్, డిసెంబర్ వెలుతురు :**
కాప్రా సర్కిల్ డా. ఏ ఎస్ రావు నగర్‌లోని రాధిక బస్‌స్టాప్ సమీపం, అణుపురం ఎస్ఎస్ హైట్స్ రెండో అంతస్తులో ఏర్పాటు చేసిన 'సంప్రీతి తెలుగు కిచెన్' ఫ్యామిలీ



రెస్టారెంట్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, స్థానిక ప్రజలకు



నాణ్యమైన భోజనాన్ని కుటుంబ వాతావరణంలో అందించాలనే లక్ష్యంతో 'సంప్రీతి తెలుగు కిచెన్' ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. తెలుగు సంప్రదాయ వంటకాల ఘనతను యువతకు, కుటుంబాలకు చేరువ చేయడంలో ఇటువంటి ప్రయత్నాలు దోహదపడతాయని పేర్కొన్నారు. వ్యాపారవేత్త మోనికా సింగం ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ రెస్టారెంట్ "తెలుగు సంప్రదాయ రుచుల సంబరం" అనే నినాదంతో ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలకు చెందిన ప్రత్యేక వంటకాలను అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



రాయలసీమ కారం, ఆంధ్ర వంటకాల పులుపు, తెలంగాణ గ్రామీణ రుచుల సమ్మేళనంగా ఇక్కడి వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని చెప్పారు. సంప్రదాయ వంట విధానాలు, స్థానికంగా లభించే తాజా పదార్థాలు, ప్రత్యేక మసాలాల వినియోగంతో వంటకాలు తయారు చేస్తున్నామని మోనికా సింగం తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. అతిథులు రెస్టారెంట్ యాజమాన్యాన్ని అభినందిస్తూ, వ్యాపారం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.

# జహీరాబాద్, మొగుడంపల్లి డీఆర్సీ సెంటర్లను సందర్శించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహణే లక్ష్యం...**

**ఎన్నికల విధుల సిబ్బందికి పలు సూచనలు...**

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 14:**
జిల్లా వ్యాప్తంగా 10 మండలాల్లో డిసెంబర్ 14న జరగనున్న రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ శనివారం జహీరాబాద్, మొగుడంపల్లి డీఆర్సీ సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధులకు వెళ్తున్న పోలింగ్ సిబ్బంది, రూట్ మొబైల్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలు ఫ్రీ అండ్ ఫెయిర్‌గా జరిగేందుకు జిల్లా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేసిందని తెలిపారు. డీఆర్సీ సెంటర్ నుంచి బయలుదేరినప్పటి నుంచి తిరిగి అక్కడికి చేరే వరకు పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సులకు పటిష్ట భద్రత కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న



అనంతరం అన్ని దారులలో 100 మీటర్ల దూరంలో వైట్ లైన్ లేదా సున్నపు ముగ్గు వేయించాలని, 100 మీటర్ల పరిధిలో ఎలాంటి ఎన్నికల ప్రచారాలు, నినాదాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే సీనియర్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. తొందరపాటు నిర?యాలతో పరిస్థితిని సంక్లిష్టం చేయరాదని, చట్టబద్ధంగా వ్యవహరించాల్సిన



అవసరం ఉందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు పోలీస్, రెవెన్యూ తదితర శాఖలతో సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అలాగే జిల్లా ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ పరితోష్ పంకజ్ కోరారు. ఈ తనిఖీల్లో జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, జహీరాబాద్ టౌన్ ఇన్‌స్పెక్టర్ శివలింగం తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# రెండో దశ గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా జరగాలి

**- ప్రజలకు జహీరాబాద్ రూరల్ పోలీసుల విస్తృత మార్గదర్శకాలు....**

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 13:**
నేడు జరగనున్న రెండో దశ గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీసులకు పూర్తి సహకారం అందించాలని జహీరాబాద్ రూరల్ పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు, గ్రూప్ తగాదాలు, ర్యాలీలు, అల్లర్లు జరగకుండా ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 163 భారతీయ నాగరిక సురక్షా సంహిత (144 %జతీ్రా.జ%) అమల్లో ఉంటుందని, నలుగురికి మించి గుంపులుగా ఉండరాదని స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ పూర్తిగా నిషేధమని తెలిపారు. ప్రతి ఓటర్ ఎటువంటి ఒత్తిడి లేకుండా తన ఇష్టమైన అభ్యర్థికి ఓటు వేయాలని, ఓటర్లను బెదిరించడం, బలవంతం చేయడం, ప్రలోభపెట్టడం వంటి చర్యలు నేరాలుగా పరిగణిస్తామని పేర్కొన్నారు. రెండో దశ గ్రామపంచాయతీ




ఎన్నికల ప్రచారం 12-12-2025 సాయంత్రం 5 గంటలతో ముగిసినందున, ఆ తరువాత ప్రచారం నిర్వహించడం పంచాయతీ రాజ్ చట్టం-2018 ప్రకారం నేరమని తెలిపారు. పోలింగ్ స్టేషన్ వద్ద ఓటు వేసే సమయంలో మొబైల్ ఫోన్లు, పార్టీ చిహ్నాలు, పార్టీ రంగు కండువాలు, ఇతర ప్రచార సాధనాలు తీసుకెళ్లరాదన్నారు. అలాగే పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఉండకూడదని, వాహనాలను 200 మీటర్ల దూరంలో రోడ్డుపక్కన పార్క్ చేయాలని సూచించారు. ప్రతి అభ్యర్థి తరపున 200 మీటర్ల దూరంలో ఒక చిన్న టెంట్, ఒక టేబుల్, రెండు కుర్చీలు కేవలం ఓటర్ స్లిప్పుల పంపిణీ కోసం మాత్రమే అనుమతిస్తామని, అక్కడ ఎలాంటి పార్టీ గుర్తులు, పాంప్లెట్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. ఓటర్లు క్యూలో నిలబడి శాంతియుతంగా ఓటు వేయాలని సూచించారు. రూ.50,000లకంటే ఎక్కువ నగదు తమ వెంట తీసుకెళ్లరాదని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారు లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా జహీరాబాద్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు.
ఎన్నికల ఫలితాల అనంతరం పోలీసుల అనుమతి లేకుండా సంబరాలు, బాణసంచా, ర్యాలీలు, భారీ సమావేశాలు నిర్వహించరాదని హెచ్చరించారు. ప్రజలందరూ ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ పోలీసులకు సహకరించి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందుకు రావాలని జహీరాబాద్ రూరల్ ఎస్ఐ యం. కాశీనాథ్ విజ్ఞప్తి చేశారు.

## మాల్గి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం

**- బిఆర్ఎస్ అభ్యర్థి బడక బసమ్మకు ఓటు వేయాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు పిలుపు**



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 13:**
సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం మాల్గి గ్రామంలో స్థానిక శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రచార సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి బడక బసమ్మ గుండప్పను ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీందర్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజీ పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్, మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి, మాజీ ఎంపీటీసీ శివానంద, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బడక రాజు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సిద్ధారెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు చెన్ను బేగం, ముజామిల్యా, మైనార్టీ నాయకులు అఖిల్ మియా, షకీల్, యువజన నాయకులు సంగమేష్, గోపాల్, సంజు, పండిత్ నవీన్, సిద్ధు, శ్రీకాంత్, మారుతి, మహేష్, ఆకాష్, మిథున్ రాజ్ తదితరులు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోండి

**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 13 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గంలో వివిధ మండలాల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. శనివారం ఆకుల లింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మొదటి విడత జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు భారీ ఎత్తున గెలిచారని కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను అమలు చేయుటకు వారధిలా వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,ఆకుల లింగాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి అన్నలదేశి రుక్మిణి హనుమండ్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






# మెస్సీ రాకతో కోల్‌కతాలో గందరగోళం

**- అభిమాన ఆటగాడి కోసం అభిమానుల రాక**
**- స్టేడియం వద్ద గొడవతో నిర్వాహకుడి అరెస్ట్**

**కోల్‌కతా, డిసెంబర్13( వెలుతురు):**
కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో శనివారం మధ్యాహ్నం అ÷-జ్గ÷ంటీనా ఫుట్‌బాల్ లెజెండ్ లియోనెల్ మెస్సీని సత్కరించే కార్యక్రమంలో పెద్ద గందరగోళం చెలరేగింది. ఈ కార్యక్రమంలో మెస్సీని చూడటానికి వేలాది మంది అభిమానులు గుమిగూడారు. కానీ వాళ్లు ఈ ఫుట్‌బాల్ స్టార్‌ను కనీసం చూడలేకపోవడంతో స్టేడియంలో పెద్ద గందరగోళం మొదలైంది. తమ అభిమాన స్టార్‌ను కలవ లేకపోవడంతో అభిమానులు కోపంతో స్టేడియంలో కుర్చీలు, వాటర్ బాటిల్స్ విసిరి పెద్ద గొడవ సృష్టించారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు మాట్లాడుతూ.. కేవలం మెస్సీని చూడటానికి రూ.5 వేల నుంచి రూ.25 వేల వరకు ఖర్చు చేసి టిక్కెట్లు కొనుగోలు చేశామని పేర్కొన్నారు. అయినప్పటికీ తాము తమ అభిమాన ఆటగాడిని ఒక్కసారి కూడా చూడలేకపోయినట్లు తెలిపారు. స్టేడియంలో చెలరేగిన గందరగోళం తర్వాత ఈవెంట్ నిర్వాహకుడు సతద్రు దత్తాను అరెస్టు చేసినట్లు లా అండ్ ఆర్డర్ అదనపు డైరెక్టర్ జనరల్ (ఎడిజి) జావేద్ షమీమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయనపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని, ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోందని అన్నారు. 14 ఏళ్ల తర్వాత మెస్సీ





భారతదేశానికి వచ్చారు. ప్రస్తుతం ఈ ఫుట్‌బాల్ స్టార్ 'గోట్ ఇండియా టూర్ 2025లో భాగంగా దేశంలోని పలు రాష్ట్రాలను సందర్శించనున్నారు. అందులో భాగంగా ఆయన మొదట సందర్శించిన రాష్ట్రం పశ్చిమబెంగాల్, అక్కడ అభిమానులు గొడవ సృష్టించిన తర్వాత ఈ టూర్ ఈవెంట్ మేనేజర్ సతద్రు దత్తాను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. సతద్రు దత్తా 'ఏ సతద్రు దత్త ఇనిషియేటివ్' బ్యానర్ కింద పని చేస్తున్నారు. ఆయన గతంలో పీలే, డియెగో మారడోనా, కాఫు వంటి దిగ్గజ ఫుట్‌బాల్ క్రీడాకారులతో భారతదేశంలో ఈవెంట్‌లు నిర్వహించారు. తాజాగా ఆయన కోల్‌కతాలోనే కాకుండా వివిధ నగరాల్లో మెస్సీ పర్యటనలను నిర్వహిస్తున్నారు. కోల్‌కతా తర్వాత, మెస్సీ హైదరాబాద్, ముంబై, ఢిల్లీలను సందర్శించనున్నారు.

## ఉప్పల్ స్టేడియాంలో కేరింతలు

**- ఆకర్షణగా అల్లు అయాన్, అర్హ**




**హైదరాబాద్,డిసెంబర్13( వెలుతురు):**
మెస్సీ మ్యాచ్ సందర్భంగా, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ వారసులు.. కుమారుడు అల్లు అయాన్ , కుమార్తె అల్లు అర్హ ఉప్పల్ స్టేడియంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తమ స్నేహితులతో కలిసి వచ్చిన ఈ అన్నాచెల్లెళ్లు అక్కడి వాతావరణాన్ని ఉల్లాసంగా మార్చేశారు. కెమెరాల కంట పడినప్పుడు, అయాన్ అక్కడున్న వారందరికీ ఉత్సాహంగా 'హాయ్' చెప్పారు. సరదాగా, తన చెల్లి అర్హ ముఖం కెమెరాకు కనిపించకుండా అయాన్ చెయ్యి అడ్డం పెట్టడం అందరి దృష్టిని ఆకర్షించింది. స్టేడియంలో ఉన్న వారితో ఈ అన్నాచె÷-లలెళ్లు కాసేపు సరదాగా మాట్లాడారు. ప్రస్తుతం ఈ క్యూట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది, అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో మెస్సీ కార్యక్రమం సందర్భంగా జరిగిన గందరగోళ పరిస్థితుల దృష్ట్యా, హైదరాబాద్ పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. ఉప్పల్ స్టేడియం పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కేవలం పాసులు ఉన్నవారిని మాత్రమే స్టేడియంలోకి అనుమతించారు. మ్యాచ్ దృష్ట్యా ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు, పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. మెస్సీ పర్యటన హైదరాబాద్‌లో క్రీడా , సామాజిక అంశాలలో ఒక మరపురాని రోజుగా నిలిచింది.

## సంక్రాంతి కానుకగా జనవరి12న మన శంకర వరప్రసాద్ గారు




**హైదరాబాద్,డిసెంబర్13( వెలుతురు):**
మన శంకర వరప్రసాద్ గారు చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అగ్ర కథానాయకులు చిరంజీవి, వెంకటేశ్ లను కలిపి ఒకే స్క్రీన్‌లో చూపించే అవకాశం తనకు దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని దర్శకుడు అనిల్ రావిపూడి అన్నారు. ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మన శంకర వరప్రసాద్ గారు'. నయనతార కథానాయిక. వెంకటేశ్ కీలక పాత్ర పోషించారు. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకొంటోంది. ఈ సందర్భంగా శనివారం చిత్రం విడుదల తేదీని ప్రకటించారు. ఈ ఈవెంట్ పెట్టడానికి ప్రధాన కారణం మూవీ విడుదల తేదీని ప్రకటించడమేనని, నిర్మాత సాహు గారపాటి అన్నారు. చిరంజీవిని తాము 30 ఏళ్ల క్రితం ఎలా చూశామో, అలానే డ్యాన్స్ చేశారని, నిజంగా ఫ్యాన్స్‌కు ఇది ఒక ఫీస్ట్‌లాంటి సినిమా అని తెలిపారు.

## బైకును ఢీకొన్న వాహనం

**- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం**

**మెదక్,డిసెంబర్13( వెలుతురు):**
జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట హైవేపై వెళు న్న బైక్ ని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తుంది. చనిపోయిన వారి వివరాలు.. కూర్మ లింగయ్య (45), సాయవ్వ(40), సాయిలు (18), మానస(8). మృతులు కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం మాగి గ్రామానికి చెందినవారిగా తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. రేపు (ఆదివారం) జరగబోయే రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి తమ స్వగ్రానికి వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయారు. గతంలో కూడా పెద్దశంకరంపేటలో రోడ్డు ప్రమాదాలు జరిగినట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

**- ఎపిపై కేంద్రానికి తెలంగాణ ఫిర్యాదు**

**హైదరాబాద్, డిసెంబర్13( వెలుతురు):**



ఎపి చేపట్టనున్న నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దని తెలంగాఱ కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు లేఖను రాసింది. కృష్ణా, గోదావరి నీటి కేటాయింపులు, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు కోరుతూ కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుకు తెలంగాణ జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తున్న నల్లమల సాగర్ ప్రాజెక్టు, ఆల్మట్టి డ్యాం కోసం కర్ణాటక చేపడుతున్న భూ సేకరణకు అనుమతులు నిరాకరించాలని కోరారు. గోదావరి నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం కొత్తగా నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమవుతోందని, ఇది బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఉందని లేఖలో పేర్కొన్నారు. గతంలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించగా.. ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర అటవీ, పర్యావరణశాఖ తిరస్కరించినట్లు గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టు స్థానంలో తాజాగా నల్లమల సాగర్ నిర్మాణానికి డీపీఆర్ తయారీ కోసం ఏపీ సర్కారు టెండర్ నోటీసు విడుదల చేసిందని పేర్కొన్నారు. 2026-2031 సంవత్సరాలకు తెలంగాణలోని ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి, నారాయణ్‌పేట్-కొడంగల్ లిఫ్ట్, సీతారామ లిఫ్ట్, పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్, ముక్తేశ్వర్ లిఫ్ట్, మోడికుంట వాగు, చనక-కొరాట ప్రాజెక్టులకు పీఎంకేఎస్‌వై-ఏఐబీపీ కింద నిధులు కేటాయించాలని ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. కృష్ణా ట్రైబ్యునల్-2 విచారణ త్వరగా పూర్తి చేసి.. ఈ ప్రాజెక్టులకు అనుమతులివ్వాలని కోరారు. పాలమూరు -రంగారెడ్డి తొలిదశ, సమ్మక్క-సారక్క ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఇప్పటికే కేంద్ర జలసంఘానికి అందించామని తెలిపారు. ఈ రెండు ప్రాజక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి రాసిన లేఖను రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా.. జలశక్తి కార్యదర్శికి అందజేశారు.

## కంభంలో సపందన ఫైనాన్స్‌పై ఆగ్రహం

**- మోసపూరిత విధానాలపై ఖాతాదారుల ఆందోళన**

**ఒంగోలు, డిసెంబర్13( వెలుతురు):**
ప్రకాశం జిల్లాలోని కంభం పట్టణానికి చెందిన స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ నిర్వాకం వల్ల అనేక మంది వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సంస్థ మోసపూరిత కార్యకలాపాలపై ఆగ్రహించిన బాధితులు, సంస్థ ఉద్యోగులతో వాగ్వాదానికి దిగి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. పలువురు బాధితులు దాదాపు 16 నెలల క్రితం తమ కుటుంబ అవసరాల కోసం ఈ సంస్థలో రుణాలు తీసుకున్నారు. వారు క్రమం తప్పకుండా తమకు కేటాయించిన లీడర్‌కు ఈఎంఐలు చెల్లిస్తూ వచ్చారు. అయితే, ఇటీవల మళ్లీ ఆర్థిక అవసరాల నిమిత్తం సంస్థను లోన్ అడిగేందుకు వెళ్లిన బాధితులకు ఊహించని షాక్ తగిలింది. పాత లోన్ సరిగ్గా చెల్లించలేదని, అందువల్ల కొత్త లోన్ మంజూరు కుదరదని సంస్థ సిబ్బంది చెప్పడంతో బాధితులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తాము సకాలంలో చెల్లింపులు చేసినప్పటికీ, సంస్థ ఉద్దేశపూర్వకంగా తప్పుడు రికార్డులు సృష్టించి తమకు కోర్టు నోటీసులు కూడా పంపిందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఈ సంస్థ మోసం కారణంగా తమ సిబిల్ స్కోరు పూర్తిగా దెబ్బతిందని, భవిష్యత్తులో ఇతర బ్యాంకులలో రుణాలు పొందే అవకాశం లేకుండా పోయిందని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 15 మందికి పైగా ఇదే తరహాలో మోసానికి గురైనట్లు బాధితులు తెలుపుతున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికైనా స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ సంస్థ యాజమాన్యం స్పందించి, తమకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది, వెంటనే న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

## తెలంగాణకు నాలుగు కొత్త కేంద్రీయ విద్యాలయాలు

**హైదరాబాద్, డిసెంబర్13( వెలుతురు):**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్.. దేశవ్యాప్తంగా కొత్తగా 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణకు నాలుగు (4) కొత్త కేంద్రీయ విద్యాలయాలు మంజూరయ్యాయి. ఈ కొత్త పాఠశాలలు భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జగిత్యాల (చెల్గల్), వనపర్తి (నాగవరం) జిల్లాల్లో ఏర్పాటు కానున్నాయి. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన కేంద్ర విద్యా ప్రమాణాలు అందుబాటులోకి రానున్నాయి.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం దేశవ్యాప్తంగా పలు కీలక నిర?యాలకు ఆమోదం తెలిపింది. ఈ నిర?యాలలో అత్యంత ముఖ్యమైనది.. దేశవ్యాప్తంగా కొత్తగా 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం తెలపడం. ఈ ప్రతిపాదనలో భాగంగా.. తెలంగాణ రాష్ట్రానికి నాలుగు (4) కొత్త కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేస్తూ కేంద్రం అదనపు చేయూతను అందించింది. ఈ వివరాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విన్ వైష?వ్ మీడియాకు వెల్లడించారు. తెలంగాణలో ఇప్పటికే ఉన్న 35 కేంద్రీయ విద్యాలయాలకు ఈ నాలుగు కొత్త పాఠశాలలు తోడవడంతో, రాష్ట్రంలో మొత్తం కేంద్రీయ విద్యాలయాల సంఖ్య 39కి చేరుకుంది. ఈ కొత్త విద్యాలయాలు ముఖ్యంగా వెనుకబడిన, మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కొత్త కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు కానున్న ప్రాంతాలు, వాటి ప్రయోజనాలు ఇలా ఉన్నాయి. అందులో ఒకటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం పరిధిలో ఉంది. ఇక్కడ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక విద్యార్థులకు, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల వారికి మెరుగైన ప్రాథమిక, సెకండరీ స్థాయి విద్య అందుబాటులోకి వస్తుంది. మరొక కేంద్రం ములుగు జిల్లా పరిధిలో ఏర్పాటు. ఇది గిరిజన ప్రాంతం కావడంతో.. ఇక్కడి విద్యార్థులకు కేంద్ర విద్యా ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన విద్య లభిస్తుంది. జగిత్యాల జిల్లా - చెల్గల్, వనపర్తి జిల్లా - నాగవరం శివార్ లో కూడా వీటిని ఏర్పాటు చేయనున్నారు. కేంద్రీయ విద్యాలయాల మంజూరుతో పాటు.. గత రెండు సంవత్సరాలుగా తెలంగాణలో విద్యా రంగం బలోపేతం కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవల భారీగా నిధులను కేటాయించింది. నూతన విద్యా విధానానికి అనుగుణంగా తెలంగాణలో పీఎం-శ్రీ పాఠశాలల అభివ ృద్ధికి కూడా కేంద్రం నిధులు మంజూరు చేయగా.. దీని ద్వారా కేంద్ర విద్యా సంస్థల విస్తరణ ద్వారా, విద్యార్థులు తమ సొంత ప్రాంతాల్లోనే మెరుగైన ఉపాధి అవకాశాలకు మార్గం సుగమం అవుతుంది. ఇవి కాకుండా.. కేంద్ర కేబినెట్ సమావేశంలో 2027 జనగణన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు వంటి కీలక నిర?యాలపై కూడా చర్చించారు.

## ఇండిగో వ్యవహారం వెనుక కుట్ర...

**న్యూఢిల్లీ, డిసెంబర్13( వెలుతురు):**
ఇండిగో సంస్థకు సంబంధించిన విమానాలు అర్థంతరంగా ఆగిపోవడం మనదేశంలో తీవ్ర కలవరాన్ని కలిగించాయి.. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు విమానాశ్రయాలకు పరిమితమయ్యారు. ఉన్నట్టుండి విమానాలు ఆగిపోవడంతో ప్రయాణికులు నరకం చేశారు.. వాస్తవానికి విమానాలు ఆగిపోవడం మన దేశ చరిత్రలో ఇదే తొలిసారి.. ప్రక ృతి విపత్తులు చోటు చేసుకున్నప్పుడు.. ఇతర సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు విమానాలను నిలిపివేస్తారు. కానీ ఎటువంటి కారణాలు లేకుండానే ఇండిగో సంస్థ విమానాలు ఆపివేయడం దేశవ్యాప్తంగా ఇబ్బందికరమైన వాతావరణాన్ని కలిగించింది. విమానాలు ఆగిపోవడం వెనక టర్కీ దేశం పాత్ర అనుమానాస్పదంగా కనిపిస్తోందని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇండిగో సంస్థకు టర్కిస్ ఎయిర్ లైన్స్ తో విస్త ృతమైన కోడ్ షేర్ బాండింగ్ ఉంది. టర్కిస్ ఎయిర్లైన్స్ ను నేరుగా టర్కీ ప్రభుత్వమే నియంత్రిస్తోంది. కొన్ని సంవత్సరాలుగా భారత్, టర్కీ మధ్య అంత గొప్పగా సంబంధాలు లేవు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ కు టర్కీ బహిరంగ మద్దతు పలికింది. దీంతో భారతీయ కంపెనీలు టర్కీని బహిష్కరించాయి.. అంతేకాదు టర్కీ అధ్యక్షుడి కుమార్తెకు ప్రయోజనం కలిగించే సెలెబి ఏర్పోర్ట్ సర్వీసెస్ కాంట్రాక్టు ను భారత రద్దు చేసింది. అహ్మదాబాదులో ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురికావడానికి ముందు మనదేశంలో టర్కీ దేశానికి చెందిన విమానాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అహ్మదాబాద్ ప్రమాదం తర్వాత ప్రజలు సహజంగానే ఎయిర్ ఇండియా వైపు ద ృష్టిస్తారించారు. ఈ కుట్ర అనేక రకాలుగా మలుపులు తిరిగింది.. పుతిన్ మనదేశంలో పర్యటిస్తున్నప్పుడే పశ్చిమ దేశాలు సరికొత్త వ్యూహాలు అవలంబించాయి.. అయితే ఈ వ్యవహారం వెనుక టర్కీ మాత్రమే కాకుండా, ఇంకా చాలా దేశాలు ఉన్నాయని తెలుస్తోంది. 2020లో ట్రంప్ భారత్లో పర్యటిస్తున్నప్పుడు సిఏఏ వ్యతిరేక నిరసనలు ఎలా అయితే వ్యక్తమయ్యాయో.. పుతిన్ భారతలో పర్యటిస్తున్నప్పుడు కూడా పశ్చిమ దేశాలు అదే విధంగా అసౌకర్యానికి గురయ్యాయి. ప్రస్తుతం మన దేశంలో పెళ్లిళ్లు, ఇతర వేడుకలు విస్త ృతంగా జరుగుతూ ఉంటాయి. ఈ మార్కెట్ మొత్తాన్ని స్తంభింప చేయడానికి ఈ విధమైన కుట్రలకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. ఈ సంక్షోభానికి ఇండిగో సంస్థలో ఉన్న అంతర్గత బలహీనతలు కూడా ఒక కారణమని తెలుస్తోంది. పౌర విమానయాన శాఖ పైలెట్ ల విశ్రాంతి సమయాన్ని పెంచింది.. ఈ నిబంధనలను 2024 జనవరిలో విడుదల చేసింది. అయితే వీటిని ఇండిగో సంస్థ మాత్రం పాటించలేదు.. సొంత పైలెట్ అకాడమీ ఉన్నప్పటికీ సకాలంలో పైలెట్లను ఇండిగో సంస్థ నియమించుకోలేదు. ఇండిగో సంస్థలో గంగువాల్ కుటుంబం తమ వాటాలను నిరంతరం విక్రయించుకునే పనిలో పడింది. అందులో వాటాలను పశ్చిమ దేశాలకు చెందిన బ్యాంకులు కొనుగోలు చేశాయి. అందువల్లే ఇటీవల విమానాలను తెలివిగా నిలిపివేశాయి. ప్రభుత్వం పైలెట్ల విశ్రాంతి సమయాన్ని.. రాత్రి కాలంలో ఆపరేషన్ల నియమాలను అత్యంత కఠిన తరం చేసింది. దీంతో రోజుకు 2300 విమానాలను నడిపే ఇండిగో సంస్థ మీద విపరీతమైన ఒత్తిడి పడింది. పైలెట్లు విమానాలు నడపడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ.. కంపెనీ కావాలనే విమానాలను నిలిపివేసిందని తెలుస్తోంది. పలువురు పైలెట్లు విజిల్ బ్లోయర్లుగా ముందుకు వచ్చి ఈ నిజాలను వెల్లడించారు.

## మెస్సీ కోసం హనీమూన్ క్యాన్సిల్

**- యువతి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్**

**కోల్‌కతా, డిసెంబర్13( వెలుతురు):**
భారత ఫుట్‌బాల్ అభిమానులు ఎంతోగానో ఎదురుచూస్తోన్న రోజు రానే వచ్చింది. అ÷-జ్గ÷ంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి ఇండియాలో అడుగుపెట్టాడు. 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' పేరుతో సాగనున్న ఈ పర్యటనలో భాగంగా.. మెస్సి కోల్‌కతా చేరుకున్నాడు. కోల్‌కతా అంతా ఇప్పుడు అంతా మెస్సి జపమే చేస్తోంది. 2011 తర్వాత ఈ స్టార్ ఆటగాడు ఇక్కడికి రావడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో అభిమానులంతా భారీ ఎత్తున ఇప్పటికే స్టేడియానికి చేరుకున్నారు. ఇందులో ఓ లేడీ ఫ్యాన్ మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గత శు క్రవారమే నాకు పెళ్లి అయింది. మెస్సి ఇక్కడికి వస్తున్నాడని తెలిసి.. పట్టరాని సంతోషంలో మునిగిపోయాం. ఈరోజు మా హనీమూన్ షెడ్యూల్ ఉంది. కానీ మెస్సిని చూడటం కోసం మా హనీమూన్ రద్దు చేసుకున్నాం. నేను, నా భర్త మెస్సిని చూడటం కోసం ఈ నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటికే ఇక్కడికి వచ్చి దాదాపు రెండు గంటలైంది. మరికొద్ది సేపట్లో మెస్సిని చూడబోతున్నాం. ఇది జీవితంలో ఒకే ఒక్కసారి వచ్చే అవకాశం. హనీమూన్‌కి ఎప్పుడైనా వెళ్లొచ్చు.. అందుకే మెస్సిని చూసే అవకాశాన్ని చేజార్చుకోవాలని అనుకోలేదు' అని ఓ మహిళ మెస్సిపై తన అభిమానాన్ని వివరించింది. చాలా మంది అభిమానులు మెస్సిన చూడటం కోసం ఎంతో ఆసక్తిగా, ఉత్సుకతతో ఎదురుచూస్తున్నారు. ఒక్కొక్కరు తమ అభిమానాన్ని ఒక్కో రకంగా వెల్లడిస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## అమరావతిలో భూమిలేని నిరుపేదలకు పెన్షన్లు

**- 4,929 మంది పింఛన్ల పునరుద్ధరణకు త్రిసభ్య కమిటీ నిర్ణయం**

**అమరావతి, డిసెంబర్13( వెలుతురు):**
రాజధాని అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్లు ఇవ్వటానికి సీఆర్‌డీఏ చర్యలు చేపట్టింది. త్రిసభ్య కమిటీ సమావేశంలో 4,929 మంది పింఛన్ల పునరుద్ధరణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిర్ణయం మేరకు అర్హులైన వారికి నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వటానికి సీఆర్డీఏ ఏర్పాట్లు చేస్తోంది. రాజధానికి భూసమీకరణ జరిగిన సమయంలో భూమిలేని పేదలకు ఉపాధికి ఇబ్బంది లేకుండా పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అప్పట్లో 4,929 మంది పేదలు పెన్షన్లు తీసుకునేవారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజధాని పనులు నిలిపివేయటంతో పాటు.. పేదలకు పెన్షన్లు రద్దు చేసింది. ఇప్పుడు వారందరికీ పునరుద్ధరించేందుకు సీఆర్డీఏ దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. గ్రామాల్లోని సీఆర్‌డీఏ కార్యాలయాల్లో పెన్షన్ దరఖాస్తులు ఇవ్వాలని కమిషనర్ కన్నబాబు ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామసభల సమయంలోనూ అర్జీలు సమర్పించవచ్చన్నారు. భూమి లేని పేదలకు న్యాయం చేస్తామని కమిషనర్ కన్నబాబు తెలిపారు.

# వేములవాడలో నకిలీ నోటు కలకలం

**- మహిళా సంఘం సభ్యులకు చేరిన నోటు**



**రాజన్నసిరిసిల్ల,డిసెంబరు13 ( వెలుతురు):**
వేములవాడ పురపాలక సంఘం పరిధిలోని పొదుపు మహిళా సంఘాల్లో నకిలీ నోటు కలకలం సృష్టించింది. బ్యాంకు నుంచి వడ్డీ లేని రుణాలు పొందిన మహిళా సంఘాలు తీసుకున్న రుణాలను ప్రతి నెల చెల్లించాల్సి ఉంటుంది. అయితే నగదు చెల్లించే క్రమంలో సభ్యుల నుంచి వస్తున్న 500 రూపాయల నోట్ల వ్యవహారం ప్రస్తుతం మహిళా సంఘాల ప్రతినిధులకు భయాందోళన గురిచేస్తోంది. వేములవాడ పట్టణంలోని ఓ మహిళా పొదుపు సంఘానికి చెందిన సభ్యులు సంబంధిత టీం లీడర్ కు నగదు అప్పగించారు. సంఘం సభ్యుల నుంచి అందిన మొత్తం నగదును శుక్రవారం బ్యాంకు వద్దకు వెళ్లి ఖాతాలో జమ చేసేందుకు వెళ్లగా నకిలీ నోటు వ్యవహారం వెలుగు చూసింది. అయితే 500 రూపాయల నకిలీ నోట్ రావడంతో ఒక్కసారిగా సభ్యురాలు ఆందోళన గురైంది. గతంలోనూ ఇప్పటికే రెండుసార్లు నకిలీ నోటు రాగా తనకు మూడోసారి కూడా అదే నకిలీ నోట్ రావడంతో సభ్యురాలు సభ్యుల నుంచి నగదు సేకరించేందుకు భయాందోళన గురవుతున్నారు. ఇకపై ప్రతినెలా చెల్లించాల్సిన నగదును నేరుగా ఒకరోజు మాత్రమే ఇవ్వాలని అది కూడా, బ్యాంకు సమయం ఉన్నప్పుడే ఇవ్వాలని సంఘంలోని మహిళలకు సూచించినట్టు తెలిసింది. వేములవాడ పట్టణంలోని మహిళా పొదుపు సంఘాలలో నకిలీ నోట్ల వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది.

# కూకట్‌పల్లిలో నవ వధువు ఆత్మహత్య

**- ప్రొద్దుటూరు చెందిన చందనజ్యోతిగా గుర్తింపు**

**హైదరాబాద్, డిసెంబరు13 ( వెలుతురు):**
హైదరాబాద్ కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మూసాపేట్ లో నవ వధువు ఆత్మహత్యకు పాల్పడింది. ఏపీలోని ప్రొద్దుటూరుకి చెందిన చందన జ్యోతికు కొత్తగూడెంకు చెందిన యశ్వంత్ కు మూడు నెలల క్రితం వివాహమైంది.. యశ్వంత్ ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు.. ఇరువురు కలిసి మూసాపేట్ లో నివాసం ఉంటున్నారు.. కొద్ది రోజుల నుంచి ఇరువురి మధ్య గొడవలు జరుగుతూనే ఉండటంతో చందన జ్యోతి మనస్తాపానికి గురైంది. గత రాత్రి బెడ్ రూమ్ లోకి వెళ్లి తలుపులు వేసుకుని చందన జ్యోతి ఆత్మహత్యకి పాల్పడింది.. భర్త యశ్వంత్ 108కి ఫోన్ చేశాడు. స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న కూకట్‌పల్లి పోలీసులు తెలిపారు.

# విశాఖపట్టణం అభివృద్ధిక పెద్దపీట

**- 9 జిల్లాలతో కలిపి ఎకనమిక్ జోన్ ఏర్పాటు**

**- వచ్చే నెలలో వైజాగ్ బీచ్ ఫెస్టివల్**

**- మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వెల్లడి**



**విశాఖపట్టణం, డిసెంబరు13 ( వెలుతురు):**
విశాఖపట్నం అంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకమైన అభిమానం ఉందని మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి వెల్లడించారు. అలాగే వచ్చే నెలలో వైజాగ్ బీచ్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఈ ఫెస్టివల్ ద్వారా పర్యాటక రంగానికి ఊపునివ్వడంతో పాటు, విశాఖను అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఉత్తరాంధ్రను ఆర్థికంగా బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ జిల్లా వరకు విస్తరించిన తొమ్మిది జిల్లాలను కలుపుకుని విశాఖ ఎకనామిక్ రీజియన్‘ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మంత్రి తెలిపారు. ఈ ఎకనామిక్ రీజియన్ ద్వారా పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు చెప్పారు. నిన్న విశాఖ పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే నిర్వహించి, అభివృద్ధి అవకాశాలపై సమీక్ష చేశారని మంత్రి పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమైన మంత్రులతో కలిసి ప్రత్యేక స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తొమ్మిది జిల్లాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, దశలవారీగా అమలు చేయనున్నట్లు మంత్రి డోల బాల వీరంజనేయ స్వామి స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన అజెండా అని ఆయన పేర్కొన్నారు మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి.

# ఉపాధి హామీ పథకం పేరు మార్పులో ఆంతర్యమేమిటో


**- దండగమారి ఖర్చు తప్ప మరోటి లేదు: ప్రియాంక**


**న్యూఢిల్లీ, డిసెంబరు13 ( వెలుతురు):**
మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ గ్రాంటీ యాక్ట్ (ఎంజిఎన్ఆర్ఇజిఎ) పేరును పూజ్య బాపు గ్రామీణ ఉపాధి పథకంగా పేరు మార్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ తప్పుపట్టారు. తాజాగా ఈ చట్టం పేరు మార్పుకు సంబంధించిన నివేదికపై కాంగ్రెస్ నేత ప్రియాక గాంధీ శనివారం స్పందించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎ పేరును మార్చే పక్రియ కోసం ప్రభుత్వ నిధులు ఖర్చవుతాయి. ఇది అనవసరమైన పక్రియ అని ఆమె కేంద్రాన్ని విమర్శించారు. ఈ విషయంపై మీడియాతో మాట్లాడుతూ.. 'ఎంజిఎన్ఆర్ఇజిఎ పేరు మార్చడం వెనుక ఉన్న ఆలోచనలేంటో నాకర్థం కాలేదు. మొదట మహాత్మాగాంధీ పేరు పెట్టారు. ఇప్పుడు ఆ పేరును మార్చాలని ప్రయత్నిస్తున్నారు. ఈ పేరు మార్చే పక్రియ కోసం చాలా ప్రభుత్వ నిధుల్ని ఖర్చు చేయాల్సి ఉంది. కార్యాలయాల నుండి, స్టేషనరీ వరకు.. ఇలా ప్రతిదానికీ పేరు మార్చాలి. ఇది ఖర్చుతో కూడుకున్న పక్రియ. అనవసరంగా ఇలా చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి? నాకు అర్థం కాలేదు అని ఆమె కేంద్రాన్ని ప్రశ్నించారు.

# పంచాయితీల్లో పట్టు నిరూపించుకున్న గులాబీ

**- మూడో స్థానానికి పరిమితమైన కమలం**

**- ఇండిపెండెంట్ల కంటే తక్కువ స్థానాలు**





**హైదరాబాద్, డిసెంబరు13 ( వెలుతురు):**
అంత అన్నారు. ఇంత అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా అంతా తమదే అన్నారు. ఢిల్లీలో అధికారంలో ఉండి..రాష్ట్రస్థాయిలో 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు, పైగా ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నా..పంచాయతీ పోరులో మాత్రం సత్తా చాటడంలో కమలం లెక్కలు తారుమారయ్యాయట. ఫస్ట్ ఫేజ్ సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ ఒకటి అనుకుంటే రిజల్ట్ మరోలా వచ్చిందన్న టాక్ వినిపిస్తోంది. మెజారిటీ గ్రామ పంచాయతీల్లో బీజేపీ మద్దతు ఇచ్చిన సర్పంచ్ అభ్యర్థులు అసలు బరిలోనే లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేసిందట.కొన్ని చోట్ల పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థులు పోటీలో ఉన్నా..పదుల సంఖ్యలోనే ఓట్లు రావడం కూడా చర్చకు దారితీస్తోంది. మరి కొన్నిచోట్ల బీజేపీ సానుభూతిపరులు, కార్యకర్తలు, హిందుత్వవాదుల ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ నాయకత్వ లోపంతోనే సర్పంచ్ పదవులను గెలుచుకోలేకపోయామని క్యాడర్ మదనపడుతోందట. పల్లెల్లో పార్టీ బలపడేందుకు ఉపయోగపడే వార్డు మెంబర్, సర్పంచ్ ఎన్నికలను బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు అంత సీరియస్ తీసుకోలేదని అసంత ృప్తితో రగిలిపోతున్నారట.మామూలుగా అయితే లోకల్ బాడీ ఎన్నికల్లో అధికార పార్టీదే అప్పర్ హ్యాండ్ ఉంటుంది. అందుకు తగ్గట్లే ఫస్ట్ ఫేజ్ సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులు గెలిచినట్లు స్పష్టం అవుతోంది. అయితే సర్పంచ్ ఎన్నికలను బీఆర్ఎస్ లైట్ తీసుకున్నప్పటికీ సెకండ్ ప్లేస్ నిలవడంతో గులాబీ లీడర్లు హ్యాపీగా ఫీల్ అవుతున్నారట.లోకల్ లీడర్లు, బీఆర్ఎస్ క్యాడర్ ఫైట్ చేసి గెలిస్తేనే రెండోస్థానంలో నిలిచామని..పార్టీ పరంగా తాము సీరియస్‌గా తీసుకుని..ప్రచారం, అభ్యర్థుల ఎంపిక మిగతా విషయాలన్నింటిపై ఫోకస్ పెడితే..తమకు కూడా అధికార పార్టీతో సమానంగా ఫలితాలు వచ్చేవని లెక్కలు వేసుకుంటోందట కారు పార్టీ. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామేనని ప్రజలు తీర్పు ఇచ్చారని కూడా బీఆర్ఎస్ లీడర్లు చెప్పుకోవడం ఆసక్తికరంగా మారింది. ఇక ఎటొచ్చి బీజేపీ పరిస్థితే గమ్మత్తుగా తయారైందట. కనీసం థర్డ్ ప్లేస్‌లో కూడా నిలవకపోవడం ఆ పార్టీకి మింగుడు పడటం లేదట.ఇండిపెండెంట్ల కంటే బీజేపీ గెలిచిన స్థానాలు చాలా తక్కువగా ఉండటం చర్చనీయాంశంగా మారింది. 8 మంది ఎంపీలు, 8 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కూడా..మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో..కమలం పార్టీ చెప్పుకోదగ్గ ఫలితాలు రాబట్ట లేకపోయిందట. తమ నియోజకవర్గాల్లో పట్టు కోసమైనా..ఎంపీలు, ఎమ్మెల్యేలు గట్టి ప్రయత్నం చేయలేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏదో పోటీలో పెట్టామంటే పెట్టాం అన్నట్లుగా పెద్దగా ఫోకస్ చేయలేదట. పార్టీ సానుభూతిపరులే కొన్ని చోట్ల పట్టుబట్టి గెలిచారని..పార్టీ పరంగా, లీడర్ల పరంగా పంచాయతీ ఎన్నికలపై ప్రత్యేక వ్యూహరచన అమలు చేసిందే లేదని క్యాడర్ తీవ్ర అసంత ృప్తితో ఉందట.ఇలా అయితే వచ్చే ఎన్నికల్లో ఇప్పుడు ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా మళ్లీ గెలవడం కష్టమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారట. సర్పంచ్ ఎన్నికలనే లైట్ తీసుకుంటే.. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలతోపాటు GHMC, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ సింబల్ ఉంటుంది. అప్పుడు అధికార కాంగ్రెస్ ఎలాగూ సీరియస్‌గా తీసుకుంటుంది. ఆ పార్టీకి ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికార యంత్రాంగం అంతా అడ్వాంటేజ్‌గా ఉంటుంది. ఇక బీఆర్ఎస్‌కు ఇప్పటికీ క్యాడర్ బలంగా ఉంది.ప్రతిపక్ష పాత్ర పోషించడంలో ఆ పార్టీ నేతలు కీలకంగా వ్యవహరిస్తుండటంతో..కారు పార్టీ ఎంపీటీస, జడ్పీటీసీ ఎన్నికలపై ధీమాగా ఉందట. ఇక బీజేపీ స్టేట్ చీఫ్ రామ్‌చందర్‌రావుకే రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు అతిపెద్ద సవాల్‌గా మారాయన్న టాక్ నడుస్తోంది. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం అని ప్రూవ్ చేయాలంటే..సెకండ్ ప్లేస్‌లో అయినా నిలవకపోతే..రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అనుకున్న ఫలితాలు సాధించడం కష్టమన్న భావనలో ఉన్నారట కమలం పార్టీ కార్యకర్తలు.

# మంత్రిపదవిపై దానం కన్ను...



**హైదరాబాద్, డిసెంబరు13 ( వెలుతురు):**
ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ రాజకీయమే వేరు. ఎక్కడ అధికారం ఉంటే ఆయన అక్కడుంటారనేది పొలిటికల్ సర్కిల్స్లో పాటు..పబ్లిక్ టాక్. ఆ చర్చకు తగ్గట్లే2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి గెలిచిన దానం నాగేందర్..కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే కారు పార్టీకి గుడ్ బై చెప్పి హస్తం పార్టీలో చేరిపోయారు. ఆ తర్వాత లోక్సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ కూడా చేశారు దానం. కానీ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమిపాలవ్వడంతో దానం నాగేందర్కు కాంగ్రెస్ పార్టీ పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదన్న చర్చ జరుగుతూ వస్తోంది. ఇదే సమయంలో పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు సీరియస్గా రియాక్ట్ కావడంతో ఇప్పుడు స్పీకర్ కఠిన నిర?యం తీసుకోబోతున్నారని అంటున్నారు. మిగతవారి సంగతి ఎలా ఉన్నా దానం నాదేంగర్పై మాత్రం కచ్చితంగా అనర్హత వేటు పడుతుందన్న టాక్ వినిపిస్తోంది.పార్టీ ఫిరాయింపు ఎపిసోడ్లో దానం నాగేందర్పై అనర్హత వేటు పడితే నిబంధనల ప్రకారం..ఇమిడీయేట్గా ఆయన మళ్లీ పోటీ చేసే అవకాశం ఉండదని న్యాయ నిపుణులు చెబుతున్న మాట. అందుకే పార్టీ ఫిరాయింపులపై స్పీకర్ నిర?యం తీసుకునేలోపే దానంతో రాజీనామా చేయిస్తారన్న చర్చ జరిగింది. కానీ కాంగ్రెస్ అధిష్టానం ఏ నిర?యం తీసుకోకపోవడంతో దానంలో టెన్షన్ మొదలైందట. అనర్హత వేటు నుంచి తప్పించుకోవడానికి ఎమ్మెల్యే పదవికి రిజైన్ చేయడానికి రెడీ అంటూ ఆయనే స్వయంగా లీకులు ఇచ్చారు. ఆ తర్వాత ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని పార్టీ పెద్దల దగ్గర ప్రతిపాదన పెడుతున్నట్టు ప్రచారం చేశారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేయడానికి రెడీ అంటూ స్టేట్మెంట్లు ఇచ్చేశారు. అందుకు అనుగుణంగా తనదైన స్టైల్లో ఢిల్లీ లెవల్లో ప్రయత్నాలు చేశారు దానం. తనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో పాటు మంత్రివర్గంలో చోటు కల్పించాలని అధిష్టానం పెద్దల దగ్గర పైరవీ చేసినా అక్కడ పెద్దగా సానుకూల స్పందన రాలేదట. దీంతో తన చేత రాజీనామా చేయిస్తారా, లేదంటే అనర్హత వేటు పడుతుందా అర్థం కాక తీవ్ర ఆందోళన చెందుతున్నారట దానం నాగేందర్.కాంగ్రెస్ పార్టీలోకి వస్తే తాను ఏదనుకుంటే అది చేయవచ్చని ఎంతో ఆశపడ్డ దానం నాగేందర్కు..హస్తం గూటికి చేరాక ఆగమాగం జగన్నాథం అన్నట్లు ఉందట పరిస్థితి. అధికార కాంగ్రెస్లో చేరి అధికారం చెలాయిద్దాం, అనుకున్నవన్నీ చేసేసుకుందాం, మంత్రి అయిపోదాం అనుకుంటే..ఆఖరికి ఉన్న ఎమ్మెల్యే పదవి కూడా ఊడిపోయేలా ఉందే అని తెగ ఫీలైపోతున్నారట దానం. ప్రస్తుత పరిణామాలన్నింటినీ పరిశీలించాక ఆయన బాగా ఢీలా పడిపోయారన్న టాక్ వినిపిస్తోంది. చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేసిన దానం..ఏదీ వర్కౌట్ కాలేదని.. ఇప్పుడు సైలెంట్గా పార్టీ ఏం చెప్తే అది చేస్తానని..అధిష్టానం నిర?యమే ఫైనల్ అంటూ చెప్పుకొస్తున్నారట.అంతే కాదు రాజీనామా విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి నిర?యం తీసుకున్నా కట్టుబడి ఉంటానని చెప్పేశారు. ఫైనల్గా కాంగ్రెస్ పార్టీలో అప్పుడున్నట్లు కాదని..తానేదో అనుకుని బీఆర్ఎస్ను వదిలి హస్తం పార్టీలో చేరితే ఇక్కడ అంతా రివర్స్లో ఉందని వాపోతున్నారట దానం. పైగా అనర్హత విషయంలో స్పీకర్ ఏం నిర?యం తీసుకుంటారు, తర్వాత తన పరిస్థితి ఏంటని ఆవేదన చెందుతున్నారని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. మొత్తం మీద తాను ఒకటి తలిస్తే మరొకటి జరుగుతుండటంతో..పొలిటికల్ చౌరస్తాలో నిలబడ్డ పరిస్థితి అయిపోయిందని మధన పడుతున్నారట. ఫిరాయింపు ఎపిసోడ్లో దానంపై వేటు పడుతుందా లేక రిజైన్ చేస్తారా అనేది చూడాలి మరి.

# గ్రేటర్‌లో పునర్విభజన లొల్లి...




**హైదరాబాద్, డిసెంబరు13 ( వెలుతురు):**
సినిమాలో ఏదో మ్యాప్ ముందు పెట్టుకుని ముక్కలుముక్కలు చేసి పంచుకున్న సీన్ గుర్తుస్తోంది గ్రేటర్‌లోని వార్డుల విభజన చూస్తే. ఓ ప్రాతిపదిక అంటూ లేకుండా గ్రేటర్ మ్యాప్ ముందు పెట్టుకుని గీతలు గీస్తూ వార్డుల విభజన చేశారంటూ ఆరోపణలు వస్తున్నాయి.గ్రేటర్ ని ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరిస్తూ ప్రభుత్వం నిర?యం తీసుకోవడంతో పాలన మొత్తం బల్దియా ఆధ్వర్యంలోకి వచ్చింది.వార్డుల పునర్విభజన చేసిన అధికారులు 150 నుంచి 300 వార్డులకు పెంచారు. ఈనెల 9వ తేదీ నుంచి అధికారికంగా ఏడు రోజులపాటు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు. అయితే వార్డుల విభజన మ్యాపులు..జనాభా లెక్కలు ఏవీ పరిగణనలోకి తీసుకోకుండా తోచినట్లు విభజన చేశారంటూ విమర్శలు వస్తున్నాయి. ఓల్డ్ సిటీలో ఎంఐఎంకు అనుకూలంగా వార్డులను విభజించారంటూ బీజేపీ ఆరోపిస్తోంది.గ్రేటర్‌లో 20 మున్సిపాలిటీలు..ఏడు కార్పొరేషన్ల విలీనం తర్వాత.గ్రేటర్ ని మూడు విభాగాలు డివైడ్ చేస్తారని టాక్ నడిచింది. కానీ అందరి అంచనాలకు విరుద్ధంగా.. హైదరాబాద్ లో 150 వార్డులను 3వందలకు పెంచింది సర్కార్. అయితే వార్డుల విభజనపై రాజకీయ పార్టీలు గుర్రుగా ఉన్నాయి. వార్డుల విభజనపై ఎంఐఎం శాసనసభ్యులు, కార్పొరేటర్లు అక్బరుద్దీన్ ఓవైసీ ఆధ్వర్యంలో కమిషనర్‌తో భేటీ అయ్యారు. తమ ప్రాంతాల్లోని పలు వార్డుల విభజనపై వారు కమిషనర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదులు చేశారు.వార్డ్ హద్దులు క్లియర్‌గా లేవనేది రాజకీయ పక్షాల వాదన. ప్రధానంగా సెంట్రల్ సిటీలో వార్డుల సంఖ్య కొంత పెరిగింది. ఇక విలీన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను ఒకటి రెండు వార్డులుగా మాత్రమే విభజించారు. అయితే ఇందులో జనాభాను ప్రాతిపదికగా తీసుకొని వార్డుల విభజన చేశామని అధికారులు చెబుతున్నప్పటికీ ఆ అంశంలో క్లారిటీ లేదట. మరోవైపు నాచురల్ బౌండరీస్ అనుసరించి వార్డును విభజించామని అధికారులు చెబుతున్నారు. వాటి విషయంలోనూ లోకల్ లీడర్లకు క్లారిటీ రావడం లేదు. తమ డివిజన్‌లో తమకే తెలియని నేచురల్ బౌండరీస్‌ను అధికారులు గుర్తించి పేర్కొనడంతో నోరువెళ్లబెట్టడం కార్పొరేటర్ల వంతు అవుతోందివార్డుల విభజన వైశాల్యాన్ని బట్టి చేశారా జనాభాను బట్టి చేశారా అన్నదానిపై క్లారిటీ లేదు. ఈ విషయంలో డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులకు కూడా క్లారిటీ లేకపోవడంతో..వారు కార్పొరేటర్లు, పొలిటికల్ లీడర్లు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారట. అటు కొత్తగా వచ్చిన కమిషనర్ కూడా క్లారిటీ ఇవ్వలేక ఎవరికీ అందుబాటులోకి రావడం లేదంటున్నారు పలువురు కార్పొరేటర్లు.ఏ వార్డులో ఎంత జనాభా ఉన్నారు..? ఏ వార్డు వైశాల్యం ఎంత.? అనేది చెప్పేవారే లేరట. పైగా వార్డ్ బౌండరీలను ఈజీగా గుర్తించేలా మ్యాపులను కూడా విడుదల చేయలేదు. దాంతో డీలిమిటేషన్‌పై గందరగోళ పరిస్థితి కొనసాగుతోంది. వార్డుల బౌండరీల విషయంలో రెండు మూడుసార్లు మార్పులు చేర్పులు జరిగినట్లు టాక్. కొందరు రాజకీయ నేతల ఒత్తిడితోనే వార్డుల హద్దులను మార్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇక పాత గ్రేటర్ పరిధిని..విలీన మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలోకి రాకుండా..బల్దియా అధికారులు జాగ్రత్త పడ్డట్లు కనిపిస్తుంది. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని డివిజన్లను అదే ప్రాంతంలో పునర్విభజన చేశారు. పక్కనే ఉన్న బోడుప్పల్, ఫీర్జాదిగూడ కార్పొరేషన్ల పరిధిలో గతంలో 58 వార్డులు ఉన్నాయి. కానీ ఇప్పుడు ఫిర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో రెండు వార్డులు..బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో రెండు వార్డులను మాత్రమే ఏర్పాటు చేశారు. అంటే అప్పటికే ఉన్న లోకల్ బాడీల పరిధిలో మాత్రమే ఈ విభజన జరిగింది తప్ప అన్నింటిని ఒక్క దగ్గరకి చేర్చి విభజించలేదన్న వాదన వినిపిస్తోంది.మరోవైపు ఇప్పటికే ఉన్న ఆరు జోన్ల పరిధిలో ఉన్న వార్డుల సంఖ్య ఎంత పెరిగింది..ఏయే వార్డు రెండు వార్డులుగా విభజన అయిందన్న అంశాలపై క్లారిటీ లేదు. ఏ వార్డులో ఎంత జనాభా ఉంది అన్న అంశంలో స్పష్టత లేకపోవడంతో బీజేపీ డీలిమిటేషన్‌ను తప్పుబడుతుంది. వార్డుల విభజన మ్యాపులు లేకపోవడంతో తమ అభ్యంతరాలను సూచనలను చెప్పేందుకు ఆస్కారం లేకుండా పోతుందనేది రాజకీయ పార్టీల వాదన. అయితే పొలిటికల్ ప్రెజర్ వల్లే అధికారులు వార్డుల మ్యాప్‌లు, బార్డర్లలో విషయంలో ఇష్టారీతిన నిర?యాలు తీసుకున్నారనే ప్రచారం జరుగుతోంది. డీలిమిటేషన్ గందరగోళానికి ప్రభుత్వం ఎలా ఫుల్ స్టాప్ పెడుతుందో చూడాలి మరి.

# ఎపిలో ఉత్తమ పారిశ్రామిక విధానం

- భారత్ మార్కెట్లోకి విదేశీ పెట్టుబడులు
- ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్ పోలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**అమరావతి,డిసెంబరు13 ( వెలుతురు):**
ఏ రాష్ట్రంలో లేని విధంగా నూతన పారిశ్రామిక విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.భారత్ వైపు ప్రపంచం చూస్తోందన్నారు. భారత్‌లో పెట్టుబడులు ఎలా పెట్టాలని.. భారత్ మార్కెట్‌లో ఎలా అడుగు పెట్టాలనే దానిపై ప్రపంచ దేశాలు చూస్తున్నాయని వెల్లడించారు. ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్ పోలో మంత్రి మాట్లాడుతూ.. పాతికేళ్ళ క్రితం చంద్రబాబు ఎలా ఆలోచించారో చూశామని.. ఐటీకి భవిష్యత్తు ఉంటుందని, నాటి యువతను ప్రోత్సహించారని గుర్తుచేశారు. అవసరమైన మౌళిక సదుపాయాలను ఆ నాడు ఏర్పాటు చేశారని తెలిపారు. తాను ఐటీ రంగంలో 16 ఏళు ్ళ రాణించానంటే చంద్రబాబు నాయుడు ఆనాడు ఏర్పాటు చేసిన విధానాలే కారణమని చెప్పుకొచ్చారు. ప్రతీ ప్రొడక్ట్ కూడా భారత సమాజంలో విక్రయించే అవకాశం ఉంటుందని.. ప్రపంచంలో వాడే ప్రతీ వస్తువు భారత్‌లో వినియోగిస్తారని తెలిపారు. ఈ మేరకు ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధాని పని చేస్తున్నారని అన్నారు. డ్రోన్ టెక్నాలజీ, ఏరో స్పేస్, బయో టెక్నాలజీ ఇలా అనేక రంగాల్లో క్లస్టర్‌లను ఏర్పాటు చేశారని మంత్రి తెలిపారు. చంద్రబాబు నాయుడు పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా పని చేస్తున్నారన్నారు. చిన్న తరహా పరిశ్రమలు అన్నీ ఆ దిశగా అడుగులు వేయాలని.. పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని సూచనలు చేశారు.పెద్ద పరిశ్రమలు వచ్చే దగ్గర చిన్న తరహా పరిశ్రమలకు అవకాశాలు ఉన్నాయని.. వాటిని చిన్న తరహా పరిశ్రమల పారిశ్రామిక వేత్తలు వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తులకు భారత్‌లో మంచి డిమాండ్ ఉందని.. అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా పని చేయాలన్నారు. భారత్‌లో అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ ఎక్కువగా తయారు అవుతాయని.. వీటికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే దిశగా అడుగులు వేయాలని చెప్పుకొచ్చారు. స్థానిక ఉత్పత్తులను గుర్తించి వాటికి తగ్గట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు వెళ్లి.. ఉన్న సమస్యలు అక్కడ వివరిస్తే.. పారిశ్రామిక భవిష్యత్తుకు కావాల్సిన పరిష్కారాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇటువంటి సిద్ధాంతం ప్రపంచంలో జర్మనీలో ఉందన్నారు. విద్యార్థులను పారిశ్రామిక రంగానికి అనుసంధానం చేసే వ్యవస్థ ఇది అని తెలిపారు. మంత్రి నారా లోకేష్.. ఈ వ్యవస్థను దగ్గర ఉండి మానిటర్ చేస్తూ ఒక ఐఏఎస్ ఆఫీసర్‌ను కేటాయించారని చెప్పారు. వెంచర్ క్యాపిటల్ క్రియేట్ చేసి.. మానిటైజ్ చేసే ఉద్దేశంతో ప్రభుత్వం ఏ విధంగా అడుగులు వేస్తుందో తెలుసుకోవాలని అన్నారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త విధానాన్ని అందరూ వాడుకోవాలని... యువత తమ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని అన్నారు. మీ ఐడియాకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కార్యరూపం ఇస్తుందన్నారు. రుణ, మార్కెట్, ప్రాజెక్ట్ తయారీ సహా ఇతర సహకారాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. మార్కెట్‌ను ఏ విధంగా పెంచుకోవాలనే దానిపై అందరూ కృషి చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

## వేర్వురు చోట్ల ఫుడ్ పాయిజనింగ్

- 66 మంది విద్యార్థులకు అస్వస్థత
- వివిధ ఆస్పత్రుల్లో చికిత్స





**హైదరాబాద్,డిసెంబరు13 ( వెలుతురు):**
హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో గురువారం రాత్రి పాడైపోయిన పెరుగును ఆహారంలో ఇవ్వడంతో 22 మంది చిన్నారులు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అలాగే మాదాపూర్ పరిధిలోని చంద్రానాయక్ తండా ప్రాథమిక పాఠశాలలో కలుషితమైన పాయసం తిని 44 మంది విద్యార్థులు దవాఖాన పాలయ్యారు. అన్ని వసతులూ అందుబాటులో ఉండాల్సిన మహానగరంలోనే ఒకేరోజు 66 మంది విద్యార్థులు కలుషితాహారం బారినపడ్డారు. విద్యార్థులకు కింగ్‌కోఠి, నిలోఫర్, కొండాపూర్ దవాఖానలు, రెయిన్‌బో హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో 337 మంది విద్యార్థినులు చదువుతున్నారు. గురువారం రాత్రి భోజనం తిన్నతర్వాత తీవ్రమైన కడుపునొప్పి, వాంతులు, విరేచనాలతో విద్యార్థులు అవస్థలు పడ్డారు. వారిని అంబులెన్స్‌లో కింగ్‌కోఠి, నిలోఫర్ దవాఖానలకు తరలించారు. పాడైన పెరుగు తినడం వల్లే ఆస్వస్థతకు గురైనట్టు విద్యార్థినులు తెలిపారు. ఘటన గురించి తెలిసి తల్లిదండ్రులు గురుకుల పాఠశాల వద్దకు, దవాఖానల వద్దకు చేరుకొని ఆందోళన వ్యక్తంచేశారు. చంద్రానాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కలుషితం కావడంతో 44 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం మధ్యాహ్న భోజనం తిన్న తనవాత 44 మంది అస్వస్థతకు గురయ్యారు. ఉపాధ్యాయులు అంబులెన్స్ ద్వారా 38 మందిని కొండాపూర్ ఏరియా దవాఖానకు తరలించారు. ఆరుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో నానక్‌రాంగూడలోని రెయిన్‌బో దవాఖానకు తరలించి చికిత్స అందించారు. మధ్యాహ్న భోజనంలో పాడైన పాయసం తినడం వల్లనే అస్వస్థతకు గురైనట్టు తెలుస్తున్నది. 44 మందికి విద్యార్థులు అస్వస్థతకు గురైనా ఉపాధ్యాయులు తమకు సమాచారం ఇవ్వలేదని తల్లిదండ్రులు చెప్తున్నారు. సాయంత్రమైనా తమ పిల్లలు ఇంటికి రాకపోవడంతో 5 గంటలకు తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి ఆరా తీశారు. అప్పుడు ఫుడ్ పాయిజన్ అయిందని, దవాఖానకు తరలించినట్లు తెలిపారని వాపోయారు. తమ పిల్లలు అస్వస్థతకు గురైనా సమాచారం ఇవ్వకపోవడంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తంచేశారు.

## రోజా తీరుపై టిడిపి నగరి నేతల ఆగ్రహం

- ఫ్రస్టేషన్‌లో ఏదో మాట్లాడుతున్నారని విమర్శ



**తిరుపతి,డిసెంబరు13 ( వెలుతురు):**
మాజీ మంత్రి రోజాపై టీడీపీ నగరి నేతలు నిప్పులు చెరిగారు. నగరిలో తాము పెట్టిన భిక్షే రోజా రాజకీయ జీవితమన్నారు. ఇక జీవితంలో రోజా నగరిలో గెలవలేదని స్పష్టం చేశారు. తాము పార్టీ మారడానికి రోజానే కారణమని ఆగ్రహంచెందారు. రోజా ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతోం దంటూ టీడీపీ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం నాడు.. మాజీ శ్రీశైలం బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి, విజయపురం ఎంపీపీ లక్ష్మీపతిరాజు, నింద్ర ఎంపీపీ భాస్కర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రోజాపై విమర్శలు గుప్పించారు. నగరిలో తాము పెట్టిన భిక్షే రోజా రాజకీయ జీవితమని మాజీ శ్రీశైలం బోర్డు చైర్మన్ చక్రపాణి రెడ్డి అన్నారు. ఎంపీపీ ఎన్నికలు న్యాయబద్ధంగానే జరిగాయన్నారు. ఓ అబ్బకు పుట్టావా అంటూ రోజా మాట్లాడటం బాధాకరమన్నారు. 'రోజా నువ్వు ఎవరికి పుట్టావో తెలుసుకో.. నువ్వు టెస్ట్ చేసుకో.. నువ్వు ఒక ఆడదానివేనా. నగరి నియోజకవర్గ చరిత్రలో అత్యంత దారుణంగా ఓడిపోయింది నువ్వే' అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇక జీవితంలో రోజా నగరి నియోజకవర్గంలో గెలవదని హెచ్చరించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో తమ సత్తా ఏంటో చూపిస్తామని చక్రపాణి రెడ్డి స్పష్టం చేశారు. రోజా ఎవరేంటో చూడకుండా మాట్లాడుతున్నారని వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము పార్టీ మారిన వాళ్లం కాదని.. రోజానే 2004 నగరిలో, 2009లో చంద్రగిరిలో టీడీపీ నుంచి ఓటమి పాలై పార్టీ మారి తమ దయవల్ల నగరి ఎమ్మెల్యేగా గెలిచినట్లు తెలిపారు. పుట్టుక గురించి రోజా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 2014 ముందు రోజా ఆర్థిక పరిస్థితి ఏమిటి..? ఇప్పుడు ఏంటని ప్రశ్నించారు.

## న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి తప్పనిసరి

- పోలీసుల మార్గదర్శకాలు జారీ




**హైదరాబాద్,డిసెంబరు13 (వెలుతురు):**
న్యూఇయర్ వేడుకల సందర్భంగా హైదరాబాద్ పోలీసులు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి జనవరి 1 వరకు జరిగే వేడుకలపై ఆంక్షలు విధించారు.. వేడుకల కోసం 3 స్టార్ హోటళ్లు, క్లబ్బులు, పబ్‌లు ముందుగానే అనుమతి తీసుకోవలని పోలీసులు తెలిపారు. వేడుకల నిర్వహణలో సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది, ట్రాఫిక్ నియంత్రణ తప్పనిసరి అని వెల్లడించారు.. పోలీసులు ప్రకటన ప్రకారం.. రాత్రి 10 గంటల తర్వాత అవుట్‌డోర్ సౌండ్ సిస్టమ్స్‌కు అనుమతి లేదు.. ఇండోర్ కార్యక్రమాలు మాత్రమే రాత్రి 1 గంట వరకు నిర్వహించవచ్చు? మైనర్లకు ప్రవేశం నిషేధము.. డ్రగ్స్, అశ్లీల కార్యక్రమాలు, ్ర÷ర్వర్స్‌కు పూర్తిగా నిషేధం విధిస్తున్నారు.. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు.. న్యూ ఇయర్ వేడుకలు సురక్షితంగా, క్రమబద్ధంగా జరగాలి.. నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకారించాలని పేర్కొన్నారు.

## రెడ్ బుక్ పేరెత్తితేనే వణకిపోతున్నారు

- ఆనా సింహాలమన్నారు..నేడు గ్రామ సింహాల్లా మారారు
- కొడాలి నానికి మంత్రి సుభాష్ స్ట్రాంగ్ కౌంటర్



**అమరావతి,డిసెంబరు13 ( వెలుతురు):**
మాజీ మంత్రి కొడాలి నానికి కార్మికశాఖ మంత్రి సుభాష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సంతోషం కోసం కొడాలి నాని నోటికి వచ్చినట్టు బూతులు మాట్లాడారని మండిపడ్డారు. రెడ్ బుక్ పేరెత్తితేనే గజగజ లాడిపోతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. అవాకులు చవాకులు పేలాటం ఎందుకు ఇప్పుడు డైపర్లు వేసుకు తిరగడం ఎందుకు అంటూ ఎద్దేవా చేశారు. పులులు, సింహాలు అంటూ ఇప్పుడు గ్రామ సింహాలుగా మారిపోయారంటూ ఎద్దేవా చేశారు. ముందు యోగా, వాకింగ్ చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకో అంటూ కొడాలి నానికి హితవుపలికారు.మెడికల్ కాలేజీల విషయంలో వైసీపీ నేతల సంతకాల సేకరణ ఓ బోగస్ అని అన్నారు. వైసీపీ కార్యకర్తలు సంతకాలు పెట్టి పెట్టి వాళ్ళ చేతులు పడిపోతున్నాయంటూ ఎద్దేవా చేశారు. 151 యొక్క సీట్ల నుంచి 11 సీట్లకు ఎందుకు దిగజారేమో సంతకాల సేకరించాలని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి విషయంలో విశాఖ దూసుకుపోతోందన్నారు. వైసీపీ హయాంలో విశాఖను గంజాయి హబ్‌గా, కబ్జాలకు కేంద్రంగా మార్చారని మండిపడ్డారు. విశాఖ అభివృద్ధిని చూసి వైసీపీ నేతలు ఓర్చుకోలేకపోతున్నారని ్ర÷ర్ అయ్యారు. కక్ష సాధింపు చర్యలలో భాగంగా చంద్రబాబుపై పెట్టిన కేసులు ఒక్కొకటిగా వీగిపోతున్నాయని తెలిపారు. చంద్రబాబుని చూసి నేర్చుకుంటే ఇంకో 25 సంవత్సరాల తర్వాత అయినా అధికారం కోసం పోటీపడే అవకాశం ఉంటుంది అంటూ మంత్రి సుభాష్ పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధిని చూసి వైకాపా నాయకులు ఓర్వలేకపోతున్నారని మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శించారు. జగన్ సంతోషం కోసం మాజీ మంత్రి కొడాలి నాని గతంలో ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని, ఇప్పుడేమో రెడ్ బుక్ పేరెత్తితేనే గజగజలాడిపోతున్నారని ఎద్దేవా చేశారు. మెడికల్ కాలేజీల విషయంలో వైకాపా నేతల సంతకాల సేకరణ ఓ నాటకమని, 151 నుంచి 11 సీట్లకు ఎందుకు దిగజారారో సంతకాలు సేకరిస్తే మంచిదని చురకలంటించారు. వైకాపా హయాంలో విశాఖను గంజాయి హబ్‌గా మార్చేశారని విమర్శించారు.

## అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

- బ్రాహ్మణపల్లె సబ్‌స్టేషన్ ఆధునీకరణ

**రాజంపేట,డిసెంబరు13 ( వెలుతురు):**
అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తును అందించడమే తమ లక్ష్యమని అన్నమయ్య జిల్లా విద్యుత్తు శాఖ ఎస్.ఇ ఎం.సత్యరాజ్ కుమార్ తెలిపారు. విద్యుత్తు ఈ.ఈ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న వేసవి దృష్ట్యా అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు గాను 220 కే.వి బ్రాహ్మణపల్లె సబ్ స్టేషన్ నందు ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఇక్కడ మూడు ఆధునికీకరణ పనులు చేపట్టడం జరుగుతుందని, 220 కే.వీ సింగిల్ జిబ్రా బజ్ ను ట్విన్ మౌజ్ బజ్ గా ఆధునీకరిస్తున్నా మన్నారు. అలాగే సి.కే పల్లి-రేణిగుంట 220 కేవీ వనరును లిలో చేసి రూపాంతరం చేయడం జరుగోతోందని తెలిపారు. అలాగే ఆకేపాడు మరియు వత్తలూరులో 33 కేవీ ఫీడర్లు నూతనంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. తద్వారా రాజంపేట మరియు పరిసర గ్రామాల ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ అందించేందుకు దోహదపడునున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఎస్.ఈ సి.హెచ్ శ్రీరామచంద్రమూర్తి, ఈ.ఈ లు వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, చంద్రశేఖర్, డి.ఈ.ఈ లు అచ్యుత్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, సుబ్బారెడ్డి, గోవింద్, ఏ.ఈ.ఈ లు దినేష్ కుమార్, సురేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ విద్యా విధానం -2020కు వ్యతిరేకంగా ఉద్యమం

- ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు ఆదర్శ ఎం సాజి



**తిరుపతి,డిసెంబరు13 ( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ)-2020కు వ్యతిరేకంగా విద్యార్థి, యువజన సంఘాలతో కలిసి తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు ఆదర్శ ఎం సాజి తెలిపారు. తిరుపతిలో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఈ విధానం ద్వారా దేశంలోని విద్యా వ్యవస్థను 'వ్యాపారీకరణ, కేంద్రీకరణ, మతీకరణ' చేయాలని ప్రయత్నిస్తున్నదన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన ఓ సమావేశంలో మాట్లాడిన విద్యార్థి నేతలు, గత కొన్ని సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా దాదాపు 89 వేల ప్రభుత్వ పాఠశాలలు మూసివేయబడ్డాయని పేర్కొన్నారు. గత నాలుగేళ్లలో 65 లక్షలకు పైగా విద్యార్థులు చదువులు మానేశారని, ఇది ప్రైవేటు విద్యకు ప్రాధాన్యం ఇచ్చి ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్లక్ష్యం చేయడం వల్లే జరిగిందని విమర్శించారు. ఆంధప్రదేశ్‌లోనే 12 వేలకుపైగా పాఠశాలలు ఒక్క ఉపాధ్యాయుడితోనే నడుస్తున్నాయని, ఒకే ఉపాధ్యాయుడు అన్ని తరగతులు, అన్ని విషయాలు బోధించాల్సి రావడం వల్ల పేద, అణగారిన వర్గాల పిల్లల విద్యా నాణ్యత తీవ్రంగా దెబ్బతింటోందని తెలిపారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను క్రమంగా 'విచ్ఛిన్నం' చేస్తోందని ఆరోపించారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఫీజుల పెంపు, స్కాలర్‌షిప్‌ల కోతలతో విద్యను డబ్బు ఉన్నవారికే పరిమితం చేస్తున్నారన్నారు. దీంతో వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఆర్థిక భారాలు పెరుగుతున్నాయని తెలిపారు. ఇటీవలి కార్మిక చట్టాల మార్పులను కూడా వారు విమర్శించారు. ఇవి కార్మికులు, యువత, విద్యార్థులపై దాడిగా మారాయని, సాధారణ ప్రజల సంక్షేమంపై కేంద్రానికి నిజమైన నిబద్ధత లేదని ఆరోపించారు. పాఠ్యపుస్తకాల్లో మార్పుల పేరుతో చరిత్రను 'వక్రీకరించే' ప్రయత్నాలు జరుగుతున్నాయని సమావేశం తీవ్రంగా ఖండించిందన్నారు. భగత్‌సింగ్, డా. బీఆర్ అంబేద్కర్ వంటి స్వాతంత్య సమరయోధుల పాఠాలను తొలగించి, వి.డి. సావర్కర్ వంటి వారిని జాతీయ నాయకులుగా ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. అలాగే హిందుత్వ భావజాలం, అశాస్త్రీయ అంశాలను పాఠ్యాంశాల్లోకి తీసుకువచ్చి శాస్త్రీయ దక్పథం, లౌకిక విలువలను దెబ్బతీస్తున్నారన్నారు. ఎన్‌ఈపీ-2020ను వారు 'జాతీయ బహిష్కరణ విధానం'గా అభివర్ణిస్తూ, దీనికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా, జాతీయ స్థాయిలో ఉద్యమాలను కొనసాగిస్తామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఈ సమావేశం రాష్ట్రం మొత్తంలోనే కాక దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో పోరాటాలకు నూతన ఉత్సాహాన్ని ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. విద్య హక్కుగా కొనసాగాలే తప్ప ఆదాయంపై ఆధారపడి ఉండే ప్రత్యేక హక్కుగా మారకూడదని వారు స్పష్టం చేశారు. ఇందుకోసం విద్యార్థులు, యువత, మహిళలు, రైతులు, కార్మికులు ఐక్య ఉద్యమానికి రావాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కే ప్రసన్న కుమార్ మాట్లాడుతూ మొదటిరోజు తిరుపతి నగరంలో ఉత్సాహంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 25వ మహాసభలు ప్రారంభం అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో కోటను ప్రభుత్వం తీసుకొస్తున్న మెడికల్ కాలేజీల ప్రైవేటుకరణ కు వ్యతిరేకంగా ఉద్యమించాలని మహాసభ తీర్మానించిందని తెలిపారు. 8000 కోట్ల బకాయిలకు చేరిన ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని కూడా పోరాటం ఉధృతం చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, కార్యదర్శి భగత్ రవి పాల్గొన్నారు.

## బీమా డబ్బులు కోసం హత్యలు

- మొన్న కరీంనగర్..ఇప్పుడు అనకాపల్లి
- మామను చంపిన అల్లుడి వ్యవహారం గుట్టురట్టు




**అనకాపల్లి,డిసెంబర్13( వెలుతురు):**
ఈ మధ్య బీమా డబ్బుల కోసం సునాయాసంగా హత్యలు చేస్తున్నారు. ఇటీవల ఉమమడి కరీంనగర్ జిల్లాలో సొంత అన్నను చంపి ప్రమాదంగా చిత్రీకరించాడో తమ్ముడు. అయితే బీమా సొమ్ముకోసం చేసిన హత్యగా పోలీసులు తేల్చారు. ఇప్పుడు అలాంటి ఘటనే మరోటి జరిగింది. బీమా డబ్బుల కోసం సొంత మామనే అల్లుడు, మనవడు కలిసి హత్య చేసి, అనంతరం రోడ్డు ప్రమాదంగా దీన్ని చిత్రీకరించాలని చూశారు. అయితే పోలీసులు ఈ కేసును చాకచక్యంగా ఛేదించి హత్య కేసుగా నిర్ధరించారు. దారుణానికి పాల్పడిన నలుగురు నిందితులను అరెస్టు చేశారు. అనకాపల్లి డీఎస్పీ శ్రావణి శనివారం విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. కసింకోట మండలం కొత్తపల్లిలో ఈనెల 9న కుర్రు నారాయణమూర్తి(54) మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. మృతదేహంపై ఉన్న గాయాలు చూసి హత్య చేసినట్లుగా పోలీసులు అనుమానించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నారాయణమూర్తి పేరుమీద ఆరు నెలల క్రితం వివిధ కంపెనీల్లో రూ.1.08 కోట్లకు బీమా పాలసీలు తీసుకున్నట్టు గుర్తించారు. అతను చనిపోతే బీమా సొమ్ము తమకు వస్తుందని భావించిన అల్లుడు సుంకరి అన్నవరం, మనవడు సుంకరి జ్యోతి ప్రసాద్ కలసి నారాయణమూర్తిని ఇనుప రాడ్డుతో తలపై కొట్టి హత్య చేశారు. ఈ కేసుతో ప్రమేయం ఉన్న ఎల్ఐసీ ఏజెంట్ భీముని నానాజీ, హత్యలో పాల్గొన్న అగ్రహారపు తాతాజీలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. హత్య కేసును ఛేదించిన కసింకోట సీఐ స్వామి నాయుడు, ఎస్ఐ మనోజ్ లక్ష్మణరావులను డీఎస్పీ అభినందించారు.

వెలుతురు

cinema

## అఖండ 2లో గూస్‌బంప్స్ మోమోంట్


నటసింహం నందమూరి బాలక ృష? హీరోగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్–డివోషనల్ ఎంటర్టైనర్ 'అఖండ 2: తాండవం' . భారీ అంచనాల నడుమ థియేటర్లలోకి వచ్చిన ఈ మూవీకి మంచి స్పందన వస్తుంది. తొలి భాగం 'అఖండ' స ృష్టించిన




సెన్సేషన్‌కు కొనసాగింపుగా వచ్చిన ఈ సీక్వెల్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. విడుదల అనంతరం ఆ అంచనాలను నిజం చేస్తూ సినిమా మాస్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా బాలయ్య నట విశ్వరూపం, పవర్‌ఫుల్ డైలాగ్స్, రుద్ర తాండవం వంటి యాక్షన్ సన్నివేశాలు బాలయ్య అభిమానులకు గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి. అయితే.. ఈ మూవీ శివుడి పాత్ర బాలయ్యనే డామినేట్ చేసేలా ఉంది. తాండవంలో బాలక ృష?ను దర్శకుడు బోయపాటి శ్రీను మరింత ఎలివేటెడ్ క్యారెక్టర్‌లో చూపించాడు. అఘోర లుక్, ఉగ్రరూపం, హావభావాలు, పవర్ ఫుల్ యాక్షన్ సన్నివేశాల్లో బాలయ్య చూపించిన ఇన్టెన్సిటీ సినిమాకే ప్రధాన బలం అని చెప్పొచ్చు. వాస్తవానికి బోయబాటి – బాలయ్య సినిమా అంటే.. లాజిక్ లను పక్కన బెట్టిన వారి చేసే మ్యాజిక్ చూడాల్సిందే. ఈ కాంబో ఎక్కువ మాస్ ఎలివేషన్లకు ప్రాధాన్యం ఇస్తుందనే విషయం తెలిసిందే. ఈ మూవీలో కూడా బోయపాటి తన మార్క్ టేకింగ్‌తో, బాలయ్య పాత్రను దాదాపు ఓ సూపర్ హ్యూమన్ గా క్రియేట్ చేశారనే చెప్పాలి. అందుకు తగ్గట్టుగానే బాలయ్య పాత్ర ఎనిమిది సంవత్సరాలు కఠోర తపస్సు చేసినట్టు చూపించారు. ఇదిలా ఉంటే.. 'అఖండ 2: తాండవం'లో మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది పరమేశ్వరుడి పాత్ర. తొలి భాగం 'అఖండ'లో శివుడి ప్రస్తావన ప్రతీకాత్మకంగా మాత్రమే ఉండగా, ఈ సీక్వెల్‌లో ఆ భావన మరింత విస్తరించింది. ఈసారి ఏకంగా కైలాసం నుంచి పరమేశ్వరుడు భూమికి దిగివచ్చే ఘట్టాన్ని చూపించడం ఆధ్యాత్మికతత్వాన్ని మరింత పెంచినట్టు అయింది. కథలో అఖండ తల్లి మరణించే సందర్రేలో వచ్చే ఈ సన్నివేశం సినిమాకే హైలైట్‌గా నిలుస్తోంది. ఈ సన్నివేశంలో కైలాసంలో ఉన్న శివుడు స్వయంగా భూమిపైకి వచ్చి అఖండ తల్లి చితికి అగ్నిసంస్కారం చేసినట్టు చూపించారు. ఈ సీన్ ను దర్శకుడు బోయపాటి అత్యంత భక్తిభావంతో, గ్రాండ్ విజువల్ తో తెరకెక్కించారు. అలాగే.. ఆ సీన్ కు తగ్గట్టుగా తమన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్, విజువల్స్ కలిసొచ్చి థియేటర్లలోని ప్రతి ప్రేక్షకుడికి గూస్ బంప్స్ వచ్చేలా చేస్తున్నాయని ప్రేక్షకులు చెబుతున్నారు. వెంటనే ఆ సీన్ ముగిసిన తర్వాత చప్పట్లతో థియేటర్లు మార్మోగుతున్నాయనే టాక్ వినిపిస్తోంది. ఈ కీలక ఘట్టంలో శివుడి పాత్రలో నటించింది బాలీవుడ్ నటుడు తరుణ్ ఖన్నా . హిందీ టెలివిజన్ ప్రేక్షకులకు శివుడిగా ఇప్పటికే సుపరిచితుడైన తరుణ్ ఖన్నా, ఈ సినిమాలోనూ అదే గంభీరతతో పరమేశ్వరుడి పాత్రలో ఒదిగిపోయారు. ఆయన తెరపై కనిపించిన ప్రతిసారి గూస్‌బంప్స్ రావడం ఖాయమని ప్రేక్షకుల అభిప్రాయం. తరుణ్ ఖన్నా 2015లో ప్రసారమైన మైథలాజికల్ సీరీస్ 'సంతోషి మా'లో తొలిసారి శివుడిగా నటించి మంచి పేరు సంపాదించారు. ఆ తర్వాత 'కర్మఫల్ దాత శని', 'పరమావతార్ శ్రీ క ృష?', 'శ్రీమద్ రామాయణ', ప్రస్తుతం ప్రసారమవుతున్న 'కాల్ భైరవ రక్షక్ శక్తిపీఠ్ కే' వంటి పలు సీరియల్స్‌లోనూ శివుడి పాత్రను పోషించారు. శివుడిగా ఆయనకు ఉన్న అనుభవమే 'అఖండ 2'లో ఆ పాత్రను మరింత నమ్మకంగా చూపించేందుకు ఉపయోగపడిందని చెప్పాలి.

## ఓటీటీలోకి రాజు వెడ్స్ రాంబాయి..


తెలంగాణలోని ఖమ్మం జిల్లా ఇల్లెందులో జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కిన చిత్రం రాజు వెడ్స్ రాంబాయి. కొత్త డైరెక్టర్ సాయిలు కంపాటి తెరకెక్కించిన ఈ ప్రేమ కథా చిత్రంలో అఖిల్ రాజ్, తేజస్విని రావు హీరో, హీరోయిన్లుగా నటించారు. వీరిద్దరికీ ఇదే మొదటి సినిమా కావడం గమనార్హం. అయినా తమ అద్భుత నటనతో ఆడియెన్స్ తో కన్నీళ్లు పెట్టించారు. ఇక సిద్దు జొన్నలగడ్డ సోదరుడు చైతన్య జొన్నలగడ్డ విలన్ పాత్రలో బాగా భయపెట్టాడు. ఈ సినిమాలో అతని నటనే హైలెట్ అని చెప్పుకోవచ్చు. నవంబర్ 21న విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి సినిమా మొదటి షో నుంచే సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. బాక్సాఫీస్ వద్ద అంచనాలకు మించి కలెక్షన్లు రాబట్టింది చాలా తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన



ఈ రూరల్ లవ్ స్టోరీ రూ.17 కోట్ల కు పైగా కలెక్షన్లు రాబట్టింది. థియేటర్లలో సూపర్ హిట్ గా నిలిచిన ఈ సినిమాను ఓటీటీలో చూడాలని చాలా మంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. త్వరలోనే వీరి నిరీక్షణకు తెరపడనుంది. రాజు వెడ్స్ రాంబాయి సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 19 నుంచి ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సోషల్ మీడియాలో రాజు వెడ్స్ రాంబాయి ఓటీటీ స్ట్రీమింగ్ పోస్టులు దర్శనమిస్తున్నాయి. త్వరలోనే దీనిపై ఒక అధికారిక ప్రకటన వెలువడవచ్చు.డా. నాగేశ్వర్ పూజారి సమర్పణలో ఈటీవీ విన్ ఒరిజినల్స్, డోలాముఖి సబాల్టర్న్ ఫిల్మ్స్, మాన్సూన్ టేల్స్ బ్యానర్‌లపై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి ఈ సినిమాను సంయుక్తంగా నిర్మించారు. వంశీ నందిపాటి, బన్నీ వాస్‌ఈ మూవీని డిస్ట్రిబ్యూట్ చేశారు. శివాజీ రాజా, అనిత చౌదరి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు సురేష్ బొబ్బిలి సంగీతం అందించారు.

## ఆరు దేశాలలో 'ధురంధర్' సినిమాపై నిషేధం

రణ్ వీర్ సింగ్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా ధురంధర్. యురి ఫేమ్ ఆదిత్య ధార్ తెరకెక్కించిన ఈ సినిమాలో సారా అర్జున్ కథానాయికగా నటించింది. అలాగే అక్షయ్ ఖన్నా, సంజయ్ దత్,




అర్జున్ రాంపాల్, మాధవన్ తదితర స్టారాది స్టార్స్ నటించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. ఈ చిత్రంలోని పాటలు, సన్నివేశాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. 'ధురంధర్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఇప్పటికే రూ. 300 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లు రాబడుతున్న ఈ మూవీ గురించి ఒక షాకింగ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ సూపర్ హిట్ సినిమాపై నిషేధం విధించారు. ఒకటి కాదు, రెండు కాదు, ఆరు దేశాలు ఈ సినిమాను నిషేధించాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు ఈ నిషేధాన్ని విధించాయి. స్పై థ్రిల్లర్ గా తెరకెక్కిన ధురంధర్ మూవీలో పాకిస్తాన్ కు వ్యతిరేకంగా సన్నివేశాలు ఉండడంతో ఇస్లామిక్ దేశాలు ఈ సంచలన నిర?యాన్ని తీసుకున్నాయి. గతంలో, 'స్కై ఫోర్స్', 'ఫైటర్', 'ఆర్టికల్ 370', 'టైగర్ 3' సినిమాలను కూడ ఈ దేశాలలో నిషేధించారు. అయితే ధురంధర్ చిత్ర బ ృందం తమకు ఆసమస్య రాకుండా శాయశక్తులా ప్రయత్నించింది. కానీ అది సాధ్యం కాలేదు. సెన్సార్ బోర్డు ఈ సినిమా రిలీజ్ కు అంగీకరించలేదు. ఈ సినిమా డిసెంబర్ 5న విడుదలైంది. అప్పటి నుండి, ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 300 కోట్లు, భారతదేశంలో రూ. 200 కోట్లు వసూలు చేసింది. ఈ వారాంతంలో ఈ సినిమా మరిన్ని వసూళ్లు రాబట్టే అవకాశం ఉంది. కాగా చాలా సంవత్సరాల తర్వాత ఈ సినిమాతో రణ్‌వీర్ సింగ్ హిట్ కొట్టాడు. ఈ సినిమా అతని కెరీర్‌కు మంచి మైలేజ్ ఇచ్చింది. వివాదాలు ఉన్నప్పటికీ, సినిమాకు భారీ కలెక్షన్లు సాధిస్తున్నాయి. అయితే ఇప్పుడు నిషేధం కూడా సినిమా కలెక్షన్లపై పెద్దగా ప్రభావం చూపదని తెలుస్తోంది.

## ఇండస్ట్రీలో నన్ను తొక్కేశారు

తల్లి, అక్కా, వదిన ఇతర సహాయ పాత్రలతో తెలుగునాట పాపులర్ అయ్యారు నటి ప్రగతి. హీరోయిన్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఆమె.. అనూహ్యంగా క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా టర్న్ అయ్యారు. అయినప్పటికీ తన ప్రతిభను నిరూపించుకుని వందలాది చిత్రాల్లో నటించారు ప్రగతి. అయితే గత కొన్నాళ్లుగా ప్రగతి సినిమాలకు దూరమై పవర్ లిఫ్టర్ అవతారం ఎత్తారు. పలు క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించారు శెభాష్ అనిపించుకున్నారు. 50 ఏళ్ల వయసులో మహిళ అయ్యుండి ఎంతో కష్టమైన ఈ పనిని చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. సంకల్పం, పట్టుదల ఉంటే వయసు అనేది ఒక నెంబర్ మాత్రమేనని ప్రగతి నిరూపిస్తున్నారు.పవర్ లిఫ్టింగ్‌లో ఇప్పటి వరకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో పతకాలు సాధించిన ప్రగతి.. ఇటీవల టర్కీలో జరిగిన



ఏషియన్ ఓపెన్ అండ్ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ 2025లో నాలుగు పతకాలు కైవసం చేసుకుని సంచలనం స ృష్టించారు. దాంతో ప్రగతి పేరు చిత్ర సీమలో మారుమోగుతోంది. నెల్లూరు జిల్లాకు చెందిన ప్రగతి తన తండ్రి మరణంతో కుటుంబ పోషణ నిమిత్తం డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించారు. ఆ తర్వాత మోడలింగ్‌లోకి దిగిన ప్రగతి .. ఆ తర్వాత హీరోయిన్‌గా పలు తమిళ చిత్రాల్లో నటించారు. అనంతరం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మారారు. కానీ అనూహ్యంగా సినిమాలకు దూరమైన ప్రగతి పవర్ లిఫ్టర్ అవతారం ఎత్తి షాకిచ్చారు. దీని వెనుక ఏం జరిగింది? సినిమాలను ఎందుకు వదిలేశారు? అన్న దానిపై ఇటీవల ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు ప్రగతి. ఈ వివరాల్లోకి వెళితే..టర్కీలో పతకాలు గెలిచాక నా మైండ్ బ్లాంక్ అయ్యింది. డిస్ట్రిక్ట్, స్టేట్, ఇంటర్ స్టేట్, నేషనల్ గేమ్స్‌లో ఆడాక.. కాంపిటీషన్‌కు వెళ్లడం రావడం అలవాటు అయిపోయింది. ఏ స్టేజ్ మీదకి వెళ్లినా అంచనాలతో వెళ్లను. టర్కీలో విజయం సాధించం, పతకాలు సాధించడం అనేది తీసుకోవడం ఇంకా కలగానే ఉంది. క్రీడలకు ఎంత ఎఫర్ట్ పెడతానో, సినిమాకు కూడా నూటికి నూరు శాతం ఇచ్చాను. ఏ పనిచేసినా 100 పర్సెంట్ ఇస్తాను. సినిమాలలో ఎక్కడో నేను ఎక్స్‌పెక్ట్ చేసిన ప్లాట్‌ఫాం నాకు దొరకలేదు. నా టాలెంట్ నేను చూపించడానికి అవకాశం రాలేదు. అలాంటి కొరత మనసులో ఎక్కడో ఒక చోట ఉంది. ఫలానా క్యారెక్టర్‌కు నన్నెందుకు పట్టించుకోలేదనే బాధ కూడా ఉంది. దానిని నెగిటివ్‌గా ఏం తీసుకోలేదు.. కానీ అది బెంగగానే అనిపించింది. అదెక్కడో మెల్లగా డిప్రెషన్‌లోకి మారుతుందోనని భయపడి ఇటు వైపు వచ్చాయి. అయితే ముందు నుంచి ఫిట్‌నెస్ పరంగా యాక్టీవ్. సినిమాలలో అవకాశాలు తగ్గిపోయాయి. వాళు



ఇచ్చేది నాకు నచ్చడం లేదు.. నేను అడిగింది వాళ్లు ఇవ్వడం లేదు. ఆ బాధలో దేవుడి దయ వల్ల నేను కరెక్ట్ ఛానెల్ ఎన్నుకున్నాను అని ప్రగతి తెలిపారు. ప్రగతి అందం ఎప్పుడూ పక్కపక్కనే ఉంటాయి. వెయిట్ లిఫ్టింగ్‌లో పోయేదేం లేదు, ఉన్న అందం ఉంటది. వెయిట్ లిఫ్టింగ్ చేస్తే లావు అయిపోతానేమో, అబ్బాయిలాగా కనిపిస్తానేమో అనుకోలేదు. వెయిట్ లిఫ్టింగ్ వల్ల గతంలో కంటే మానసికంగా స్ట్రాంగ్‌గా తయారయ్యాను. జిమ్ నుంచి వచ్చేటప్పుడు ఎంతో ఆనందంగా ఉంటుందో.. సినిమా సెట్ నుంచి బయటకు వచ్చేటప్పుడు కూడా అంతే ఆనందంగా ఉంటుంది. గతంలో బాధపడుతూ కూర్చొనే దానిని, ఇప్పుడు మొండిగా నాకు నచ్చింది, నేను మాత్రమే చేయగలను అని నన్ను వెతుక్కుంటూ వచ్చినప్పుడు నేను చేస్తాను. తమిళంలో జయం రవి గారి సినిమాలో నెగటివ్ రోల్ ప్లే చేస్తున్నాను. నన్ను ప్రేమించే స్నేహితులు, గుండెల్లో పెట్టుకుని చూసుకునే కూతురుంది అని ప్రగతి ఎమోషనల్ అయ్యారు.నేను ముందు నుంచే తిండిపోతుని.. ఈ గేమ్‌కి బాగా తినడమే కావాలి. బాగా లావు అయిపోతానని భయపడినా విపరీతంగా కాలరీలు ఖర్చయ్యే ఈ ఆటలో బాగా తినడం నాకు ప్లస్‌గా మారింది. అయితే వర్కవుట్ చేయడానికి కొన్ని గంటల ముందు ఏం తినకూడదు. కడుపు నిండుగా ఉంటే వర్కవుట్ చేయలేను. సాయంత్రం 5 గంటలకు జిమ్‌కి వెళితే.. రాత్రి 8.30కి బయటకు వస్తాను. సినీ పరిశ్రమ కూడా నా విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంటోంది. నటీనటులు, మా అసోసియేషన్ కూడా అభినందించింది. ఇండియాలో నా వయసులో స్పోర్ట్స్ ఈవెంట్‌కి వెళ్లినవాళ్లు ఎవరూ లేరు. నన్ను సన్మానించడానికి చాలామంది క్యూలో ఉన్నారు. నాకు నచ్చిన పాత్రలు రావడం లేదని బాధపడుతున్నాను కానీ ఆఫర్స్ వస్తూనే ఉన్నాయి. నాకు క్యారెక్టర్ ఇస్తే ఏమైనా చేయగలను అని నిరూపించాను అని ప్రగతి చెప్పారు.

## దీనస్థితిలో నటి పాకీజా..

ప్రముఖ నటి పాకీజా (వాసుకి) ప్రస్తుతం దీనస్థితిలో ఉన్నారు. ఒక వ ృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్నారు. గతంలో ఎన్నో సినిమాల్లో నటించిన ఆమె, సినీ ఇండస్ట్రీకి దూరమైన తర్వాత అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మోహన్ బాబు, మంచు విష?, పవన్ కళ్యాణ్, చిరంజీవి, నాగబాబు గతంలో ఆర్థికంగా, ఇతరత్రా సహాయం అందించారని ఆమె తెలిపారు. తనకు పింఛనుతో పాటు రైస్ కార్డు ఇస్తా తనకు ఆదరువుగా ఉంటుందని ఆమె ప్రభుత్వాన్ని కోరుతున్నారు.పాకీజా.. 90స్ ఆడియన్స్ కి ఈమె గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. ఒకప్పుడు తెలుగు సినిమాల్లో కమెడియన్‌గా ఓ వెలుగు వెలిగిన నటి ఆమె. అసలు పేరు వాసుకి. అసెంబ్లీ రౌడీ సినిమాలోని పాకీజా క్యారెక్టర్‌తో బాగా ఫేమస్ అయ్యారు. అదే పేరుతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. కామెడీ రోల్స్‌తో అలరించిన సీనియర్ నటి.. ఇప్పుడు దీనస్థితిలో ఉన్నారు. చూసేవారు లేక ఆమె ఒక వ ృద్ధాశ్రమంలో చేరారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం బొబ్బర్లంకలోని ఓ వ ృద్ధాశ్రమంలో వాసుకి ఆశ్రయం పొందుతున్నారు. గతంలో ఎన్నో సినిమాల్లో నటించిన ఆమె.. సినీ ఇండస్ట్రీకి దూరమైన తర్వాత అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పూట గడవక భిక్షాటన చేసే పరిస్థితికి వచ్చానని ఆవేదన వ్యక్తం చేసిన వీడియో వైరల్ అయింది. అయితే ఆమె దుర్రే జీవితం గడుపుతున్న విషయం తెలుసుకున్న శ్రీరామ వ ృద్ధాశ్రమం నిర్వాహకుడు జల్లి కేశవరావు ఆశ్రయం కల్పించారు.వాసుకి మాట్లాడుతూ తనను సినిమా ఇండస్ట్రీకి పరిచయం చేసిన గురువు మోహన్ బాబు కుటుంబం రుణం తీర్చుకోలేనిదన్నారు. ఆయన కుమారుడు మంచు విష? తన పరిస్థితిని తెలుసుకొని నా కళ్లకు ఆపరేషన్ చేయించాడని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఉప



ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆయన సోదరులు చిరంజీవి, నాగబాబు రూ. 4 లక్షల ఆర్థిక సాయం చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కూడా హెల్ప్ చేశారన్నారు.ఆధార్ కార్డులో అడ్రస్ మార్పునకు శ్రీరామ వ ృద్ధాశ్రమం కేశవరావు సహకరించారని.. ప్రభుత్వం పింఛనుతో పాటు బియ్యం కార్డు మంజూరు చేస్తే తన జీవితానికి ఆదరువుగా ఉంటుందని వాసుకి కోరుతున్నారు. ఆశ్రమంలో ఉంటున్న తోటి వ ృద్ధులకు తన వంతు సేవ చేస్తున్నానని, ఇక్కడకు వచ్చినప్పుడు తన ఆరోగ్యం అంతంత మాత్రంగానే ఉండేదని, ఇప్పుడు కాస్త మెరుగు పడిందన్నారు. తెలుగు ప్రేక్షకుల ఆదరణ, ఆప్యాయతలు మరువలేనివని వాసుకి పేర్కొన్నారు.తమిళనాడుకు చెందిన వాసుకి 1991లో మోహన్ బాబు నటించిన 'అసెంబ్లీ రౌడీ' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ తర్వాత 'మేజర్ చంద్రకాంత్', 'పెదరాయుడు', 'రౌడీగారి పెళ్లాం, 'బ్రహ్మ', 'పుణ్యభూమి నాదేశం' వంటి పలు సినిమాలతో అలరించారు. ఆమె ప్రస్తుత పరిస్థితి తెలుసుకొని సినీ అభిమానులు బాధ పడుతున్నారు.

## టాస్క్‌లో గాయపడ్డ ఇమ్మాన్యుయేల్!

ఈ సీజన్లో ఇమ్మూ అదరగొడుతున్నాడు. తనకు ఇచ్చిన ప్రతి టాస్కులోనూ అదుతేంగా ఆడాడు. అందరినీ వెనక్కు నెడుతూ మెజారిటీ గేమ్స్‌లో పై చేయి సాధించాడు. అందుకే ఇప్పుడు సెకండ్ టికెట్ టు ఫినాలే రేసులోనూ ధ ృడంగా నిలబడ్డాడు. కానీ శారీకరంగా, మానసికంగా ఇమ్మూ అలసిపోయినట్లు ఉన్నాడు. ఓ పక్క సంజనా సపోర్ట్ చేయలేదనే బాధ.. అందరూ తననే టార్గెట్ చేస్తున్నారనే ఆలోచన వల్ల ఏమో గానీ ఈ వారం కాస్త డల్‌గా కనిపించాడు. దానికితోడు టాస్క్



ఆడే క్రమంలోనే గాయం కారణంగా ఇబ్బంది పడ్డాడు ఇమ్మూ. ఎస్ ! ఇమ్మూ, తనూజ మధ్య ఫైనల్గా బాల్స్ గేమ్ పెట్టాడు బిగ్ బాస్. అయితే ఈ ఆటలో ఇమ్మూ కాలు బెణికి కిందపడిపోయాడు. నొప్పి తట్టుకోలేక కాసేపు గేమ్ ఆపమని కోరాడు. నొప్పితో విలవిల్లాడుతున్న అతడిని మెడికల్ రూమ్‌కు తీసుకెళ్లారు. ఇక ఈ గేమ్‌లో తనూజ గెలిచి సెకండ్ ఫైనలిస్ట్ అయింది. కాకపోతే తను ప్రేక్షకుల ఓట్లతోనే కొనసాగుతానని ఇమ్యూనిటీని తిరస్కరించింది.

## చాంద్రాయణగుట్టలో దారుణం

**- బాలుడిని సవతి తండ్రి కిరాతకంగా హత్య**



**హైదరాబాద్,డిసెంబర్13( వెలుతురు):**
హైదరాబాద్ నగరంలోని చాంద్రాయణగుట్టలో దారుణం చోటుచేసుకుంది. పక్కింటి పిల్లలతో తరచూ గొడవ పడుతున్నాడనే కోపంతో పదేళ్ల బాలుడిని సవతి తండ్రి కిరాతకంగా హత్య చేశాడు. బాలుడి తలను రోడ్డుకేసి బాదడంతో తీవ్రంగా గాయపడగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల కథనం ప్రకారం.. చాంద్రాయణగుట్టకు చెందిన ఓ మహిళకు గతంలో వివాహమైంది. భర్తతో విభేదాల కారణంగా విడాకులు తీసుకుని, అదే ప్రాంతానికి చెందిన మరో వ్యక్తిని రెండో వివాహం చేసుకుంది. ఆమె మొదటి భర్త కుమారుడైన షేక్ మహ్మద్ అజహర్ (10) కూడా వారితోనే ఉంటున్నాడు. అయితే, అజహర్ తరచూ ఇరుగుపొరుగు పిల్లలతో గొడవ పడేవాడు. ఈ విషయమై స్థానికులు బాలుడి సవతి తండ్రిని నిలదీసేవారు. ఈ క్రమంలోనే ఈ నెల 7న తీవ్ర ఆగ్రహానికి గురైన నిందితుడు.. బాలుడి తలను పట్టుకుని రోడ్డుకేసి బలంగా కొట్టాడు. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలైన అజహర్‌ను కుటుంబసభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. సమాచారం అందుకున్న చాంద్రాయణగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడైన సవతి తండ్రిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు

## భార్యను చంపి, వీడియో పెట్టి భర్త ఆత్మహత్య

**- భూపాలపల్లిలో దారుణ ఘటన**



**జయశంకర్ భూపాలపల్లి,డిసెంబర్13( వెలుతురు):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. గణపురం మండలం సీతారాంపురం గ్రామంలో భార్యను హతమార్చి భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన బాలాజీ రామాచారి (50) తన భార్య సంధ్య (42)ను తాడుతో ఉరి బిగించి హత్య చేశాడు. అనంతరం అతను కూడా ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు రామాచారి ఒక వీడియోను రికార్డు చేశాడు. తన భార్య, కూతురు వేధింపులు తట్టుకోలేకే ఈ దారుణానికి పాల్పడినట్లు వీడియోలో పేర్కొన్నాడు. ఆ వీడియోను తన ఫోన్‌లో స్టేటస్‌గా ఉంచినట్లు సమాచారం. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, రామాచారికి ఇది రెండో వివాహం. మొదటి భార్య మరణించడంతో సంధ్యను వివాహం చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మాజీ ఎంపీ కుసుమ కృషమూర్తి కన్నుమూత

**- గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి**

**అమరావతి,డిసెంబర్13( వెలుతురు):**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యుడు కుసుమ కృష?మూర్తి (85) కన్నుమూశారు. గుండెపోటు కారణంగా ఢిల్లీలోని ఓ ఆసుపత్రిలో చేరిన ఆయన, చికిత్స పొందుతూ ఇవాళ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. కృష?మూర్తి 1940 సెప్టెంబర్ 11న ఉమ్మడి గోదావరి జిల్లా, అయినవిల్లి మండలం విలస గ్రామంలో జన్మించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించిన ఆయన, ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అమలాపురం లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మూడుసార్లు పోటీ చేసి విజయం సాధించారు. 1990లో కేంద్ర పెట్రోలియం, రసాయనాల మంత్రిత్వ శాఖలో సేవలు అందించారు. 1980–82 మధ్య కాలంలో షెడ్యూల్డ్ కులాలు, తెగల సంక్షేమ సంయుక్త కమిటీకి కన్వీనర్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు. 'దళిత వేదం' అనే పుస్తకాన్ని కూడా ఆయన రచించారు. గత కొన్నేళ్లుగా ఆయన క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.

## సెల్ టవర్ ఎక్కి సర్పంచ్ అభ్యర్థి నిరసన

**ఖమ్మం,డిసెంబర్13( వెలుతురు):**
తొలి విడత పల్లె పోరులో లెక్క తేలింది. గ్రామాల్లో హైఓల్టేజ్ క్రియేట్ చేసిన పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు మెజారిటీ గ్రామాల్లో విజయకేతనం ఎగురవేశారు. గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యుల అనుచరులు గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. అయితే ఖమ్మం జిల్లాలో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి భర్త ఓటమి జీరి?ంచుకోలేక పోతున్నాడు. ఊరి కోసం ఏ పని ఉన్నా చేశాను.. ఆపద వస్తే ముందు ఉన్నాను. ఎంతో ఖర్చు చేశాను.. చివరకు సర్పంచ్ ఎన్నికల్లో ఓడించారు.. న్యాయం చేయాలంటూ సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. కొన్ని గంటల పాటు హైడ్రామా.. ఉత్కంఠ మధ్య చివరకు ఆందోళన విరమించాడు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం హర్యా తండాలో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా మాలోత్ రంగా భార్య పోటీ చేసింది. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బానోత్ స్వాతి గెలుపొందింది. అయితే తాను గ్రామంలో సేవ చేస్తున్నా.. డబ్బులు ఖర్చు పెట్టినా గెలవలేదనీ, రిగ్గింగ్, అక్రమాలు చేసి తనను ఓడించారని.. న్యాయం చేయాలని కోరుతూ రంగా గ్రామంలో ఉన్న సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడు. దాదాపు ఆరు గంటల పాటు టవర్‌పైనే ఉండటంతో పోలీసులు, ఫైర్ సిబ్బందితో చేరుకుని మాట్లాడే ప్రయత్నం చేసినా ససేమేరా అన్నాడు. చివరకు విచారణ జరిపేందుకు ఎమ్మార్వో హామీతో ఆందోళన విరమించిన రంగా సెల్ టవర్ దిగి వచ్చాడు. దీంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. గతంలోనూ ల్యాండ్ విషయంలో ఇలాగే సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపాడని స్థానికులు అంటున్నారు. న్యాయం చేయకపోతే మళ్ళీ సెల్ టవర్ ఎక్కుతానని మాలోత్ రంగా హెచ్చరించాడు.

# వసూళ్లు మానుకోండి

**- ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్ళు**
**- హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆగ్రహం**



**హైదరాబాద్,డిసెంబర్13( వెలుతురు):**
ట్రాన్స్‌జెండర్ల బెదిరింపు వసూళ్లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ సీరియస్ అయ్యారు. ఇకపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారికి కఠిన హెచ్చరికలు జారీ చేశారు .ప్రభుత్వ అవకాశాలను వాడుకుని ట్రాన్స్‌జెండర్లు కూడా సమాజంలో గౌరవంగా బతకాలని సూచించారు. గ్రూపు తగాదాలు, ఆధిపత్య పోరు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాయని సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. వారి సమస్యల పరిష్కారానికి 'ప్రైడ్ ప్లేస్' ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ మధ్య కాలంలో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలకు సంబంధించిన వార్తలు నిత్యం వెలుగు చూస్తూనే ఉన్నాయి. వేడుక జరిగితే చాలు.. అది చిన్నది, పెద్దది అనే తేడా లేకుండా.. గుంపులుగా అక్కడకు చేరి బెదిరించి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారు. గతంలో కొందరు నెటిజనులు ఈ సమస్యను సీపీ సజ్జనార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో తాజాగా సజ్జనార్ ట్రాన్స్‌జెండర్లకు వార్నింగ్ ఇచ్చారు. ఇక మీదట వారు బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.తాజాగా అమీర్‌పేటలోని సెస్ ఆడిటోరియంలో సుమారు 250 మంది ట్రాన్స్‌జెండర్లతో సమావేశం నిర్వహించారు. సీపీ సజ్జనార్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బలవంతపు వసూళ్లకు పాల్పడితే ట్రాన్స్‌జెండర్ల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది.. వాటిని వినియోగించుకుని.. గౌరవప్రదంగా జీవనం సాగించాలని సూచించారు. తమ చేష్టలతో సామాన్యులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. సీఐడీ, మహిళా భద్రతా విభాగ అడిషనల్ ఏడీజీ చారు సిన్హా తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సజ్జనార్ మాట్లాడుతూ.. గత కొంతకాలంగా ట్రాన్స్‌జెండర్ల మధ్య గ్రూపు తగాదాలు పెరుగుతున్నాయని.. వారి మధ్య రాజుకుంటున్న ఆధిపత్య పోరు.. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడమే కాక, ప్రాణ నష్టానికి కూడా దారితీస్తున్నాయని సీపీ సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ట్రాన్స్‌జెండర్ల మీద.. ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు.మరీ ముఖ్యంగా వివాహాలు, ఇతర శుభకార్యాల సమయంలో ట్రాన్స్‌జెండర్లు గుంపుగా ఇళ్లపైకి వెళ్లి జనాలను ఇబ్బంది పెట్టడమే కాక.. వారి వద్ద నుంచి భారీగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇకపై ట్రాన్స్‌జెండర్లు ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.అనంతరం ఏడీజీ చారు సిన్హా మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను పరిష్కరించడానికి గాను మహిళా భద్రతా విభాగంలో 'ప్రైడ్ ప్లేస్' అనే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు ఎలాంటి సమస్యలు ఎదురైనా, వారిని ఎవరైనా వేధింపులకు గురిచేసినా.. వెంటనే ఈ వింగ్‌ను సంప్రదించవచ్చని చారు సిన్హా తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి మహిళా భద్రతా విభాగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.

## చమురు ట్యాంకర్‌ను సీజ్ చేసిన ఇరాన్



**న్యూఢిల్లీ,డిసెంబర్13( వెలుతురు):**
గల్‌్ఫ ఆఫ్ ఒమన్‌లో భారీ పరిమాణంలో చమురును మోసుకెళ్తున్న ఒక నౌకను ఇరాన్ సీజ్ చేసింది. అందులో భారతీయులతోపాటు శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు చెందిన 18 మంది సిబ్బంది ఉన్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. గల్‌్ఫ ఆఫ్ ఒమన్‌లో శుక్రవారం అర్ధరాత్రి తర్వాత ఈ ఘటన జరిగింది. 60 లక్షల లీటర్ల చమురును అక్రమంగా తరలిస్తున్నారని, అందుకే నౌకలోని నావిగేషన్ వ్యవస్థలన్నింటినీ నిలిపివేశారని ఇరాన్ మీడియా వెల్లడించింది. గల్‌్ఫలో అక్రమంగా ఇంధనం రవాణా చేస్తోన్న నౌకలను అడ్డుకుంటున్నట్లు ఇరాన్ ఇప్పటికే పలుమార్లు వెల్లడించింది. చమురు ఎగుమతి చేస్తోన్న దేశాల్లో ఒకటైన ఇరాన్‌లో చమురు ధరలు అతి తక్కువగా ఉంటాయి. అందుకే ఇక్కడినుంచి ఇతర దేశాలకు అక్రమంగా ఎగుమతి చేసి, కొందరు భారీ లాభాలు ఆర్జిస్తున్నారు. ఈ కార్యకలాపాలను ఇరాన్ ఎప్పటికప్పుడు అడ్డుకుంటోంది. కాగా వెనెజువెలా తీరంలో రెండు రోజుల క్రితం అమెరికా ఒక ఆయిల్ ట్యాంకర్‌ను సీజ్ చేసింది. నౌక కెప్టెన్ వెనెజువెలా, ఇరాన్‌ల నుంచి అక్రమంగా చమురు రవాణా చేస్తున్నాడన్న ఆరోపణలతో ఈ నౌకను అగ్రరాజ్యం అడ్డుకుంది. వెనెజువెలా తీరం నుంచి క్యూబాకు బయలుదేరిన ఈ భారీ నౌకను అమెరికా సైనికులు తమ అధీనంలోకి తీసుకున్నారు. హెలికాప్టర్?లో వెళ్లి షిప్?పై దిగారు. ఆయుధాలతో షిప్ సిబ్బందిని చుట్టుముట్టిన వీడియోను అమెరికా మీడియాకు విడుదల చేసింది. ఇప్పటి వరకు సీజ్ చేసిన వాటిలో ఇదే అతిపెద్ద ఆయిల్ ట్యాంకర్ డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఇకముందు కూడా ఇలాంటి సంఘటనలు జరుగుతాయని అన్నారు. అది జరిగిన రెండు రోజులకే ఇరాన్ ఈ నౌకను సీజ్ చేసింది. ప్రపంచ చమురు మార్కెట్‌కు జీవనాడిగా ఉన్న హర్మూజ్ జలసంధి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా రోజువారీ చమురు అవసరాల్లో 20 శాతం హర్మూజ్ ద్వారానే రవాణా అవుతోంది. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం–ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల బారెళ్ల చమురు వివిధ దేశాలకు వెళ్తుంది. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్‌జీ) రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com